(12-09-24) అనంత్‌పూర్ - సుభాష్ రోడ్; P567SGL7806162, 7917570, 7932664, 7932053, 7993263, 8000371, 8091069, 8216634, 8347866, 8385350, 8517855. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL8183357, 8239691, 8478614, 8516673. నెల్లూరు - నవాబ్‌పేట్; PXB4SGL7192148, 7376390, 7390338, 8200230, 8217131, 8247202, 8282954, 8313201, 8358229, 8435296, 8448760, 8487902, 8516734, 8512874. శృంగవరపు - కోట; P25WSGL8281428, 8435762, 8519470. తణుకు - వెలుపురు రోడ్; P6I4SGL8190392, 8203117, 8205835, 8206088, 8198143, 8309799, 8329185, 8345077, 8502357. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL8192267, 8226266, 8311681, 8335422, 8468190. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL7757945, 8089232, 8210635, 8263308, 8313356, 8336648, 8334047, 8409605, 8515739, 8516805. వైజాగ్ - మధురవాడ; PI93SGL7759101, 7792714, 7864505, 8184822, 8204657, 8223200, 8372136, 8379191, 8433976. వైజాగ్ - మర్రిపాలెం; PI94SGL8366071, 8398240, 8492203, 8516178. (13-09-24) కడప-భాగ్యనగర్ కాలనీ; P583SGL8215945, 8216285, 8216161, 8367013. గుడివాడ; P563SGL6282590, 8226334, 8275542, 8321650, 8337770, 8450318. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PW04SGL8249800. సూళ్లూరుపేట - పాండు రంగ స్ట్రీట్; PT47SGL8190105, 8188923, 8202753, 8209901, 8209759, 8211536, 8234605, 8262199, 8302507, 8347378, 8370052, 8380205, 8394562, 8479984, 8479588, 8502107, 8514297. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL8235012, 8429444, 8460847. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL8334637, 8365848, 8400339, 8426993, 8476316, 8499336. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL8387613, 8383322, 8476687. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL8215417, 8209370, 8249479, 8334155, 8387372, 8472550, 8477954. (14-09-24) అమలాపురం - మైన్ రోడ్; P5T2SGL8190766, 8191170, 8224753, 8288327, 8367027, 8425907, 8437384. చీరాల - సంత బజార్; P6R9SGL8192495, 8210271, 8263328, 8262005, 8310261, 8309820, 8320693, 8422127, 8425426, 8489018, 8493493, 8488530, 8494818, 8500913. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL8210495, 8279550, 8359277. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P6Q8SGL7485109, 7495478, 7606016, 7744719, 7744878, 7794248, 7954337, 7996129, 8201959, 8237067, 8251372, 8251195, 8281084, 8280366, 8288316, 8313042, 8310526, 8315464, 8320922, 8348766, 8356407, 8370113, 8369736, 8429119, 8465507, 8477140. మార్కాపూర్; PW03SGL7268576, 7966954, 8225849, 8225183, 8277540, 8501978. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL8278144, 8315729, 8315971, 8448947, 8493903. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 8201698, 8367895, 8368287, 8463695. శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్; P525SGL8069632, 8198855, 8321486, 8423469, 8473830, 8503300, 8512948. విజయవాడ - భవానీపురం; PMB1SGL8264742, 8312951, 8344815, 8346644, 8408948, 8427816, 8440306, 8440715, 8448445, 8493339, 8491947. విజయవాడ - గురునానక్ కాలోనీ; PGH4SGL8227589, 8227803, 8227908, 8226784, 8263525, 8281747, 8382240, 8380036, 8416191. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL8159442, 8159582, 8423128, 8515668. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL8189640, 8199470, 8303234, 8310581. (17-09-24) జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PU29SGL8209349, 8249429, 8249509, 8322346, 8367953, 8367813, 8407418, 8462160, 8488197, 8502243, 8500622, 8507349. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL8367308, 8414163, 8465060, 8474965, 8492835, 8514707. నెల్లూర్; P468SGL7784147, 8320471. పీలేరు - కడప రోడ్; PEG3SGL8191715, 8203968, 8319999, 8335039, 8368768, 8502078. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL8149793, 8281033, 8281257, 8334600, 8343103, 8372628, 8474364. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL7793529, 7801451, 7805362, 7819071, 7836246, 7895576, 7908346, 8191560, 8200903, 8200389, 8201082, 8248152, 8247513, 8247789, 8268863, 8386921, 8493298, 8489369. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL7821956, 7815037, 7879122, 8227042, 8326637, 8348657, 8478180, 8519668, 8519279, 8518929. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL8183262, 8250110, 8423001, 8425496. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL8189590, 8209714, 8252230, 8303091, 8450093, 8450671, 8513261. (18-09-24) గుంటూర్ - అరుండేల్‌పేట్; P443SGL8226356, 8247276, 8247809, 8248428, 8248599, 8248251, 8291764, 8309755, 8491560. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PBW1SGL8185307, 8238362, 8301269, 8312914, 8325030, 8338438, 8338584, 8353576, 8375040, 8374513, 8442965, 8472611, 8478127. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL7470243, 7506907, 7759639, 7844772, 7855703, 7885769, 7954506, 7965770, 8026177, 8104376, 8135563, 8192918, 8200413, 8200087, 8246496, 8246611, 8349568, 8354542, 8388831, 8384080, 8384314, 8423649. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL8183709, 8190702, 8230870, 8224909, 8250097, 8281217, 8335765, 8336404, 8336083, 8344253, 8344693, 8367201, 8382180, 8396174, 8395257, 8398335, 8396434, 8408540, 8413144, 8407330, 8506356, 8500904. తుని - సినిమా రోడ్; P6I3SGL8186820, 8266525, 8327195, 8327103, 8344826, 8438033, 8450776, 8451885. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL8228072, 8338388, 8463217. (19-09-24) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL8184305, 8228347, 8277115, 8355436, 8352911, 8411911, 8410962, 8454161, 8479532, 8475569, 8500529, 8514025. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL8292884, 8353052, 8368808, 8395202, 8394876, 8405810, 8409621, 8424238, 8493566. రాజమండ్రి - దేవీ చౌక్; PBW3SGL8184632, 8249897, 8278216, 8288329, 8298354, 8322233, 8343185, 8355602, 8366655, 8366014, 8410895, 8476874. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL8147152, 8191092, 8198069, 8217376, 8217207, 8230653, 8230443, 8224167, 8266572, 8262547, 8325523, 8344013, 8356068, 8370378, 8367112, 8386304, 8461871, 8472047, 8474725, 8490313, 8492221, 8486460, 8501624, 8519017. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL8183800, 8189854, 8198135, 8198011, 8230973, 8299982, 8309896, 8368268, 8506061. వైజాగ్ - పెద్దవాల్తేర్; PI56SGL7899836, 8187966, 8200008, 8228482, 8250876, 8252191, 8261906, 8335306, 8352381, 8358798, 8437537, 8438524, 8462884, 8504092, 8502473. (20-09-24) నరసారావుపేట్ - అరుండేల్‌పేట్; PEO2SGL8197808, 8249767, 8249571, 8263891, 8263727, 8312233, 8323468, 8337166, 8343425, 8355707, 8354063, 8366788, 8382154, 8382422, 8424306, 8439456, 8453021, 8517610. తిరుపతి - కోరగుంట్ల; PNB1SGL8191774, 8302740. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL8297692, 8453970, 8463568, 8474065. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL8222124, 8399203, 8434268. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL8187871, 8189864, 8191930, 8212183, 8237536, 8262813, 8311329, 8366197, 8384656, 8430747, 8475656, 8500539, 8518236. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL8216394, 8216855, 8216597, 8263982, 8279529, 8303026, 8302987, 8332741, 8334898, 8340926, 8354444, 8370162, 8399578, 8410332, 8412073, 8440745, 8436740, 8460073, 8475692, 8490806, 8503418. వైజాగ్ - పెందుర్తి; PI92SGL8148423, 8203271, 8210258, 8217843, 8217513, 8226920, 8234670, 8246731, 8262392, 8322222, 8338123, 8366031, 8379801, 8400963, 8422420, 8427450, 8424505, 8465168, 8487070, 8492604, 8490273, 8504261, 8512429. విజయనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470SGL8191405, 8198178, 8211175, 8229236, 8269515, 8269719, 8292750, 8292370, 8305517, 8305401, 8309288, 8345777, 8372150, 8371436, 8381538, 8413103, 8409928, 8435554, 8474937. (21-09-24) ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; PEG8SGL8292589, 8386043, 8453258, 8453022, 8500562, 8504529. గూడూర్; P5N7SGL8423487. గుంతకల్ - వెజిటెబుల్ మార్కెట్; P6Q1SGL8267202, 8460971. గుంటూర్ - కొత్తపేట; P73FSGL8249091, 8286977, 8336444, 8517182. తెనాలి - గాంధి చౌక్; P5LOSGL8199785, 8215358, 8307667, 8372825, 8410428, 8423488. తిరుపతి; P442SGL8199234, 8223622, 8238854, 8293456, 8327260, 8335120, 8371321, 8383460, 8384008, 8456491, 8464414. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL8191304, 8215920, 8230005, 8361013. వైజాగ్; P408SGL7887360, 7887893, 7887658, 8187551, 8204536, 8203513, 8197347, 8198487, 8203235, 8200206, 8218181, 8216978, 8216686, 8241446, 8236944, 8236695, 8266650, 8291360, 8291993, 8300927, 8314159, 8311557, 8321034, 8323550, 8330910, 8330752, 8331164, 8331246, 8345745, 8344569, 8358691, 8372452, 8380116, 8380344, 8384148, 8401415, 8410670, 8422545, 8442214, 8450702, 8453850, 8461762, 8478672, 8474722, 8474544, 8474342, 8479537, 8474205, 8490687, 8487669, 8487211, 8518921, 8516572. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL8188021, 8211176, 8229591, 8235461, 8235905, 8236622, 8274411, 8308957, 8322195, 8321627, 8322418, 8321406, 8321154, 8372052, 8367157, 8371369, 8372296, 8386337, 8435115, 8453761, 8463114, 8478289, 8500246, 8521125, 8518123, 8515846, 8513686. వైజాగ్ - ఎంజీ రోడ్; PCZ4SGL8466154.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

4-9Pg5.qxd:4-9Pg5.qxd 1/1/02 6:55 AM Page 1



# హార్యానాలో ఆమ్ ఆద్మీతో పొత్తుకే రాహుల్ ఆసక్తి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** హార్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకోసం ప్రధాన రాజకీయ పార్టీలు పొత్తులకోసం వెంపర్లాడుతున్నాయి. ఈసారి అధికారంలోకి రావడం ఖాయం అన్న ధీమాతో కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగుతోంది. అయితే మరో ప్రాంతీయ పార్టీ రెండురాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీతోనే తలనొప్పులు ఎదురవుతున్నాయి 20 స్థానాలు కావాలని ఆప్ పట్టుబడుతోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాత్రం ఆప్‌తో పొత్తులకు సుముఖంగానే ఉన్నారని తెలుస్తోంది. ఆదిశగానే పార్టీ నేతలకు సలహాలిస్తున్నట్లు కూడా పార్టీకేడర్ చెపుతోంది. మాజీ సీఎం భూపేందర్‌సింగ్ హూడా ఇప్పటికే తాము అధికారంలోకి వచ్చేస్తామని చెపుతూ వచ్చారు. అయితే పొత్తులపరంగా ఇప్పటివరకూ ఎలాంటి చర్చలు జరగలేదని, ప్రధానపోటీ కాంగ్రెస్, బిజెపి మధ్యనే ఉంటుందని ఆయన చెపుతున్నారు. ఈఏడాదిలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఐదుస్థానాలను గెలిచింది. 2019తోపోలిస్తే మెరుగుపడింది. బిజెపి 10 స్థానాల్లో గెలిస్తే ఆప్ ఒక్కస్థానం కూడా గెలవలేకపోయింది. పార్టీ ఎన్నికల కమిటీ సమావేశంలో రాహుల్‌గాంధీ పార్టీ సీనియర్ల సలహాలను, అభిప్రాయాలను కూడా తీసుకున్నట్లు సమాచారం. మూడునాలుగు స్థానాలయితే ఇవ్వవచ్చని, 90 స్థానాల్లో పార్టీ మెజార్టీస్థానాలు కోరితే కష్టమని మాజీ సీఎం హూడా చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్‌పార్టీ 30 స్థానాలను ఖరారు చేసింది. నేడోరేపో అభ్యర్థుల జాబితాను కూడా విడుదల చేసింది. అయితే కాంగ్రెస్ మాత్రం అధికారికంగా ఆప్‌తో పొత్తులు ఉన్నట్లు ఎక్కడా చెప్పడంలేదు. గత లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి మెజార్టీ స్థానాలు రాకపోవడం, ఈసారి ఇండియా కూటమి ఆధ్వర్యంలో హార్యానాలో కూడా పార్టీని గెలిపించుకునేందుకు సిద్ధం అవుతున్నట్లు చెపుతున్నారు. అందువల్లనే ప్రధానంగా సరిహద్దుల్లోనే ఉన్న ఆప్‌తో పొత్తులు పెట్టుకుంటే ఓటుబ్యాంకు మరింత పెరుగుతుందన్నది రాహుల్ వాదన. అయితే సీనియర్ ఆప్ నేత సంజయ్‌సింగ్ మాట్లాడుతూ గాంధీ పొత్తులైపు చూస్తుండటం మంచి పరిణామమని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను సంప్రదించిన తర్వాత తుదివిడత ఖరారు అవుతుందన్నారు. ఇదెంతో మంచి పరిణామం అని బిజెపిని ఓడించడమే మా లక్ష్యమని మా హార్యానా ఇన్‌ఛార్జి సందీప్‌పాఠక్, సుశీల్‌గుప్తాలు కూడా ఇందుకు సంబంధించి ఒక తుదినిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఆ తర్వాత అరవింద్‌కేజ్రీవాల్ పొత్తులపై తుదివిడత ప్రకటన చేస్తారన్నారు.

అయితే అంతకు ముందు కేజ్రీవాల్ మాట్లాడుతూ ఆప్ పార్టీ హార్యానాలోని 90సీట్లలోను పోటీచేస్తుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. గత లోక్‌సభ ఎన్నికల్లో హార్యానాలో ఆప్, కాంగ్రెస్ పార్టీలు పది స్థానాల్లోను టైఅప్ పెట్టుకున్నాయి. కాంగ్రెస్ ఐదుస్థానాల్లో గెలిచింది. చండీఘర్ సీటు కూడా గెలిచింది. అయితే ఆప్ ఈ పొత్తులవల్ల లాభపడలేకపోయింది. ఎన్నికల తర్వాత ఆప్‌లోని హార్యానా నాయకులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలుచేసారు. తమ అభ్యర్థి హార్యానాలోని కురుక్షేత్రలో సుశీల్‌గుప్తా ఓటమికి కాంగ్రెస్ పార్టీనేతలే కారణమని ఆరోపించారు. ఈ విమర్శల క్రమంలో ఇపుడు కొత్తగా పొత్తుల చర్చలు ఉంటాయా లేక మొత్తం స్థానాలకు ఆప్ పోటీ చేస్తుందా అనేది వేచిచూడాలి.

## కాంగోలో మకాలా సెంట్రల్ జైలు నుంచి ఖైదీలు తప్పించుకునే యత్నం



## తొక్కిసలాటలో 129 మంది మృత్యువాత

**కిన్షాసా, సెప్టెంబరు 3:** డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మకాలా సెంట్రల్ జైలులోని ఖైదీలు మూకుమ్మడిగా తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో మొత్తం 129 మంది ఖైదీలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు అక్కడి ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. రాజధాని కిన్షాసాలోని మకాలా సెంట్రల్ జైలులోని ఖైదీలు మూకుమ్మడిగా తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో జైలును బద్దలుకొట్టే యత్నం చేశారు. అప్రమత్తమైన గార్డులు రంగంలోకి దిగి ఖైదీలను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. దీనికి తోడు జైలు కిచెన్‌లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో మొత్తం 129 మంది ఖైదీలు ప్రాణాలు కోల్పోయారు. వారిలో 24 మంది మంటల్లో సజీవ దహనం అయినట్లు ఇంటీరియర్ మంత్రి షబాని లుకో వెల్లడించారు. మరో 59 మంది తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ ఘటన కాంగో వ్యాప్తంగా సంచలనంగా మారింది.

# బిజెపితో ఎలాంటి పొత్తుల్లేవ్: పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీ



**శ్రీనగర్,సెప్టెంబరు 3:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రొగ్రెసివ్‌డెమొక్రటిక్ పార్టీ బిజెపితో ఎలాంటి టైఅప్ పెట్టుకోవడంలేదని పార్టీ అధినేత్రి మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ స్పష్టంచేసారు. జమ్ముకాశ్మీర్‌లోప్రభుత్వం ఏర్పడాలంటే ఎన్నికల తర్వాత అయినా తమ పార్టీ కీలకపాత్ర పోషిస్తుందని, ఎవ్వరైనా సరే పిడిపి వద్దకు రావాల్సిందేనని చెప్పారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీపై ధ్వజమెత్తిన పిడిపి అధినేత్రి ప్రభుత్వం ఏర్పాటుకోసమే ఆ పార్టీ ఎన్నికల్లో పోటీచేస్తోందని ఇది భ్రమల్లో కొనసాగుతోందని అన్నారు. 1947నుంచి ఆ పార్టీ అదేవిధంగా పనిచేస్తోందని, ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యం మినహా ఆపార్టీకి మరే ఇతర లక్ష్యం లేదని వారు కూటములు కడతారని, కేవలం అధికారం కోసం పాకులాడతారని మంత్రిపదవుల కోసం ఎగబడుతుంటారని ఆమె పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ విమర్శలు కురిపించారు. ఇక ప్రత్యేకమైన అజెండాతో పార్టీ ఎన్నికల్లో పోటీచేస్తోందని, ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుచేయాలన్నా మన పార్టీ లేనిదే ప్రభుత్వం ఏర్పాటు కానేకాదని ఆమె స్పష్టం చేసారు. కేవలం 16 మంది ఎమ్మెల్యేలతో 2002లో ప్రభుత్వం ఏర్పాటు చేసామని, దేవుడు కూడా ఈ సారి కరుణిస్తాడని, ఏ పార్టీ కూడా పిడిపి లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని అన్నారు. పిడిపి ప్రకటించిన నిర్దిష్టమైన అజెండాతోనే ముందుకువెళుతుందని ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని ముఫ్తీ అన్నారు. 2015లో బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పిడిపి తర్వాత బిజెపి తన పొత్తునువిరమించుకోవడంతో ముఫ్తీ ప్రభుత్వం కుప్పకూలింది. కాశ్మీర్ సమస్య పరిష్కారం కోసమే తమ పార్టీ బిజెపితో చేతులు కలిపిందని, అయితే ఈరోజు బిజెపి అందుకు వ్యతిరేకంగా పనిచేస్తోందని అన్నారు. ఎన్సీ మాజీ నాయకుడు దేవేందర్ సింగ్ రాణా చేసిన వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. 2014లో ఎన్సీ బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేయాలని భావించిందని చెప్పిన ముఫ్తీ తమ పార్టీ మాత్రం ఏదిచేసినా బహిరంగంగా, పారదర్శకంగానే చేసిందని, జమ్ముకాశ్మీర్ శ్రేయస్సు కోసం చేసిందని అన్నారు. రాం మాధవ్ ద్వారా తాము చర్చలు జరిపినపుడు అంతా బహిరంగమేనని పారదర్శకంగా జరిగాయన్నారు. ఒక అజెండాతో చర్చించి అమలు చేసామని ఒమర్ అబ్దుల్లా తరహాలో రహస్యంగా చేయమలేదని ఆమె ఎద్దేవా చేసారు. తమ పార్టీ బిజెపితో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని, బహుశా ఉండకపోవచ్చని కూడా అన్నారు. కొందరు పోలీసు అధికారులు ప్రజలను వేధిస్తున్నారని ఆమె హెచ్చరించారు. కొందరు పోలీస్ అధికారులు తమ పార్టీ కార్యకర్తలను ఆన్‌గ్రౌండ్‌వర్కర్లనే ముద్రవేసి వేధిస్తున్నారని ఆరోపించారు. గత ఎన్నికలనుంచి చూస్తే అనేకమందిని అరెస్టులు చేసారన్నరు. జమ్ము కాశ్మీర్‌లో నిష్పాక్షికంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగేటట్లు చూడాలని ఆమె లెఫ్టినెంట్ గవర్నర్‌కు విజ్ఞప్తిచేసారు. ఎస్ఎస్‌పిలు, ఎస్‌హెచ్ఒలు ప్రజలను వేధించడం మానుకోవాలని, పోలీస్ స్టేషన్లకు పిలిపించి వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. జమ్ముకాశ్మీర్‌కు రాహుల్ గాంధీ రావడాన్ని ఆమె స్వాగతించారు. రాహుల్ తన పార్టీకి ప్రచారం కోసం జమ్ముకాశ్మీర్‌కు వస్తున్నారని ఆయనకు పూర్తి హక్కు ఉందని పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీ అన్నారు.

# బెంగాల్ అసెంబ్లీలో హత్యాచార నిరోధక బిల్లు ఏకగ్రీవ ఆమోదం



## బిల్లు చరిత్రాత్మకమన్న సిఎం మమత

**కోల్‌కతా, సెప్టెంబర్ 3:** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. తీవ్ర విమర్శల నేపథ్యంలో అసెంబ్లీలో మంగళవారం బెంగాల్ ప్రభుత్వం హత్యాచార నిరోధక బిల్లును ప్రవేశపెట్టింది. 'అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ బిల్లు' పేరిట దానిని తీసుకువచ్చింది. ఇందుకోసం ప్రత్యేక సెషన్‌ను నిర్వహిస్తోంది. చర్చ అనంతరం దీనికి ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీలో మాట్లాడారు. ఈ బిల్లు చరిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. సిబిఐ నుంచి న్యాయం కోరుతున్నాం. దోషులకు మరణశిక్ష విధించాలని కోరుతున్నాం. ఈ రోజు మేం ప్రవేశపెట్టిన బిల్లుపై గవర్నర్ సంతకం చేయాలని విపక్షాలు అడగాలి. ఆ తర్వాత దానిని అమలు చేసే బాధ్యత మాది. ఈ బిల్లు ద్వారా కేంద్రచట్టం లోని లోపాలను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. సత్వర విచారణ, బాధితులకు న్యాయం లభించడం ఈ బిల్లు లక్ష్యం. ఒకసారి ఈ బిల్లు పాస్ అయితే ప్రత్యేక అపరాజిత టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తాం. అత్యాచారం వంటి దారుణాలు మానవాళికి శాపాలు. ఇలాంటి ఘోరాలు జరగకుండా సామాజిక సంస్కరణలు రావాలి. యూపి, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో మహిళలపై అసాధారణ స్థాయిలో నేరాలు జరుగుతున్నాయి. ఉన్నావ్, హాథ్రస్ కేసుల్లో న్యాయం గురించి ఎవరూ మాట్లాడటం లేదు. కానీ బెంగాల్‌లో మహిళలకు కోర్టుల్లో న్యాయం లభిస్తుంది. మీ వలె నేను ప్రధాని, హోం మంత్రిపై నినాదాలు చేసే ఎలా ఉంటుంది? మహిళ రక్షణ కోసం సమర్థవంతమైన చట్టాలు తీసుకురాలేని ముఖ్యమంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయండి అని పేర్కొన్నారు. మృతురాలికి నివాళి అర్పించారు. హత్యాచార ఘటనపై మమత ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తోన్న విపక్షాలు ఈ బిల్లుకు మద్దతు ఇచ్చాయి. ఈ బిల్లును హడావుడిగా తీసుకురావడాన్ని ప్రశ్నించిన బిజెపి కొన్ని సవరణలు సూచించింది. అయితే వాటికి ఆమోదం లభించలేదు. దానిపై బిజెపి నిరసన వ్యక్తం చేయడంతో సభలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. అలాగే మమతా తన ప్రసంగంలో మోడీ, అమిత్ షా పేర్లను ప్రస్తావించడంపైనా అభ్యంతరం వ్యక్తమైంది. ఇదిలా ఉంటే కోల్‌కతాలోని ఆర్‌జికర్ వైద్యకళాశాల ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దర్యాప్తులో సిబిఐ వేగం పెంచింది. ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను అరెస్టు చేసింది. ఆసుపత్రి ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలకు సంబంధించి ఆయన్ను అదుపు లోకి తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ కేసులో పౌర వాలంటీర్ సంజయ్‌రాయ్‌ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

# డెంగ్యూను మహమ్మారిగా ప్రకటించిన కర్ణాటక

**బెంగళూరు, సెప్టెంబరు 3:** కర్ణాటక ప్రభుత్వం డెంగ్యూకేసులు పెరుగుతుండటంతో ఆ వ్యాధిని మహమ్మారిగా ప్రకటించింది. అంతేకాకుండా కర్ణాటక మహమ్మారి అంటువ్యాధుల క్రమబద్ధీకరణ చట్టం 2020కి సవరణలు కూడా తెస్తున్నట్లు ప్రకటించింది. ముఖ్యమంత్రి సిద్దరామయ్య



కార్యాచరణ ప్రణాళికను కూడా ప్రకటించారు. ఇప్పటివరకూ ఈ ఏడాదిలో 7362 డెంగ్యూ కేసులు రిజిస్టరు అయ్యాయని, 12 మంది చనిపోయారని, ప్రతి ఆసుపత్రిలో డెంగ్యూకేసులకోసం కనీసం పది పడకలను కేటాయించి సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మురికివాడల్లోని నివాసితులకు ఉచితంగా దోమతెరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేష్ గూండూరావు మాట్లాడుతూ అన్నిశాఖలకు ఖచ్చితమైన ఆదేశాలు జారీచేసామని, అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళుతున్నట్లు తెలిపారు. జులైనుంచి ఎపిడమిక్ కేసులు పెరుగుతూ వస్తున్నాయి. ప్రభుత్వం డెంగ్యూ వార్‌రూమ్‌లను కూడా ఏర్పాటు చేసింది. డెంగ్యూకేసుల కట్టడి, పర్యవేక్షణకోసం ఈ వార్‌రూమ్‌లు పనిచేస్తున్నాయని ఆరోగ్యమంత్రి తెలిపారు. అంతేకాకుండా డెంగ్యూప్రభావం మరింత ప్రబలిపోకుండా కట్టడి చేయగలుగుతున్నామని దినేష్ గూండూరావు చెప్పారు.

# లాకమిషన్‌ను ఏర్పాటు చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** కేంద్ర ప్రభుత్వం 23వ లాకమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ మూడేళ్ల కాలపరిమితితో పనిచేస్తుంది. లాకమిషన్‌కు ఛైర్మన్; సభ్యులుగా సుప్రీంకోర్టు, హైకోర్టుల్లోపనిచేస్తున్న న్యాయమూర్తులను కూడా నియమించే వెసులుబాటు కేంద్రానికి ఉంది. ఈ ప్యానెల్‌ప్రభుత్వానికి సంక్లిష్టమైన న్యాయసమస్యలపై సలహాలు, సూచనలు చేస్తుంది. ఒకసారి కమిషన్ ఏర్పాటయిన తర్వాత ప్రభుత్వం లాకమిషన్ ఛైర్మన్; సభ్యులను నియమిస్తుంది. 22వ లాకమిషన్ కాలపరిమితి ఆగస్టు 31వ తేదీతో ముగుస్తుంది. కొత్త ప్యానెల్‌ను సెప్టెంబరు ఒకటవ తేదీ లోపు ఏర్పాటుచేయాలని న్యాయమంత్రిత్వశాఖ భావిస్తోంది. గతంలో లాకమిషన్ ఏర్పాటుకోసం నోటిఫికేషన్లు సెప్టెంబరు 2015, ఫిబ్రవరి 2020లలో చేసారు. ప్రస్తుతం పనిచేస్తున్న సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను ఛైర్‌పర్సన్లు, సభ్యులుగా నియమించేందుకు కేంద్రానికి అధికారాలు కల్పిస్తూ ఈనోటిఫికేషన్ జారీ చేస్తారు. గతంలో రిటైర్ అయిన టాప్ కోర్టుల్లోని న్యాయమూర్తుల, హైకోర్టుల్లో పనిచేసిన మాజీ చీఫ్‌జస్టిస్‌లను నియమించేవారు. ఆగస్టు 31వ తేదీ 22వ లాకమిషన్ పదవీకాలం ముగిసిపోయింది. ఉమ్మడి పౌర స్మృతిపై లాకమిషన్ ఇచ్చిన కీలక నివేదికతోనే ఆలాకమిషన్ పదవీకాలం పూర్తయింది. అలాగే లాకమిషన్ ఏకకాలంలో ఎన్నికలపైనా నివేదిక రూపొందించింది. అయితే న్యాయమంత్రిత్వ శాఖకు అందించలేదు. ఛైర్‌పర్సన్ లేకుండా ఈ నివేదికను న్యాయశాఖకే కాదు ఏశాఖకయినా అప్పగించే వీలులేదు. రిటైర్డ్ జడ్జి రితురాజ్ అవస్థి 22వ లాకమిషన్‌కు నాయకత్వం వహించారు. ప్రస్తుతం ఆయన్ను లోక్‌పాల్‌కు కొద్దినెలలక్రితమే నియమించారు. మాజీ అధ్యక్షుడు రామ్‌నాథ్ కోవింద్ ఇటీవలే వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌పై గత మార్చిలో నివేదిక అందచేసారు. గత ఏడాది 22వ లాకమిషన్ యుసిసిపై తాజా సంప్రదింపులు కూడా నిర్వహించింది. లోక్‌పాల్‌కు జస్టిస్ రితురాజ్ నియామకం అయ్యేనాటికి యుసిసిపై ముసాయిదా రూపకల్పనలో లాకమిషన్ ఉంది. ఈసారి ప్యానెల్‌కు పూర్తికాలపు ఛైర్‌పర్సన్, నలుగురు పూర్తికాలపు సభ్యులను సభ్యకార్యదర్శిని కూడా నియమిస్తారని తేలింది. న్యాయశాఖ కార్యదర్శి, లేజిస్లేటివ్ శాఖ కార్యదర్శులు ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉంటారు. కమిషన్‌లో ఐదుగురికి మించి తాత్కాలిక సభ్యులు ఉండకూడదని ఉత్తర్వుల్లో ఉంది. వీరికి జీతభత్యాలకింద ఛైర్‌పర్సన్, లేదా పూర్తికాలపు సభ్యులకు 2.50లక్షలు నెలసరి వేతనం ఉంటుంది. సభ్యులకు అయితే 2.25 లక్షలవరకూ అనుమతి ఉంది. రిటైర్ అయిన వారు అయితే వారికి 2.5లక్షలకు మించి ఉండదు. లేదా 2.25 లక్షల వరకూ ఇచ్చే అవకాశం ఉంది.

# తోడేళ్లు కనిపిస్తే కాల్చివేత..

## ఆదేశాలు జారీ చేసిన యోగి సర్కార్!

**లక్నో, సెప్టెంబరు 3:** ఉత్తరప్రదేశ్‌లోని బహరాయిచ్ జిల్లాను తోడేళ్ల గుంపు వణికిస్తోంది. గత కొన్ని నెలలుగా మహసి ప్రాంతంలోని ఈ జీవాల వరుస దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో వాటిని పట్టుకోవడం కోసం అధికారులు 'ఆపరేషన్ భేడియా' చేపట్టినా దాడుల మాత్రం ఆగడం లేదు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయ తీసుకుంది. తోడేళ్లు కనిపిస్తే కాల్చేయాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలు జారీ చేశారు. మొత్తం ఆరు తోడేళ్లతో కూడిన గుంపు సంచరిస్తోందని గుర్తించిన అటవీశాఖ అధికారులు ఆపరేషన్ భేడియాలో భాగంగా ఇప్పటివరకు నాలుగింటిని పట్టుకున్నారు. మిగతా రెండింటిని బంధించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నా అవి మాత్రం చిక్కడం లేదు. మరోవైపు తోడేళ్ల దాడులు కొనసాగుతునే ఉన్నాయి. ఓ అయిదేళ్ల పాపను గాయపరిచింది. ఇప్పటివరకు తోడేళ్ల దాడుల్లో 10 మంది మరణించగా దాదాపు 30 మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో తొమ్మిది మంది చిన్నారులేకావడం గమనార్హం.



# పుతిన్‌పై ఐసిజె వారంట్ అమలుకు మంగోలియాపై ఒత్తిడి



**ఉలాన్‌బాటార్(మంగోలియా), సెప్టెంబరు 3:** ఉక్రెయిన్‌పై దండయాత్రలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ యుద్ధనేరాలకు పాల్పడ్డారన్న అభియోగాలపై అంతర్జాతీయ న్యాయస్థానం ఆయనపై వారంట్ జారీచేసిన సంగతి తెలిసిందే. అదే వారంట్ ఇపుడు పుతిన్ మంగోలియా పర్యటన సందర్భంగా అటు పుతిన్‌కు ఇటు మంగోలియాకు క్లిష్ట సమస్యలను తెచ్చిపెట్టింది. ఐసిజెలో మంగోలియా సభ్యదేశంగా ఉంది. 18 నెలలక్రితమే పుతిన్‌పై ఐసిజె వారంట్ జారీచేసింది. ఈ వారంట్ సందర్భంగానే ఉక్రెయిన్ ప్రకటన జారీచేసింది. తన దేశంలో పర్యటిస్తున్న పుతిన్‌ను వెంటనే హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానానికి అప్పగించాలని ఒత్తిడి చేసింది. అలాగే యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా ఇపుడు మంగోలియా వైఖరిపైనే ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పుతిన్ సుదీర్ఘకాలం తర్వాత పర్యటిస్తుండటంతోఐసిజె వారంట్‌ను అమలుచేయకపోవచ్చని చెపుతున్నారు. దశాబ్దాల పాటు కమ్యూనిస్టు మూలాలున్న సోవియట్‌యూనియన్‌తో సంబంధాల నుంచి 1990లో ప్రజాస్వామ్య యుత దేశంగా ఆవిర్భవించింది. తర్వాత అమెరికా, జపాన్ మరికొందరుకొత్త భాగస్వాములతో చేతులు కలిపింది. అయితే ఆర్థికంగా అటు రష్యా,ఇటు చైనాలపైనే ఎక్కువ ఆధారపడాల్సి వస్తోంది. రష్యా మంగోలియాకు ఇంధనం, విద్యుత్‌లను సరఫరాచేస్తోంది. ఇదిలా ఉంటే ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ యుద్ధ నేరాలకు పుతిన్ బాధ్యుడని చిన్నారుల కిడ్నాప్‌లు జరిగాయని, రెండున్నరేళ్లుగా కొనసాగుతున్న దండయాత్ర మొత్తం పుతిన్ కనుసన్నల్లోనే జరిగిందని అభియోగాలు నమోదు చేసింది. ఇందుకు సంబంధించి ఐసిజె ఏర్పాటుకు ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు ఒప్పందంపైసంతకాలుచేయాలి. అలా చేసిన దేశాల్లో మంగోలియా కూడా ఉంది.

అయితే మంగోలియా పరంగాచూస్తే రష్యాతో మంచి సంబంధాలు కొనసాగించాలని కోరుకుంటున్నది. కాగా పుతిన్‌కు మంగోలియా అధ్యక్షుడు ఖర్లేషుక్ ఉఖ్‌నా ఆధ్వర్యంలో పుతిన్‌కు ఆదేశంలో రెడ్‌కార్పెట్ స్వాగతం పలికారు. గెంఘిస్ ఖాన్ విగ్రహం ముందు పుతిన్ రాజరిక గార్డులనుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఉక్రెయిన్ పతాకాన్ని ఎగురవేసేందుకు కొందరు నిరసనకారులు ప్రయత్నించినా వారిని పోలీసులు లాక్కెళ్లారు. ఉలాన్ బాటర్‌లో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ఇరుదేశాలు ఒప్పందంచేసు కున్నాయి. మంగోలియాకు నిరంతరం ఏవియేషన్ ఇంధన సరఫరాకు కూడా డీల్ కుదిరింది. రెండు దేశాలమధ్య రైల్వేమార్గం ఏర్పాటుకు కూడా చర్చలుజరిగాయి. బ్రిక్స్‌దేశాల సదస్సుకు రావాలని మంగోలియా అధ్యక్షుడికి రష్యా పుతిన్ ఆహ్వానం పలికారు. అక్టోబరులో రష్యాలోని కజన్ నగరంలో ఈసదస్సు జరుగుతుంది. ఖుర్లే సుఖ్ తప్పకుండా హాజరవుతామని చెప్పినట్లు రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ రియా నోవోస్తి ప్రకటించింది. ఇదిలా ఉంటే 50 మందికిపైగా రష్యన్లు సంతకం చేసిన ఒక బహిరంగ లేఖను విడుదలచేస్తూ మంగోలియా వెంటనే వ్లాది మిర్‌పుతిన్‌ను అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు. అయితే ఐసిజెఓ వారంట్ అక్రమమని డిప్యూటి కార్యదర్శి దిమిత్రి మెద్వెదేవ్ అన్నారు. గడచిన ఐదేళ్లలో మొట్టమొదటిసారి పుతిన్ మంగోలియా లో పర్యటించారు. జపాన్ ఆర్మీపై మంగోలియా, రష్యాల సంయుక్త విజయం సాధించి 85 ఏళ్లు గడచిన సందర్భంగా ఆయన పర్యటన చేసారు.

## సముద్రంలో కూలిన హెలికాప్టర్: ముగ్గురు సిబ్బంది గల్లంతు

**ముంబయి, సెప్టెంబరు 3:** భారత తీర గస్తీ దళానికి చెందిన ఓ తేలికపాటి హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. అత్యవసర ఆపరేషన్‌కు వెళుతుండగా అరేబియా సముద్రంపై ఎమర్జెన్సీ ల్యాండ్ అవుతూ కూలిపోయింది. ఈ ఘటనలో సిబ్బంది ఒకరిని కోస్ట్‌గార్డ్ సిబ్బంది రక్షించగా మరో ముగ్గురు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. పోర్‌బందర్‌కు 45 కిలోమీటర్ల దూరంలో అరేబియా సముద్రంలో ఉన్న మోటార్ ట్యాంకర్ హరిలీలాలో ఒకరికి తీవ్ర గాయమైంది. దీంతో ఆ ట్యాంకర్ మాస్టర్ నుంచి తీర గస్తీ దళానికి అత్యవసర సందేశం అందింది. గాయపడిన ఆ సిబ్బందిని తరలించేందుకు కోస్ట్‌గార్డ్‌కు చెందిన అధునాతన తేలికపాటి హెలికాప్టర్ బయల్దేరింది. మార్గమధ్యలో సమస్య తలెత్తి సముద్రంపై ఎమర్జెన్సీ ల్యాండ్ అవ్వాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఈ ఘటన సమయంలో అందులో నలుగురు సిబ్బంది ఉన్నారు. అప్రమత్తమైన కోస్ట్‌గార్డు దళాలు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాయి. హెలికాప్టర్ శకలాన్ని గుర్తించి అందులో ఒకరిని కాపాడారు. మరో ముగ్గురు గల్లంతవగా వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నాలుగు నౌకలు, రెండు ఎయిర్‌క్రాఫ్ట్‌లతో సహాయక చర్యలు కొనసాగు తున్నట్లు కోస్ట్‌గార్డ్ అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదానికి గురైన హెలికాప్టర్ ఇటీవల గుజ రాత్ వర్షాల సమయంలో 67మందిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు.



# '2వేల' నోట్లు ఇంకా చెలామణిలో 7వేల కోట్లుపైనే: రిజర్వ్ బ్యాంక్ వెల్లడి



**ముంబయి, సెప్టెంబరు 3:** రిజర్వు బ్యాంకు చెలామణినుంచి ఉపసంహరించిన రెండు వేల రూ పాయల కరెన్సీ బ్యాంక్‌నోట్ల లో మొత్తం 97.96 శాతం నోట్లు ఉపసం హరించుకున్నారని, కేవలం 7261కోట్లు మాత్ర మే ఇంకా ప్రజల వద్దనే కొనసాగుతున్నట్లు రిజర్వుబ్యాంకు ప్రకటించింది. గత ఏడాది మే 19వ తేదీ రిజర్వుబ్యాంకు 2వేల రూపాయల కరెన్సీ నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించింది. మొత్తం రెండువేల రూపాయల బ్యాంకునోట్లు చెలామణిలో 3.56 లక్షలకోట్ల వరకూ ఉన్నాయి. ఉపసంహరణ నాటికి ఇపుడు కేవలం 7261 కోట్లుమాత్రమే చెలామణిలో ఉన్నట్లు తేలింది. గతనెల 30వ తేదీ విడుదలచేసిన నివేదికలో ఆర్‌బిఐ ప్రకటించింది. చెలామణిలో ఉండేనాటికి 97.96 శాతం నోట్లు వెనక్కివచ్చాయని ఆర్బీఐ ప్రకటించింది. మార్పిడికి గత ఏడాది అక్టోబరు ఏడోతేదీవరకూ మాత్రమే గడువు ఇచ్చింది.

# కెనడాలో విదేశీ విద్యార్థులకు జీవన కష్టాలు

## ఆఫ్‌క్యాంప్ ఉద్యోగాలపై 24 గంటల పరిమితి




**టొరంటో, సెప్టెంబరు 3:** ఉన్నతవిద్యకోసం కెనడా వెళ్లిన విదేశీ విద్యార్థులకు జస్టిన్‌ట్రూడో ప్రభుత్వం ఇబ్బందుల పాలుచేస్తోంది. ఇప్పటికే ఇమ్మిగ్రేషన్ విధానాలను మార్చగడంతోపాటు స్టడీ పర్మిట్లపై పరిమితి విధించాలని, శాశ్వత నివాస దరఖాస్తుల సంఖ్య కుదించాలని నిర్ణయించడం వల్ల ఎంతోమంది విదేశీ విద్యార్థులను కష్టాల్లోకి నెట్టిన కెనడా ప్రభుత్వం తాజాగా ఆఫ్ క్యాంపస్ జాబ్స్‌పైనా పరిమితి విధించింది. ఇకపై విదేశీ విద్యార్థులు తమ జీవన ఖర్చుల కోసం క్యాంపస్ వెలుపల వారానికి 24 గంటలకు మించి పని చేయకూడదన్న నిబంధన తెచ్చింది. ఈనెలనుంచి ఈ నిబంధనను అమలు చేస్తోంది. దీనితో లక్షలమంది విదేశీ విద్యార్థులు ప్రత్యేకించి ఎక్కువమంది భారతీయ విద్యార్థులకు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు తలెత్తనున్నాయి. వాస్తవానికి గతంలో కెనడాలో విదేశీ విద్యార్థులు వారానికి 20 గంటలు మాత్రమే క్యాంపస్ వెలుపల పనులుచేసుకునేందుకు వీలుండేది. కానీ కొవిడ్ సంక్షోభ సమయంలో అక్కడ కార్మికులకు కొరత ఏర్పడటంతో ఈ నిబంధనను తాత్కాలికంగా రద్దు చేసారు. ఈ వెసులుబాటుగడువు ఈ ఏడాది ఏప్రిల్ 30తో ముగియడంతో ఇపుడు కొత్త నిబంధన మళ్లీ అమలుకు వచ్చింది.

## బ్రూనే సుల్తాన్ హెయిర్‌కట్‌కు రూ.26 లక్షలు ఖర్చు



**బందర్‌శేరిబెగవాన్(బ్రూనే), సెప్టెంబరు 3:** ప్రపంచంలోనే అత్యంత సంపన్న రాజుగా కొనసాగుతున్న బ్రూనేసుల్తాన్ హసనల్ బోల్కియా విలాసపురుషుడు కూడా. ఒక్కసారి జుట్టు ట్రిమ్ చేయించుకోడానికి 26 లక్షలరూపాయలు వెచ్చించారంటే మంచినీటిప్రాయంగా ఆయన ఖర్చు చేస్తారన్న పేరుంది. ప్రపంచంలో క్వీన్ ఎలిజబెత్-2 తర్వాత అత్యధిక కాలం పదవిలో ఉన్న పాలకుడిగా హసనల్‌పేరిట రికార్డు ఉంది. ఈ సుల్తాన్ పూర్తిగా పాశ్చాత్యశైలి విలాసజీవితం గడుపుతారు. ఆయన సంపద విలువ 40 బిలియన్ డాలర్లకు పైమాటే. చమురు, గ్యాస్ నుంచి వచ్చే రాబడులే వారి సంపద. 1946లో రాజకుటుంబంలో జన్మించిన సుల్తాన్ విద్యాభ్యాసం విదేశాల్లో జరిగింది. 19 ఏళ్ల వయసులోనే తన కజిన్ పెంగ్రియన్ అనక సలేహ్‌ను వివాహం చేసుకున్నారు. పెద్దలు కుదిర్చిన పెళ్లి. బ్రిటన్‌లోని రాయల్‌మిలిటరీ అకాడమీలో శిక్షణ పూర్తిచేసుకున్నారు. తండ్రిపదవినుంచి దిగిపోవడంతో 1968లో రాజుగా పాలనపగ్గాలు చేపట్టారు. బ్రూనైరాజు హెయిర్‌కట్‌కోసం ఏకంగా తన ప్రైవేటు జట్‌లో ఏడువేల మైళ్లుప్రయాణించి లండన్‌లోని దిడోర్ చెస్టర్ హోటల్‌లోని మేఫెయిర్‌లో ఉన్న బార్బర్ వద్దకువెళతాడు. అక్కడ సుమారు 20 వేల డాలర్లను అంటే 16.5 లక్షలను హెయిర్‌కట్‌కు వెచ్చించేవారని కథనాలు వెలువడ్డాయి, పెయింటింగ్స్ అంటే మహా పిచ్చి. పారిస్‌లో పియర్రీ అగస్టే రినోయిర్ వేసిన చిత్రాన్ని ఏకంగా 70 మిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలుచేసారు.


జన్మదిన శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి,
నర్సీపట్నం శాసనసభ్యులు,
మా గురువర్యులు
గౌ॥ శ్రీ చింతకాయల
అయ్యన్నపాత్రుడు గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ చింతకాయల విజయ్ గారు
టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
విజయ్ యువసేన, నర్సీపట్నం


జన్మదిన శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి,
మా గురువర్యులు
గౌ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
జన్మదిన శుభాకాంక్షలు
కర్రి సాయికృష్ణ
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



## జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వనమహోత్సవం

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

ఏయూలో జరిగిన వనమహోత్సవం 2024ను విశాఖ ఎంపీ ఎం శ్రీభరత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డా. విజయ్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటాలని దాని సంరక్షణ భాధ్యత తీసుకోవాలని కోరారు. ఆకర్షణీయమైనటువంటి మొక్కలను ఏయూ క్రీడా మైదానం ప్రాంగణంలో నాటారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి శోభనారావు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. యస్ వరలక్ష్మి ఎన్ఎస్ఎస్ పి.ఒ డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు జి వి ప్రతాప్ డా. లక్ష్మి. డా. శ్యామ్యూల్ దేవిదరాజ్ పాల్గొన్నారు.



## శ్రీదుర్గాలమ్మ హుండీల ఆదాయం రూ.13లక్షలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ హుండీ లను మంగళవారం లెక్కించారు. హుండీల ద్వారా 13లక్షల ఐదు వెయ్యి 333 ఆదాయం వచ్చింది. ఐదు నెలల కాలానికి గాను హుండీలను లెక్కించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైలా శిరీషారాణి పర్య వేక్షణలో, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అల్లు జగన్నాథరావు ఆధ్వర్యంలో హుండీలను లెక్కించారు. ఈ ఏడాది అక్టోబర్ దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని శిరీషారాణి తెలిపారు. ముందస్తుగా హుండీలను లెక్కించామన్నారు. ఈకార్యక్రమానికి కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు హాజరయ్యారు. భక్తులకు తగు వసతులు కల్పిస్తున్నామని వివరించారు. హుండీల లెక్కింపు కార్యక్రమంలో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు హాజరయ్యారు.

## మా సమస్యలు పరిష్కరించే వరకు అధికారుల బదిలీలు ఆపాలి

### తక్షణమే నిర్వాసిత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి - అదాని గంగవరం నిర్వాసిత ఉద్యోగుల సంఘం

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



మాసమస్యపై నిష్పక్షపాతంగా పనిచేసిన పోలీస్ అధికారులు మాసమస్యలకు పూర్తి పరిష్కారం లభించే వరకు బదిలీ చేయకుండా ఉండాలని అదాని గంగవరం నిర్వాసిత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామదేవతల ఆలయ ప్రాంగణంలో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రతినిధులు మాట్లాడుతూ గంగవరం దిబ్బపాలెం గ్రామ యువతకు మేలు జరగుతుందని ఎంతో ఆశపడి సుమారు 1843ఎకరాల భూమి ని ఒక్కరూపాయికే ఇవ్వడం జరిగిందన్నారు. నిర్వాసిత ఉద్యోగులుగా జీవన్ టికెట్లలో దిబ్బపాలెం గ్రామానికి 300ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. చాలీచాలని జీతాలతో నిర్వాసిత ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై ఎన్నో పోరాటాలు ధర్నాలు నిరసనలు చేసిన తమకు పూర్తి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టు యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్న అధికారులనుఇప్పుడు బదిలీ కావడంతో మా సమస్యలు మళ్లీ మొదటికి వచ్చే పరిస్థితి ఏర్పడతుందేమోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఐదు గ్రామాల ప్రజలు నిర్వాసిత ఉద్యోగులు కోరుతున్నామన్నారు. మాధ అప్పారావు గంటిపిల్లి అమ్మోరు కదిరి సత్తెమ కదిరి సత్యానందం పేర్ల నూకరాజు కదిరి సత్యారావు అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పోర్టు ఆథారిటీ ఆధ్వర్యంలో పర్యాటక నిర్వాహకులు, ట్రావెల్ సంస్థలతో సమావేశం

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

విశాఖ పోర్టు ఆథారిటీ ఆధ్వర్యంలో క్రూయిజ్ టూరిజం, మౌలిక వసతుల అబివృద్దిపై పోర్టు పరిపాలనా భవనంలో మంథన్ మందిరంలో మంగళవారం ఓ సమావేశాన్ని నిర్వహించారు విశాఖలోని ప్రముఖ పర్యాటక నిర్వాహకులు, ట్రావెల్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర, విశాఖ జిల్లా పర్యాటక అధికారుల సహకారం తో ఈ సమావేశాన్ని పోర్టు అధికారులు నిర్వహించారు. అంతర్జాతీయ పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని విశాఖ చూట్టూ అభివృద్ధి చేయాల్సిన పర్యాటక ప్రదేశాలపై అధికారులు చర్చించారు. భారత్ ప్రభుత్వం ఉద్దే శాన్ని పోర్టు అధికారులు పర్యాటక సంస్థలు, సమావేశానికి హాజరైన ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా వివరించారు. అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ అందుబాటులో ఉన్న ఆధునిక సౌకర్యాలను వివరించారు అంతర్జాతీయ క్రూయిజ్ లైనర్లు విశాఖపై చూపుతున్న ఆశక్తిని వివరించడంతో పాటు స్థానికంగా ఉన్న సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిభింబించే టూరిజం ప్రదేశాలను వివరించారు. విశాఖ చుట్టుపక్కల ఉన్న ప్రముఖ పర్యాటక ప్రదేశాలు అక్కడ ఉన్న మౌలిక వసతులు అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేం దుకు ఏర్పాటు చేయవలసిన అంశాలు వంటి వాటిని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు పోర్టు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు పర్యాటకులను ఆకట్టుకునెందుకు చేపట్టవలసిన చర్యలపై విలువైన సూచనలు చేశారు. క్రూయిజ్‌ను పర్యాటకులను ఆకట్టుకునెందుకు చేపట్టవలసిన చర్యలపై విలువైన సూచనలు చేశారు. విశాఖ నగరాన్ని అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా మార్చడానికి తీసుకోవాల్సిన చర్యలను ప్రధానంగా చర్చించారు. పోర్టు స్థానిక పర్యాటక ఆపరేటర్లు రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేయడం ద్వారా పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చుని సమావేశంలో పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. ఈసమావేశంలో ఏపీ టూరిజం రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్, పోర్టు అధికారులు టూరిజం ఆపరేటర్లు పాల్గొన్నారు.

## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

### అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, తేది: 02-08-2024

**ఋణగ్రహీత చిరునామా:** మెస్సర్స్ యస్‌విఆర్ ఎంటర్‌ప్రైజస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ **శ్రీ పెనుమళ్ళ విశ్వనాథ్,** తండ్రి: పెనుమళ్ళ సూర్యనారాయణ, డి.నెం.44-27-5/16, టి-1, 3వ అంతస్తు, జిఆర్ టవర్స్, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం. **హామీదారులు: 1) శ్రీ పెనుమళ్ళ విశ్వనాథ్** తండ్రి: పెనుమళ్ళ సూర్యనారాయణ, (మేనేజింగ్ పార్టనర్), డి.నెం.44-27-5/16, టి-1, 3వ అంతస్తు, జిఆర్ టవర్స్, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం, **2) శ్రీమతి పెనుమళ్ళ పూర్ణ చంద్రిక,** భర్త: పెనుమళ్ళ విశ్వనాథ్, డి.నెం.44-27-5/16, టి-1, 3వ అంతస్తు, జిఆర్ టవర్స్, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం, **3) శ్రీ బొజంకి నరసింహమూర్తి (పార్టనర్),** తండ్రి: సింహాద్రి, 3-22, వి.కొత్తూరు, తుని, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్-533401.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 04-08-2017న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.04-08-2017 నాటికి** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,68,40,230/-** (అక్షరాల నాలుగు కోట్ల అరవై ఎనిమిది లక్షల నలభై వేల రెండు వందల ముప్పై రూపాయలు మాత్రమే) + **తేది.05.08.2017** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.13.03.2018న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 18-03-2018న ((ప్రజాశక్తి : తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు)** మరియు **టైమ్స్ ఆఫ్ ఇండియా : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.04-08-2017న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**ఆస్తి నెం.1:** తూర్పు గోదావరి జిల్లా, తుని యస్‌ఆర్‌ఓ, తుని మండలం, యస్.అన్నవరం గ్రామం మరియు పంచాయితీ, డి.నెం.9-15 & సర్వే నెం.261/2లోని 1064.8 చ॥గ॥లు లేదా 894.43 చ॥మీ॥ల ఖాళీ స్థలం శ్రీ బొజంకి నరసింహమూర్తి గారికి చెందినది. **(డాక్యుమెంట్ నెం.901/2011 ప్రకారం) హద్దులు: తూర్పు:** సుర్ల నారాయణ మూర్తి గారు అమ్మిన ప్లాట్ నెం.23, **దక్షిణం:** రొంగల సూరిబాబు గారు అమ్మిన ఆస్తి, **పడమర:** సుర్ల నారాయణ మూర్తి గారికి అమ్మిన ప్లాట్ నెం.17, **ఉత్తరం:** సుర్ల నాగమయ్య, తండ్రి: గంగు నాయుదు గార్లకు చెందిన ఆస్తి.

**ఆస్తి నెం.2:** తూర్పు గోదావరి జిల్లా, తుని యస్‌ఆర్‌ఓ, తుని మండలం, యస్.అన్నవరం గ్రామం మరియు పంచాయితీలో సర్వే నెంలు.257/2, 257/3, 257/4 మరియు 257/5లోని ప్లాట్ నెంలు.1,6,7,8,9,10,11,12,13,14 మరియు 15లతో కూడిన మొత్తం 2978.62 చ॥గ॥లు లేదా 2490.51 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలాలు శ్రీ బొజంకి నరసింహమూర్తి గారికి చెందినవి. **(డాక్యుమెంట్ నెం.8507/2012 ప్రకారం). ఆస్తికి హద్దులు మరియు కొలతలు: ప్లాట్ నెం.1: 266.66 చ॥గ॥లు లేదా 222.96 చ॥మీ॥లు: తూర్పు:** 75 చ॥అ॥లు లేదా 22.86 చ॥మీ॥లు-20 అ॥ల రోడ్డు, **దక్షిణం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు- మా భూమి, **పడమర:** 75 చ॥అ॥లు లేదా 22.86 చ॥మీ॥లు-సర్వే నెం.256 భూమి, **ఉత్తరం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-ప్లాట్ నెం.2. **ప్లాట్ నెం.6: 257.77 చ॥గ॥లు లేదా 215.52 చ॥మీ॥లు: తూర్పు:** 70 చ॥అ॥లు లేదా 21.33 చ॥మీ॥లు-ప్లాట్ నెం.7, **దక్షిణం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-15 అ॥ల రోడ్డు, **పడమర:** 75 చ॥అ॥లు లేదా 22.86 చ॥మీ॥లు-20 అ॥ల రోడ్డు, **ఉత్తరం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-ప్లాట్ నెం.3. **ప్లాట్ నెం.7: 240 చ॥గ॥లు లేదా 200.67 చ॥మీ॥లు: తూర్పు:** 65 చ॥అ॥లు లేదా 19.81 చ॥మీ॥-ప్లాట్ నెం.8, **దక్షిణం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-15 అ॥ల రోడ్డు, **పడమర:** 70 చ॥అ॥లు లేదా 21.33 చ॥మీ॥లు-ప్లాట్ నెం.6, **ఉత్తరం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-ప్లాట్ నెం.4. **ప్లాట్ నెం.8: 231.11 చ॥గ॥లు లేదా 193.23 చ॥మీ॥లు: తూర్పు:** 65 చ॥అ॥లు లేదా 19.81 చ॥మీ॥లు-ప్లాట్ నెం.9, **దక్షిణం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-15 అ॥ల రోడ్డు, **పడమర:** 65 చ॥అ॥లు లేదా 19.81 చ॥మీ॥లు-ప్లాట్ నెం.7, **ఉత్తరం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-ప్లాట్ నెం.5. **ప్లాట్ నెం.9: 357.33 చ॥గ॥లు లేదా 298.77 చ॥మీ॥లు: తూర్పు:** 85 చ॥అ॥లు లేదా 25.90 చ॥మీ॥లు-ప్లాట్ నెం.10, **దక్షిణం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-సర్వే నెం.248 భూమి, **పడమర:** 116 చ॥అ॥లు లేదా 35.35 చ॥మీ॥లు-ప్లాట్ నెం.5&8, **ఉత్తరం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-20 అ॥ల రోడ్డు. **ప్లాట్ నెం.10: 293.33 చ॥గ॥లు లేదా 245.26 చ॥మీ॥లు: తూర్పు:** 80 చ॥అ॥లు లేదా 24.38 చ॥మీ॥లు-ప్లాట్ నెం.11, **దక్షిణం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-సర్వే నెం.248 భూమి,**పడమర:** 85 చ॥అ॥లు లేదా 25.90 చ॥మీ॥లు-ప్లాట్ నెం.9, **ఉత్తరం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-20 అ॥ల రోడ్డు. **ప్లాట్ నెం.11: 275.55 చ॥గ॥లు లేదా 230.39 చ॥మీ॥లు: తూర్పు:** 75 చ॥అ॥లు లేదా 22.86 చ॥మీ॥లు-ప్లాట్ నెం.12, **దక్షిణం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-సర్వే నెం.248 భూమి, **పడమర:** 80 చ॥అ॥లు లేదా 24.38 చ॥మీ॥లు-ప్లాట్ నెం.10, **ఉత్తరం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-20 అ॥ల రోడ్డు. **ప్లాట్ నెం.12: 257.77 చ॥గ॥లు లేదా 215.77 చ॥మీ॥లు: తూర్పు:** 70 చ॥అ॥లు లేదా 21.33 చ॥మీ॥లు-ప్లాట్ నెం.13, **దక్షిణం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-సర్వే నెం.248 భూమి, **పడమర:** 75 చ॥అ॥లు లేదా 22.86 చ॥మీ॥లు-ప్లాట్ నెం.11, **ఉత్తరం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-20 అ॥ల రోడ్డు. **ప్లాట్ నెం.13: 240 చ॥గ॥లు లేదా 200.67 చ॥మీ॥లు: తూర్పు:** 65 చ॥అ॥లు లేదా 19.81 చ॥మీ॥లు-ప్లాట్ నెం.14, **దక్షిణం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-సర్వే నెం.248 భూమి, **పడమర:** 70 చ॥అ॥లు లేదా 21.33 చ॥మీ॥లు-ప్లాట్ నెం.12, **ఉత్తరం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-20 అ॥ల రోడ్డు. **ప్లాట్ నెం.14: 216.88 చ॥గ॥లు లేదా 181.33 చ॥మీ॥లు: తూర్పు:** 57 చ॥అ॥లు లేదా 17.37 చ॥మీ॥లు-ప్లాట్ నెం.15, **దక్షిణం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-సర్వే నెం.248 భూమి, **పడమర:** 65 చ॥అ॥లు లేదా 19.81 చ॥మీ॥లు-ప్లాట్ నెం.13, **ఉత్తరం:** 32 చ॥అ॥లు లేదా 09.75 చ॥మీ॥లు-20 అ॥ల రోడ్డు. **ప్లాట్ నెం.15: 342.22 చ॥గ॥లు లేదా 286.14 చ॥మీ॥లు: తూర్పు:** 23 చ॥అ॥లు లేదా 07.01 చ॥మీ॥లు-20 అ॥ల రోడ్డు, **దక్షిణం:** 77 చ॥అ॥లు లేదా 23.46 చ॥మీ॥లు-సర్వే నెం.248 భూమి, **పడమర:** 57 చ॥అ॥లు లేదా 17.37 చ॥మీ॥లు-ప్లాట్ నెం.14, **ఉత్తరం:** 77 చ॥అ॥లు లేదా 23.46 చ॥మీ॥లు-20 అ॥ల రోడ్డు.

తేది: 03-09-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## సంజయ్‌గాంధీకాలనీలో ఉచిత దంత వైద్యశిబిరం

ఆరిలోవ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



స్థానిక 9వ వార్డు పరిధిలోగల సంజయ్‌గాంధీకాలనీలో మంగళవారం గీతం హాస్పటల్స్ వారి సౌజన్యంతో వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు ఎమ్మెల్యే రామకృష్ణబాబు హాజరై ఆయన చేతుల మీదుగా వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. పంటి సమస్యలతో ఉన్న రోగులకు వైద్యులు చికిత్స అందించి ఉచితంగా మందులు అందజేశారు. రూట్‌కెనాల్, సర్జరీ, సిమ్మెంట్ ఫిల్లింగ్ చేయకోవలసిన రోగులకు గీతం హాస్పటల్స్‌కు వచ్చి రావాలని తెలియజేసి రోగులకు మెడికల్ కార్డ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఒమ్మి సన్యాసిరావు,ఒమ్మి అప్పల రాజు,భారుబాల రాజు,గాడి సత్యం,ఒమ్మి రాజు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైల్ టర్మ్ డిపాజిట్ 333రోజులు

### స్టార్ ధన్ వృద్ధి ఫిక్స్‌డ్ డిపాజిట్లు ప్రారంభం

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా 7.90శాతం కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తూ 333రోజుల స్టార్ ధన్ వృద్ధి ఫిక్స్‌డ్ డిపాజిట్ ను సూపర్ సీనియర్ సిటిజన్ కోసం చాలా ఆకర్షణీయంగా ప్రారంభించింది. టైనింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్ సీనియర్ సిటిజన్ కోసం 7.75శాతం పి.ఏ, ఇతరులకు 7.25శాతం పి.ఏ రేటుతో అందించబడుతుంది ఫిక్స్‌డ్ డిపాజిట్ పై లోన్, ఆకాల విత్ డ్రా సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ని సందర్శించవచ్చు లేదా ఓమ్ని నియో యాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ని ఉపయోగించవచ్చు సవరించిన రేట్లు 1సెప్టెంబర్ 2024 నుంచి అమలులోకి ఉన్నాయి, ఈ ఆఫర్ పరిమిత వ్యవధిలో మాత్రమే అని వివరించారు.

## డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదినం నేపధ్యంలో

### మొక్కలు నాటే కార్యక్రమం, చీరలు పంపిణీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకుని 57వ వార్డు జనసేన పార్టీ నాయకులు కెరడాల రమేష్ ఆధ్వర్యంలో ఉదయం మొక్కలు నాటడం, సేనాని వర్కర్లకు చీరలు పంచి పెట్టారు. అలాగే మధ్యాహ్నం భోజనాలు పెట్టడం జరిగింది. అలాగే సాయంత్రం జనసేన టీడీపీ బీజేపీ నాయకులు అభిమానులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ 57వ వార్డు అధ్యక్షులు పెంటకోట ఆజయ్, బీజేపీ మండల పుట అధ్యక్షులు పిల్లి దుర్గారావు రమణయ్య, జనసేన నాయకులు కళ్ల మణి శంకర్‌గోని పూడి రాము, కెరడాల శ్రీను రాజు, పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన యూత్ సభ్యులు త్రిశూలిలాపులు 3స్టార్ వారియర్ సభ్యులు పాల్గొన్నారు.

## తాతకు తగ్గ మనవడు..

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

ఎంవివిఎస్ మూర్తి విశాఖ జిల్లాకు పరిచయం అవసరంలేని పేరు. ఎంతో మందికి విద్యాదానం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ఎంతోమంది నిరుపేదలకు గీతం హాస్పిటల్ ద్వారా ప్రాణదానం కల్పించిన గొప్ప వ్యక్తి రాజకీయ వేత్తలతో కాని, పారిశ్రామిక వేత్తలతో కాని ఇంత దాన గుణం కలిగిన మహోన్నత వ్యక్తి లేరనే చెప్పాలి. మూర్తి నాయకత్వ వ్యక్తి లేరనే చెప్పాలి మూర్తి నాయకత్వ లక్షణాలు సేవా గుణాలు మనవడుశ్రీభరత్ పుణికి పుచ్చుకున్నారు. ఎంవివిఎస్ మూర్తి లేనిలోటు కనిపించకుండా నడుస్తున్నాయంటే అది శ్రీభరత్ నాయకత్వ పటిమ గానే చెప్పాలి. ఎంపీ బరిలోకి దిగి బంపర్ మెజారిటీ తెచ్చుకున్నారు. విజయవాడను ముంచెత్తిన వరదలలో ప్రజలు పడుతున్న అవస్థలు చూసి భరత్ చలించిపోయారు. భారీ వర్షాల కారణంగా 3లక్షల మందికి పైగా ప్రజలు వరదలతో విజయవాడ అతలాకుతలం అవుతోంది బాధిత ప్రజలను ఆదుకోవడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తన వంతు సహాయం అందించడానికి ముందుకు వచ్చింది. వరద బాధితులకు 50వేల మందికి భోజనం అందించడానికి సిద్ధంగా ఉన్నామని విజయవాడ ప్రజలకు ప్రభుత్వానికి అండగా నిలవాలని గీతం అధ్యక్షుడు విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్ శ్రీభరత్ తెలిపారు. గీతం విశ్వవిద్యాలయం తొలివిడతగా 50వేల మంది వరద బాధితులకు ఆహారం పంపిణి చేస్తోందని తెలిపారు. సమయంలో మానవతాదృక్పథంతో ప్రజలకు అండగా నిలవడానికి, సహాయాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని శ్రీభరత్ విజ్ఞప్తి చేశారు.

## సేవా భావమే ప్రజాప్రతినిధుల లక్ష్యం కావాలి

7వ పేజీ తరువాయి..

వారిపై బాధ్యతలు ఎక్కువగా ఉంటాయన్నారు. తన వరకు రాజకీయ నేపధ్యంగల కుటుంబం నుంచి రావడం పార్లమెంట్‌లో అడుగుపెట్టడానికి కారణమైందని శ్రీభరత్ పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరి నుంచి ఎంతోకొంత నేర్చుకోవచ్చునని తాను విశ్వసిస్తానని కొత్తవారిని కలవడం తనకు నిత్యం ప్రేరణగా ఉపయోగపడుతోందన్నారు. కార్యక్రమంలో యంగ్ ఇండియన్స్ జాతీయ అధ్యక్షుడు దర్శన్ యుతా యువతకు నాయకత్వ లక్షణాలు పరిపాలన అంశాలపై అవగాహన కల్పించారు విశాఖ శాఖ అధ్యక్షుడు హర్షనందన్ డా.బి.శ్రావిణి, సదఫ్, మోహిది తదితరులు యువతకు దిశనిర్ధేశం చేశారు. దేశ ప్రగతిలో యువ నాయకత్వం అవసరాన్ని యువత భాద్యతలను ఆలోచన విధానాలను ఏ విధంగా మార్పు చేసుకోవాలో వారు వివరించారు. నగరంలోని వివిధ కళాశాలల నుంచి యువతి యువకులు హాజరయ్యారు. యువత అడిగి పలు ప్రశ్నలకు శ్రీభరత్ సమాధానమిచ్చారు.



## ఏయూ హైస్కూల్‌లో వనమహోత్సవం

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

ఏయూ పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి సూచనల మేరకు వనమహోత్సవము నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమాన్ని రోటరీ క్లబ్, మౌలానా అబుల్‌కలాం అబూద్ ట్రస్టు ఆధ్వర్యంలో వివిధ మొక్కలను నాటడం జరిగింది. ఈకార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈఎన్ తేజా మాట్లాడుతూ మొక్కల ప్రాముఖ్యతను అవి అంతరిస్తే జరిగే అనర్ధాలను పాఠశాల విద్యార్థులకు కులంకషంగా వివరించారు. పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలను వెంటనే కల్పిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. రోటరీ క్లబ్ సభ్యులు వెస్ట్‌మెనేజ్‌మెంట్ గురించి తీసికోవాలసిన జాగ్రత్తలు పరిష్కార మార్గాల వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాలలో జాతీయ స్థాయిలో జిమ్నాస్టిక్స్‌లో జాతీయ స్థాయిలో పతకం సాధించిన హారికకు పతకం అందించారు. ఈకార్యక్రమానికి రోటరీ క్లబ్ తరుపున బి మధు, రిటైర్డ్ వినయ్ గాంధీ, బి మిస్‌మిల్లా పాల్గొన్నారు. మౌలానా అబుల్‌కలాం ఆజాన్ ట్రస్ట్ చైర్మన్ డా.ఖాజారహమతుల్లా, వైస్ చైర్మన్ కె ఎం చిస్టీ, చైల్డ్ డెవెల్మెంట్ అధికారిమౌలానా అబుల్‌కలాం ఆజాద్ టస్టీ డా.షేక్ కె బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలోమి, పిఈటి ఎన్ఎస్ రామకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలోకి 64పంచాయితీలు

7వ పేజీ తరువాయి..

విస్తరిస్తున్నామన్నారు. జీవీఎంసీ చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాల పట్టణీకరణ అత్యావశ్యకమని అభిప్రాయపడ్డారు విలీనం తర్వాత భూముల విలువలు కూడా పెరుగుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లను ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంతాలను ఆయా కార్పొరేషన్లలో విలీనం చేయాలన్నది ప్రభుత్వ విధాన నిర్ణయమని ఇది ఒక్క జీవీఎంసీకి పరిమితం కాదని వివరించారు. ఈప్రక్రియ సామరస్యంగా పూర్తి కావాలన్నది తన అభిమతమని అందుకే స్థానిక నాయకుల అభిప్రాయాలు తీసికున్న తర్వాతే ప్రభుత్వం తరపున అధికారిక నిర్ణయం వెలువరించాలని మున్సిపల్ మంత్రి పి నారాయణకు సూచించానని చెప్పారు. భీమిలి రూరల్ ఆనందపురం పద్మనాభం మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులతో విడివిడిగా సమావేశమై అభిప్రాయాలను తెలుసుకున్నారు జీవీఎంసీలో విలీనానికి వీరంతా సూత్రప్రాయంగా అంగీకరించారు. అయితే జీవీఎంసీ లో విలీనమైతే ఎన్ఆర్‌జిఎస్ పథకం వర్తించదని, దాని వల్ల పనులు చేసుకుని బ్రతికే వాళ్లు ఆర్థికంగా ఇబ్బంది పడతారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు విలీన ప్రతిపాదనతో ఆనందపురంలోని 26పంచాయితీలు పద్మనాభంలోని 22పంచాయితీలుభీమిలిరూరల్ లోని 16పంచాయితీలు జీవీఎంసీలో భాగం కానున్నాయి. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు కె రామానాయుడు శాఖారి శ్రీనివాస్, గాదు వెంకటప్పడు, డిఎ ఎన్ రాజు గంటా నూకరాజు, దాము , గోపిరాజు, నాగు, శ్రీనివాస్ బిఆర్‌బి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నగర వాయు కాలుష్యంపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

విశాఖ నగరంలో గాలి నాణ్యత మెరుగు పరచడానికి నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ సంబంధించిన వర్క్‌ల కోసం జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి విభాగం ఏపీఈపీ డీసీఎల్, ఆర్టిఒ ఏపీఈపీడీసీఎల్, ట్రాఫిక్ పోలీస్, అగ్రికల్చరల్, విశాఖ సిటిజన్ ఫోరంతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో గాలి నాణ్యతను మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనిలో భాగంగా నగరంలోని జంక్షన్ల విస్తరణ మెరుగుదల పనులు,రౌండాబౌటస్ వంటివి నగరంలో ప్రధాన జంక్షన్ల వద్ద ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు తెలిపారు. ఇందులో భాగంగా నగరంలో పచ్చదనాన్ని 50శాతానికి పెంచేలా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా నగరంలో గాలి నాణ్యత మెరుగుదలకు మెకానికల్ స్వీపింగ్ యంత్రాల ద్వారా 250కెఎం రోడ్లను శుభ్రం చేస్తున్నామన్నారు. వ్యర్థాలను తరలించాలని సూచించారు. రోడ్ల మీద దూళిని తగ్గించడానికి 40ఫీట్ల పైన ఉన్న రోడ్లు అన్నీ ఎండ్ టూ ఎండ్‌రోడ్లుగా చేస్తామని ఆయన తెలిపారు. పరిశ్రమల ఉద్గారాలు నియంత్రణలో ఉండేలా ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఆయన తెలిపారు. నగరంలోని ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలను గుర్తించి ఓవర్ బ్రిడ్జిలు, రౌండబౌట్స్ కటడానికి ట్రాఫిక్ పోలీసులు, నేషనల్ హైవే విభాగం వాళ్లకి జీవీఎంసీ ద్వారా సహకారం అందిస్తాం అని తెలిపారు. అనంతరం ఏపీఈపీడీసీఎల్ అధికారులు నగరంలో విద్యుత్ చార్జింగ్ స్టేషన్‌ను, విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంపొందించే చర్యలు తీసుకుంటామని కమీషనర్ కు తెలిపారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియం త్రణ మండలి విభాగం ఏపీఈపీడీసీఎల్ ఆర్టిఒ, ఏపీ ఎస్ఆర్టి సిట్రాఫిక్ పోలీస్, అగ్రికల్చరల్, విశాఖ సిటిజన్ ఫోరం, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయక చర్యల్లో టీడీపీ శ్రేణులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

వరద బాధితుల సహాయక చర్యల్లో టిడిపీ శ్రేణులు పాల్గొన్నారని ఈనేపధ్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ అన్నారు. మంత్రి నారా లోకేష్ సూచనతో జిల్లాల నుంచి 1200మంది కార్యకర్తలు పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ ఎన్ డీ ఆర్ ఎఫ్ ఎస్ డీ ఆర్ ఎఫ్ లతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చోట్లకు టీడీపీ బృందాలు మోహరించారు. 8బృందాలుగా 24గంటలు విధులో టీడీపీ శ్రేణులు పనిచేస్తున్నారు.చిట్టచివరి బాధితుడికి సహాయం అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. చిన్నపిల్లలు వృద్ధులను ప్రత్యేకంగా సహాయ శిబిరాలకు తరలించడంలో నిమగ్నమై ఉన్నారని పల్లా శ్రీనివాస్ వివరించారు.

## నాలుగు నుంచి 8వరకు ఆమెజాన్ డాట్ ఇన్ హోమ్ షాపింగ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

అమెజాన్ డాట్ ఇన్‌లో హోం షాపింగ్ నాలుగో తేదీన ప్రారంభమవుతుందని 8వరకు కొనసాగుతుందని సంస్థ ప్రతినిధి చెప్పారు. విస్తృత శ్రేణి ఉత్పత్తులపై అనగా డాష్ బోరోసిల్ ఫిలిప్స్ క్యాబో,స్కాచ్‌బైట్ స్ట్రాస్, ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్స్ నుంచి హోమ్ కిచెన్ అవుట్ డోర్స్ వంటి వాటిపై ఉత్తేజభరితమైన డీల్స్ ఉంటా యి అదనంగా కస్టమర్స్ కనీసం 40శాతం తగ్గింపును రూ.1500కనీస కొనుగోలు పై అదనంగా రూ.300 క్యాష్ బాక్‌ను పొందుతారన్నారు. సెల్లర్స్ నుంచి గొప్ప డీల్స్‌తో అమెజాన్ డాట్ ఇన్ పై కొన్ని ప్రసిద్ధి చెందిన హోమ్ కిచెన్, అవుట్‌డోర్ ఉత్పత్తులు ఉన్నాయి అన్నారు. ఉపకరణాలపై గొప్ప ఆఫర్లు పొందవచ్చని అమెజాన్ డాట్ ఇన్‌లో అవుట్ డోర్ ఉత్పత్తులపై భారీగా ఆదా చేయడం వీలవుతుందన్నారు.

## అందుబాటులోకి టాటా మోటర్స్ తన మిడ్ ఎస్యూవీ కర్వ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

భారతదేశపు ప్రముఖ ఆటోమోటివ్ తయారీదారు టాటా మోటార్స్ టాటా కర్ వ్ఎస్యూవి కూపే ప్రారంభ పరిచయ ధరను రూ9.99లక్షల వద్ద ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. టాటా మోటార్స్ కర్వ్ నుఇ మూడు ఇంజన్ ఎంపికలలో విడుదల చేసింది. ఇవన్నీ అదునాతన డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తాయనీ ఇది కంపెనీకి ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్ విభాగ ఎండీ శైలేష్ చంద్ర చెప్పారు. ఐసీఈ ప్రత్యామ్నాయాలతో వేగంగా అభివృద్ధి చెందుతున్న మిడ్ ఎస్ యూవీ సెక్టార్ లోకి ఇన్వెంటివ్ డిస్ట్రిప్టివ్ బాడీ రూపంలోకి ప్రవేశించిందన్నారు. శక్తివంతమైన కొత్త హైపెరియన్ గ్యాసోలిన్ డైరెక్ట్ ఇంజెక్షన్ ఇంజన్ 1.2లీ పెట్రోల్ ఇంజన్ కొత్త 1.5 లీ డీజిల్ ఇంజన్‌తో సెగ్మెంట్‌లో మొదటి డ్యూల్ క్లచ్ ట్రాన్స్‌మిషన్‌తో కస్టమర్‌లకు వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ఎంపికలను కంపెనీ అందిస్తోందని తెలిపారు. ఆరు ప్రత్యేక రంగులు టాటా కర్వ్‌లో అందుబాటులో ఉన్నాయనీ చెప్పారు.

## విజయవాడలో విద్యుత్ పునరుద్ధరణ చర్యల్లో..

7వ పేజీ తరువాయి..

ఉద్యోగులు చీఫ్ ఇంజనీర్ నుంచి అసిస్టెంట్ ఇంజనీర్ వరకు కూలీలు 64బృందాలుగా ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రతిపదికన చేపట్టారు. ఏపీఈపీడీసీఎల్‌కు సహకరించేందుకు సోమవారం విజయవాడ వెళ్లిన సీఎండీ పృథ్వీతేజ్ ముందుగా తూళ్లూరు తదితర ప్రాంతాల్లోని సిబ్బందితో సమీక్షలు సర్వేలు నిర్వహించి హరిశ్చంద్రపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని పరిశీలించి నాటు పడవల సాయంతో అక్కడికక్కడే సరఫరా పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. తెనాలి డివిజన్‌లోని కొల్లూరు సెక్షన్‌లో రాత్రిపూట పర్యటించి వరదల కారణంగా ఏపురులంక, జువ్వలపాలెం, సబ్‌స్టేషన్ల పరిధిలోని ముందపునకు గురైనప్రాంతాలను గుర్తించి విద్యుత్ సరఫరాను పురుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. కబేలా కెకె నగర్ లలిత నగర్, సితార ఊర్మిళ నగర్, ఇబ్రహీంపట్నం, నందిగామ, రామలిం గేశ్వరనగర్, స్క్రూవంతెన పుట్టా రోడ్డు, రామాలయం హెడ్ వర్క్స్ లోటస్, భట్టిప్రోలు, కాలానగర్, గొల్లపూడి దత్తరోడ్డు రాయనపాడు, సూర్యపాలెం, విద్యాధరపురం, ఎపురు లంక సుగ్గున లంక, తెనాలి, తోటవల్లూరు ఉయ్యూరు, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. సంబంధిత పనులను సీఎండి పరుయవేక్షిస్తూ ఉద్యోగులకు సిబ్బందికి తగిన విధంగా మార్గదర్శకాలు ఇస్తున్నారు. యుద్ధప్రాతిపదిక పనులు జరిగేలా సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## మొదటి ఇంటిలిజెంట్ సీయూవీ ఎంజి విండ్సర్ విడుదల

ఆరిలోవ, ఆగస్టు 3, ప్రభాతవార్త

జేఎస్ డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా నుంచి సరికొత్త ఎంజి విండ్సర్ భారతదేశపు మొదటి ఇంటలిజెంట్ క్రాస్ ఓవర్ యుటిలిటీ వెహికల్ యొక్క ఎర్గోనొమిక్ డిజైన్ వీడియో ద్వారా ఈ రోజు విడుదల చేసింది. ఈ సందర్భంగా ఈ సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ ఈ వాహనాన్ని సెప్టెంబర్ 11న దేశవ్యాప్తంగా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ అత్యంత అధునాతన డిజైన్ గొప్ప కాపనిరతంతో నిరంతరంగా అధునిక ఏరో డైనమిక్స్‌తో సమీకృతం చెందుతుందన్నారు. డ్రైవింగ్ అనుభవాన్ని సౌకర్యం ఉత్తమదనం యొక్క మరొక స్థాయికి తీసుకువెళ్తుందన్నారు. ఏరోడైనమిక్స్‌కు ఇచ్చిన ప్రాధాన్యత ఇంటెలిజెంట్ సీయూవీ యొక్క సామర్ధ్యాన్ని మెరుగుపరుచడానికే తోడ్పడటమే కాకుండా ఈ వాహనంలో ప్రయాణించే అందరికీ ఒక ఉత్తమమైన ప్రయాణం కేటాయిస్తుందన్నారు. ప్రత్యేకమైన ఈవీ ఫ్లాట్ ఫాంపై రూపొందించబడిన, ఎంజి విండ్సర్ పొడవైన వీల్ బేస్‌తో , కావల్సినంత కేబిన్ స్థలాన్ని, విలాసవైన ఇంటీరియర్స్‌తో పాటు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఫీచర్లు ఎన్నో అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు.

## భారతీయ వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లు

ఆరిలోవ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

అంతర్జాతీయ కార్ల తయారీ సంస్థ స్కోడా ఆటో ఇండియా భారతదేశంలో సరికొత్త స్లావియా మాంటే కార్లో ఎడిషన్‌ను విడుదల చేసింది. స్పోర్ట్ థీమ్ మరింత ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నంలో భాగంగా కుషాక్, స్లావియా లైనప్‌లో సరికొత్త స్పోర్ట్‌లైన్ శ్రేణిని కూడా పరిచయం చేసింది. ఈ కార్ల కోసం అద్భుతమైన ఆఫర్ల్‌ని ప్రకటించింది. అన్నింటికి మించి భారతీయ వినియోగదారుల కోసం మరిన్ని ఆప్షన్స్‌ని పెంచింది. ఈ సందర్భంగా స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెటర్ జనెబా మాట్లాడుతూ మాంటే కార్లో బ్రాండ్ వినియోగదారులతో బలమైన అనుబంధాన్ని కలిగి ఉందని, ఐది క్రీడా స్ఫూర్తిని, విజయాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఇది భారతదేశంలో స్కోడా బ్రాండ్‌ను మరింతగా అభివృద్ధి చేయాలనే వ్యూహంలో భాగమని తెలిపారు. ఈ రెండు కార్ల ద్వారా కస్టమర్‌లకు ఎక్కువ వచ్చే, విలువను అందిస్తోందన్నారు.

## వార్త VAARTHA CLASSIFIEDS

### CHANGE OF NAME

★ I, AITHI CHINNA RAO S/O AYITHI APPALA NAIDU R/O 3-84, AYITHIVANIPALEM, NUNAPARTHI, ATCHUTAPURAM, ANAKAPALLI, changing my name from AITHI CHINNA RAO to AYITHI CHINNA RAO S/O AYITHI APPALANAIDU henceforth being called as AYITHI CHINNA RAO for all purposes. (Ro.No.22263)

★ I, PUCHA LINGARAJ S/O PUCHA KESHAB RAO, R/O PALURU, MAIN ROAD, MANTRIDI, GOLANTHARA, GANJAM, ORISSA, changing my name from PUCHA LINGA RAJ to PUCHA LINGA RAJU S/O PUCHA KESHAB RAO henceforth being called as PUCHA LINGA RAJU for all purposes. (Ro.No.22284)

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఫార్మాసిటీ బ్రాంచ్ - 21123, లంకెలపాలెం, అనకాపల్లి జిల్లా - 531019. ఇ-మెయిల్ : sbi.21123@sbi.co.in

### అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, తేది: 19-08-2024

1) **ఋణగ్రహీత'ల చిరునామా: 1. శ్రీ సూతపల్లి వెంకట సత్య సాయి,** తండ్రి: ఎస్. పాండురంగ మూర్తి, డి.నెం. టిఎఫ్-1, బృందావన్ అపార్ట్‌మెంట్, ప్లాట్ నెం.108, పురుషోత్తపురం కాలనీ, విశాఖపట్నం జిల్లా - 530051. **వేరొక చిరునామా : శ్రీ సూతపల్లి వెంకట సత్య సాయి,** తండ్రి : ఎస్. పాండురంగ మూర్తి, డి.నెం.4-96-37/1/14, వెర్టెక్స్ రెసిడెన్సీ, 3వ ఫ్లోర్, గోపాలకృష్ణ నగర్, చినముషిడివాడ గ్రామం, పెందుర్తి, విశాఖపట్నం జిల్లా - 531173. **2. శ్రీమతి సూతపల్లి శ్రీలక్ష్మి,** భర్త : సూతపల్లి వెంకట సత్య సాయి, డి.నెం. టిఎఫ్-1, బృందావన్ అపార్ట్‌మెంట్, ప్లాట్ నెం.108, పురుషోత్తపురం కాలనీ, విశాఖపట్నం జిల్లా - 530051. **వేరొక చిరునామా : శ్రీమతి సూతపల్లి శ్రీలక్ష్మి,** భర్త : సూతపల్లి వెంకట సత్య సాయి, డి.నెం.4-96-37/1/14, వెర్టెక్స్ రెసిడెన్సీ, 3వ ఫ్లోర్, గోపాలకృష్ణ నగర్, చినముషిడివాడ గ్రామం, పెందుర్తి, విశాఖపట్నం జిల్లా - 531173.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.24-10-2023న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.24-10-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.34,42,344/-**(అక్షరాల ముప్పై నాలుగు లక్షల నలభై రెండు వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.25.10.2023** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.10.01.2024న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.13-01-2024న (ప్రజాశక్తి : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు)** మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.24-10-2023న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీ సూతపల్లి వెంకట సత్యసాయి, తండ్రి : ఎస్. పాండురంగ మూర్తి మరియు శ్రీమతి సూతపల్లి శ్రీలక్ష్మి, భర్త : సూతపల్లి వెంకట సత్యసాయి గార్లు తనఖా పెట్టిన స్థిరాస్తి :** విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్-డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం పరిధిలో, చినముషిడివాడ గ్రామం, సర్వే నెం.177/1 లోని 416.1/2 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 23.13 చ॥గ॥లు లేదా 19.339 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "వెర్టెక్స్ రెసిడెన్సీ" 3వ అంతస్తు నందు 900 చ॥అ॥లతో, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం.1164252289 002243, మున్సిపల్ అసెట్ నెం.100006/66659, డోర్ నెం.4-96/37/1/14తో గల ఫ్లాట్ నెం.2 ఆస్తి తేది. 02.09.2020 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.4376/2020 ప్రకారం శ్రీ సూతపల్లి వెంకట సత్య సాయి, తండ్రి : ఎస్. పాండురంగ మూర్తి మరియు శ్రీమతి సూతపల్లి శ్రీలక్ష్మి, భర్త : సూతపల్లి వెంకట సత్యసాయి గార్ల పేరున కలదు. **స్థలం హద్దులు : తూర్పు** : ఎస్. కృష్ణ చిరంజీవరావు మరియు ఇతరులకు చెందిన స్థలం, **దక్షిణం** : దొడ్డి రత్న కుమారి మరియు ఇతరులకు చెందిన స్థలం, **పడమర** : 30 అ॥ల రోడ్డు, **ఉత్తరం** : పైలా సన్యాసమ్మ గారికి చెందిన స్థలం. **3వ అంతస్తునందు గల రెసిడెన్షియల్ యూనిట్ ఫ్లాట్ నెం.2నకు హద్దులు : తూర్పు** : మెట్లు తరువాత ఫ్లాట్ నెం.3, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : వరండా ఆ తరువాత ఫ్లాట్ నెం.1.

2) **ఋణగ్రహీత'ల చిరునామా: 1. వేగి హైమావతి దేవి,** తండ్రి : శ్రీ వేగి రాజు, డి.నెం.6-47-16, శ్రీనివాస్ నగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530026. **వేరొక చిరునామా : వేగి హైమావతి దేవి,** తండ్రి : శ్రీ వేగి రాజు, 2వ అంతస్తులోని ఎఫ్.నెం.216, వైభవ గ్రాండ్, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, లంకెలపాలెం, విశాఖపట్నం - 531019. **2. శ్రీ వేగి వి.ఎల్.ఎస్. సంతోష్ కుమార్,** తండ్రి : శ్రీ వేగి రాజు, డి.నెం.6-47-16, శ్రీనివాస్ నగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530026. **వేరొక చిరునామా : శ్రీ వేగి వి.ఎల్.ఎస్. సంతోష్ కుమార్,** తండ్రి : శ్రీ వేగి రాజు, 2వ అంతస్తులోని ఎఫ్.నెం.216, వైభవ గ్రాండ్, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, లంకెలపాలెం, విశాఖపట్నం - 531019.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 02-04-2024న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.02-04-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.27,25,105/-**(అక్షరాల ఇరవై ఏడు లక్షల ఇరవై ఐదు వేల నూట ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.03.04.2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.10.06.2024న** లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 15-06-2024న (వార్త : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు)** మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.02-04-2024న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**వేగి హైమావతి దేవి, తండ్రి : శ్రీ వేగి రాజు మరియు శ్రీ వేగి వివిఎల్ఎస్ సంతోష్ కుమార్, తండ్రి : శ్రీ వేగి రాజు గార్లు తనఖా పెట్టిన స్థిరాస్తి :** గ్రేటర్ విశాఖపట్నం పరిధిలో, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్, అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, లంకెలపాలెం, సర్వే నెం.116 పార్ట్‌లోని ఎ.0.98 సెంట్లు లేదా 4743.2 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలో "వైభవ గ్రాండ్" రెండవ అంతస్తు నందు 915 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో గల అసంపూరిత ఫ్లాట్ నెం.216 ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2578/2019, తేది.31.07.2019 ప్రకారం వేగి హైమావతి దేవి, తండ్రి : శ్రీ వేగి రాజు మరియు శ్రీ వేగి వివిఎల్ఎస్ సంతోష్ కుమార్, తండ్రి : శ్రీ వేగి రాజు గార్ల పేరున కలదు. **స్థలం హద్దులు: తూర్పు** : ఆర్.కె. మరియు రౌతు సన్యాసిరావు గార్లకు చెందిన భూమి, **దక్షిణం:** రోడ్డు, **పడమర** : ఆర్.కె. గారికి చెందిన భూమి, **ఉత్తరం** : సర్వసిద్ధి రామ జోగారావు గారికి చెందిన భూమి. **రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.216 నకు హద్దులు: తూర్పు** : కారిడార్, **దక్షిణం** : సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, **పడమర:** సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్.

తేది: 03-09-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# తాతకు తగ్గ మనవడు..



వరద బాధితులకు గీతం విద్యా సంస్థల చేయూత -50 వేల మందికి భోజనం, తాగునీరు సరఫరా - మానవత్వం చాటుకున్న ఎంపీ శ్రీభరత్





6లో

# జీవీఎంసీలోకి 64 పంచాయితీలు



ప్రస్తుత పన్నులే మరో పదేళ్లు ఉండేలా ప్రతిపాదన -భోగాపురం ఎయిర్ పోర్టుతో శరవేగంగా అభివృద్ధి -గ్రామీణ ప్రాంత ముఖ్యనేతలతో భీమిలి ఎమ్మెల్యే గంటా

భీమిలి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

నగరాన్ని ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంతాలు జీవీఎంసీలో విలీనం కావడం వల్ల తర్వారి తగతిన అభివృద్ధి చెందడానికి అవకాశముంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ప్రస్తుత మున్న పన్నులే పదేళ్ల పాటు కొనసాగించేలా చూడాలని ప్రతిపాదిస్తామని ఆయన పేర్కొన్నారు. జీవీఎంసీలో భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాల విలీన ప్రతిపాదనపై భీమిలి లోని క్యాంప్ కార్యాలయంలో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులతో గంటా మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతాలన్ని శరవేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అందులో భాగంగానే భీమిలిలోని మూడు ప్రధాన రోడ్లను కూడా మిగతా 6లో

## విజయవాడలో విద్యుత్ పునరుద్ధరణ చర్యల్లో

# ఈపీడీసీఎల్ ఉద్యోగులు

## సీఎండి పృథ్వీతేజ్ సారథ్యంలో ఉద్యోగులు, సిబ్బంది



విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

భారీ వర్షాలు వరదల ప్రభావంతో ముంపునకు గురైన ఏపీ విజయవాడ పరిసర జిల్లాలైన కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, జిల్లాల పరిధిలో అస్తవ్యస్థమైన విద్యుత్తు వ్యవస్థను పునరుద్ధరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇంధన శాఖ కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశాల మేరకు ఏపీఈపీడీసీఎల్ సిఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి తన సిబ్బందితో పాటు విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సామాగ్రితో సోమవారం ఉదయం విజయవాడ చేరుకున్నారు. ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వ్యవస్థను చక్కదిద్దేందుకు ఈపీడీసీఎల్ నుంచి తనతో పాటు తరలివచ్చిన 600మంది మిగతా 6లో

# నేడు జన్మదిన వేడుకలు జరుపుకోవడం లేదు..

## ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

కృష్ణా నది వరదల విపత్తు నేపథ్యంలో బుధవారం నా జన్మదిన వేడుకలు జరుపుకోవడం లేదని ఎపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలి పారు. ఈ మేరకు మంగళవారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు కృష్ణా నది వరదల కారణంగా ఎన్టీ ఆర్,కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అపారనష్టం జరిగిం దన్నారు. దీంతో యావత్తాంధ్రప్రదేశ్ తీవ్ర విషాదంలో కూరుకుపోయింద న్నారు. ఇటువంటి దు:ఖ సమయంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం సబబుకాదని అందుకే రేపటి వేడుకలకు దూరంగా ఉంటు న్నానని స్పీకర్ తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి అభిమానులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తనను కలవద్దు అనికోరారు. తీవ్ర దు:ఖంలో ఉన్న వరద బాధితులకు సాయం చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆప్రకటనలో కోరారు.

# సేవా భావమే ప్రజాప్రతినిధుల లక్ష్యం కావాలి

## యంగ్ ఇండియన్స్ పార్లమెంట్‌లో విశాఖ ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి ఎందులోను ఉండదని సేవా భావమే చట్ట సభలకు ఎన్నికయ్యే ప్రజాప్రతినిధుల లక్ష్యంగా ఉండాలని విశాఖ ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. భారత పరిశ్రమల సమాఖ్య అనుబంధ యువజన విభాగం యంగ్ ఇండియన్స్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళ వారం యంగ్ ఇండియన్స్ పార్లమెంట్ ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశ ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే యువత చట్ట సభల ముఖ్యంగా పార్లమెంట్ పనిచేసే విధి, విధానాలు సభ్యులుగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే సమయంలో సహితం జాగరూకతతో వ్యవహరించాలన్నారు. దేశం అర్థవంతమైన అభివృద్ధి వైపు ప్రయాణించాలంటే సరైన ఆలోచన విధానం గల ప్రజలు వారు ఎన్నుకునే ప్రజాప్రతినిధుల ద్వారా మాత్రమే సాధ్యపడు తోందన్నారు. యువత నిరంతర విద్యార్థిగా కొత్త అంశాలను నేర్చుకునే వారిగా ఉండాలని మంచి సహచరులు ఉంటే ఆలోచన లు సరైన మార్గంలో ఉంటాయన్నారు. రోల్‌మోడల్‌గా ఉండాలనుకునే మిగతా 6లో




## సింహాద్రినాథునికి

# రికార్డు స్థాయిలో ఆదాయం



సింహాద్రినాథునికి రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. రూ.2 కోట్ల 42లక్షల 40 వేల ఆదాయం, 143 గ్రా. బంగారం, భారీగా వెండి, పలు దేశాల కరెన్సీలో కానుకలు వచ్చాయి. (సింహాచలం - ప్రభాతవార్త)

# పోర్టు అధారిటీ ఆధ్వర్యంలో పర్యాటక నిర్వాహకులు, ట్రావెల్ సంస్థలతో సమావేశం



6లో

## నగర వాయు కాలుష్యంపై

# జీవీఎంసీ కమిషనర్ సమీక్ష



6లో

# వరద బాధితుల సహాయక చర్యల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా







లోకేష్ సూచనతో అన్ని జిల్లాల నుంచి 1200 మంది కార్యకర్తలు -8 బృందాలుగా 24గంటలు విధుల్లో టీడీపీ శ్రేణులు

6లో

## మట్టి గణపతి ప్రతిమలనే పూజిద్దాం

### జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్

(విశాఖపట్నం – ప్రభాత వార్త) :



విశాఖ నగర పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా నగర ప్రజలు వినాయక చతుర్థికి మట్టి గణపతినే పూజించాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారితో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతినే పూజించాలనే కార్యక్రమంపై నివాసిత సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఆర్పీలు, ఎస్.హెచ్.జి గ్రూపు సభ్యులతో అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్, నగర మేయర్ ముందుగా నగర ప్రజలకు ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతిని గౌరవించకపోవడం వలన మనం అనేక విపత్తులు చూస్తున్నామని, కాలుష్యంలో మన నగరం అగ్రస్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత నగరవాసులపై వుందని, అందుకు నివాసిత సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఆర్పీలు, ఎస్.హెచ్.జి గ్రూప్ సభ్యులు, నగర ప్రజలు మట్టి గణపతినే పూజించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు ఎస్.ఎస్.వర్మ, డి.వి రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ యు.సి.డి ఫణి రామ్, ఎస్.ఆర్.యు కో–ఆర్డినేటర్ శ్రీనివాస రాజమణి, నివాసిత సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రిసోర్స్ పర్సన్స్, మహిళా సంఘ గ్రూపు సభ్యులు, జీవీఎంసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కె.జి.బి.వి విద్యార్థినులకు వైద్యపరీక్షలు

నక్కపల్లి, ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ , సమగ్రశిక్షా అధికారుల ఆదేశాలమేరకు స్థానిక కె.జి.బి.వి.పాఠశాలలో విద్యార్థినులకు గొడిచర్ల వైద్య సిబ్బంది డా.సుకన్య ,ప్రముఖ గైనకాలజిస్టు డా.జయలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న భవనాల వద్ద పిల్లలు సంచరించుకుండా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులే బాధ్యత వహించాలన్నారు . కార్యక్రమంలో స్పెషలాఫీసర్ సలీమా, ఆషా సిబ్బందిశిరీష, లక్ష్మి, భూలక్ష్మి పాఠశాల ఏ.ఎన్.ఎమ్.స్వర్ణలత , తదితరులు పాల్గొన్నారు.

## జాముగూడ హెచ్ఎం సస్పెన్షన్

డుంబ్రిగుడ రూరల్, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త :

జాముగుడ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో శుక్రవారం సాయంత్రం 61 మంది విద్యార్థులు అవస్థతకు గురైన వాంతులు విరచనాలతో అరకులో ఏరియా ఆసుపత్రికి చికిత్స పొందుతున్న విషయం అందరికీ తెలిసిందే ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి మెరుగైన వైద్యం అందించారు. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాతను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులను పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్ సస్పెన్షన్ చేశారు. సంబంధిత హెచ్ఎం సుజాతకు సస్పెన్షన్ ఉత్తర్వులను అందించినట్లు ఏ టి డబ్ల్యూ ఓ మల్లికార్జునరావు మంగళవారం తెలిపారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన

డుంబ్రిగుడ రూరల్, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త :



ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో కిల్లోగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం మీకు తెలుసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లింకు వర్కర్ స్కీం సిఎల్ డబ్ల్యూ కె. సర్వేయే మాట్లాడుతూ హెచ్ఐవి , లైంగికంగా సంక్రమించే వ్యాధుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఒకరు అవగాహన కల్పించుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జానకమ్మ, ఏఎన్ఎం, ఆస కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కవలలకు జన్మనిచ్చిస్వర్గస్తులైన తల్లి

### తల్లిపాలకు దూరమైన పిల్లలకు రెండేళ్లపాటు పాల డబ్బాల పంపిణీ

డుంబ్రిగుడ, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త :



తల్లికు తల్లిపాలకు దూరమైన కవల పిల్లలకు రెండేళ్ళ పాటు ఉచితంగా పాల డబ్బాలు ఇవ్వడానికి యూనిటీ ఫర్ చారిటీ ట్రస్టు దత్తత తీసుకున్నారు. నవ మాసాలు మోసి వారి ఆలనా పాలన చూద్దామనుకున్నా తల్లి జన్మ నిచ్చిన అనంతరం మరణించగా అభం శుభం తెలియని ఆ పసికందులు తల్లి పాలకు దూరమైయ్యారు. నెల వయస్సు కవలకు ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీల్లో సురేంద్ర,యూనిటి ఫర్ చారిటీ ట్రస్టు సభ్యులు నీలిజోష్ పిన్ చేతుల మీదుగా ఉచితంగా పాల డబ్బలు పంపిణీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం కండ్రుమ్ పంచాయతీ గోన్నూడ గ్రామానికి చెందిన ఆదివాసీ బాలింత వంతల సోయిత (35)నెల క్రితం ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చి మరణించింది.నెల వయస్సు చెందిన కవల పిల్లలకు నెల నెల పాల డబ్బాలు కొనుగోళ్లు చేసి పెట్టడం తీవ్ర ఇబ్బందులు పడుతున్న కుటుంబ కష్టాన్ని తెలుసుకుని రెండేళ్లు పాటు ఇద్దరి కవల పిల్లలకు ఉచితంగా పాల డబ్బాలు నెలనెల పంపిణీ చేయుటకు ముందుకు వచ్చిన యూనిటీ ఫర్ చారిటీ ట్రస్టు వారికి ధన్య వాదాలు తెలిపారు ఆదివాసీ ప్రాంతంలో అనేక మంది తల్లికి దూరమైన చిన్నారులు ఉన్నారని వారందరికీ ట్రస్టు సభ్యులు మరింత సేవచెయ్యాలని ఇప్పటికే ఏజెన్సీలో అనేక మందికి సేవ సేస్తున్నందుకు ధన్య వాదములు తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం డుంబ్రిగూడ మండల కార్యదర్శి టీ.సూర్యనారాయణ మండల నాయకులు కె.రాంచందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు సహకారం

మాకవరపాలెం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :



శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామ నాయుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మాకవరపాలెం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన దామోదర్ నాయుడును మండల టిడిపి నాయకులు సత్కరించారు. మాకవరపాలెం మండలం ప్రజలు శాంతికాములని మీ సారథ్యంలో మరింతగా శాంతి భద్రతలు కాపాడాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వెంకటరమణ కేతిరెడ్డి చిరంజీవి లాల రాము ఆర్. వెంకటేశ్వరరావు( జమిందార్ ) సిద్ధపత్తుల శ్రీను దుబాసి వెంకటగిరి అడిగర్ల శ్రీనివాసరావు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆర్ రమణమ్మ సర్లే గౌరీ శంకర్రావు ఈశ్వరరావు పలువురు టిడిపి నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించండి వాహనదారులకు ఎస్ఐ సూచన

నక్కపల్లి, ప్రభాతవార్త :

ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అవకాశం ఉంటదని ఎస్సై సన్నీ బాబు సూచించారు. జాతీయ రహదారిపై ప్రయాణం చేస్తున్న వాహనదారులకు సోమవారం సాయంత్రం ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. రోడ్డు దాటేటప్పుడు గానీ వేగవంతమైన ప్రయాణం గాని పూర్తిస్థాయిలో ఆలోచించే చేయాలని తప్ప ఇష్టానుసారంగా నిబంధనలు దాటి వ్యవహరించవద్దని ప్రాణం చాలా విలువైనదని ఆ విలువను బట్టి కాపాడుకోవాలని అన్నారు.

## రంపచోడవరం సబ్ కలెక్టర్ బాధ్యతల స్వీకరణ

రంపచోడవరం, సెప్టెంబర్ 3 :



రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయ చాంబర్లో నూతన సబ్ కలెక్టర్ గా కల్పశ్రీ వేదమంత్రాలతో మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమెను పరిపాలన అధికారి, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి, తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దారులు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కె. దేవేంద్రుడు,సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి యం. సావిత్రి,తాసిల్దారులు సిహెచ్. శ్రీనివాసరావు, సత్యనారాయణ, కె. సుబ్బారావు, బి. రాజు, రామకృష్ణ, డిప్యూటీ తాసిల్దారులు బాలాజీ, శ్రీధర్, శివ,డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ బాబురావు తదితరులు నూతన సబ్ కలెక్టర్ వారిని స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అదేవిధంగా పురోహితులు ఎ. వెంకటేశ్వరరావు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు , తదితరులు పాల్గొన్నారు.

## సత్య కళాశాలలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

మాధవధార, ప్రభాతవార్త :




సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ సి సి,ఎన్ ఎస్ ఎస్ విభాగాల ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా పర్యావరణ హిత మట్టి, పంచగవ్య గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజలకు పర్యావరణ పరిరక్షణ మన భాధ్యత అందుకే మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని అవగాహన కల్పించడానికి విద్యార్థులు 500 మట్టి గణపతి విగ్రహాల ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మట్టి గణపతి విగ్రహాలను వినాయక చవితి రోజు పూజించాలని పిలుపునిస్తూ అందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మాట్లాడుతూ అందరూ పర్యావరణాన్ని, జల చరాలను కాపాడటం తమ సామాజిక బాధ్యత గా భావించి మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం అన్నారు. కళాశాల ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి, ఎన్ సి సి ఆఫీసర్ శ్రీ బి సూరపు నాయుడు, అధ్యాపకులు , ఎన్ సి సి కేడేట్స్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహారం అందించాలి

### అధికారులకు ఆదేశించిన అరకు ఎమ్మెల్యే రేగం మత్య లింగం

డుంబ్రిగుడ రూరల్, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త :



డుంబ్రిగుడ మండలంలోని పంచాయితీ అరకు పరిధిలో గల జాముగుడ బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు అధికారుల నిర్లక్ష్యం కారణంగా కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థినులు అరకు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పరామర్శించిన అరకువేలి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడుతూ వారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ వారికి అందిస్తున్న వైద్య సేవలను వైద్యులకు అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ సంఘటన జరిగిన రోజు నియోజకవర్గంలో అందుబాటులో లేకపోవటంతో ఫోన్ కాల్ ద్వారా జిల్లా కలెక్టర్,ఐటీడీఏ పి.ఓ, విద్య, వైద్య శాఖ అధికారులతో మాట్లాడి పిల్లలకు మెరుగైన చికిత్స అందించని, ఈ ఘటనకు కారణమైన వారికి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరడమైనదని అన్నారు. విశాఖపట్నం ఉమ్మడి జిల్లా ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అల్లూరి జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు పాడేరు మాజీ శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి డుంబ్రిగుడ మండల ఎంపీపీ, జెడ్పీటీసీలు బాక ఈశ్వరి, చట్టారి జానకమ్మ, అరకులోయ ఎంపీటీసీ సభ్యులు దూరియ ఆనంద్ గరం పూర్ణ , అరకు వైఎస్ఆర్సీపీ నాయకులు కమ్మిడి అశోక్,బాక సింహాచలం, చట్టారి కృష్ణారావు జన్నీ నరసింహ మూర్తి పంచాడి నరేష్ రామారావు పాల్గొన్నారు.

## ఇలా అయితే.. స్కూల్కి వెళ్లేదెలా..

రంపచోడవరం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :




రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి విద్యార్థులు బురద రోడ్డుపై నడచి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. రంపచోడవరం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు హైస్కూల్ కి ప్రధాన మార్గం ఇదే కావడం తో ప్రతి రోజు విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు వర్షం వచ్చినా ఇదే పరిస్థితి ఉంటుందని విద్యార్థులు స్కూలుకి బయలుదేరి జారిపడి బురదతో ఇంటికి తిరిగి వస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఐటీడీఏకు కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల రహదారిని ఎవరూ పట్టించుకోకపోవడం విద్యార్థులకు శాపంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సాంబమూర్తి సేవలు స్ఫూర్తిదాయకం

ఆనందపురం, సెప్టెంబర్3, ప్రభాతవార్త :



పదవీ విరమణ చేసిన ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య అధికారి సేవలు స్ఫూర్తి దాయకం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు అన్నారు. మంగళవారం జరిగిన సాంబమూర్తి పదవీ విరమణ సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు. వైద్య రంగంలో సీనియర్ల సేవలు ఈ సమయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు మార్గ నిర్దేశం అని ఆయన అన్నారు. సీనియర్ల పనితీరునూ గమనించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆయన సూచించారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమావతి మాట్లాడుతూ సాంబమూర్తి సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా సాంబ మూర్తి నీ ఘనం గా సన్మానించారు. జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సమత, డాక్టర్ అప్పారావు, డాక్టర్ జగదీష్ వైద్య అధికారులు డాక్టర్ ఎం. గంగు నాయుడు, డాక్టర్ షహానాజ్ సాధియా, డాక్టర్ స్వప్న, డాక్టర్ శోభారాణి, డాక్టర్ కల్యాణి , పారామెడికల్ ఉద్యోగులు, ఎం ఎల్ హెచ్ పీ లు, ఏ ఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెంగ్యూ మృతుల పట్ల కలెక్టర్ సీరియస్

### ఏడుగురు సిడిపిఓలకు షోకాజ్ నోటీసులు

పాడేరు,సెప్టెంబర్3,ప్రభాతవార్త:

: ఇటీవల డెంగ్యు తో ఇద్దరు మృతి చెందడం పట్ల జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సీరియస్ అయ్యారు. మంగళవారం కలెక్టరేట్ నుండి ఐటిడిఎ పిఒలు, జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, తహసిల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో డెంగ్యు, మలేరియా వ్యాధుల నివారణకు స0బందించి సమీక్షలో రాజవొమ్మంగి సి హెచ్ సి, పాడేరు జిజీహెచ్ ఫరిధిలో డెంగ్యు తో ఇద్దరు మృతి చెందినట్లు తెలుసుకున్న కలెక్టర్ వెంటనే సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ ను పాడేరు మృతి పై వారి కుటుంభ సభ్యులు, ఆసుపత్రి సిబ్బందితో విచారణ జరిపి నివేదిక అందజేయాలని దాని ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా రాజవొమ్మంగి మృతి పట్ల రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ను విచారణ జరిపి నివేదిక అందజేయాలని ఆదేశించారు. జేసి డా. ఎం జె అభిషేక్, రంపచోడవరం పిఒ కట్టా సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్మా విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

పాడేరు,సెప్టెంబర్3,ప్రభాతవార్త:



రాజ్మా విత్తనాలు ప్రతి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు పిలుపు నిచ్చారు. మంగళవారం పాడేరు రైతు భరోసా కేంద్రంలో రాజ్మా విత్తనాలు పంపిణీలో శాసన సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు పాల్గొన్నారు. రైతులకు రాజ్మా విత్తనాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బిఎస్ నందు,ఎంపీపీ సోనారి రత్నకుమారి, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషా రాణి,ఎంపీటీసీలు సల్ల చిట్టమ్మా, కుంతురు నరసింహ మూర్తి,వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్(ఎఫ్ఏ సీ)ఎల్.అర్.బి. పాత్రుడు, ఎ ఓ సూర్య కుమారి,ఎఇఓ సూర్యనారాయణ నాయుడు,ఎఇఓ సిహెచ్ పార్వతి,మాజీ ఎంపీపీ రమణ మూర్తి, సర్పంచులు ఎస్.రాంబాబు,వంతాల రాంబాబు, వనుగు భసవన్న దొర, గొల్లోరి నీలకంఠం, వంతల బొంజు బాబు, కోటిబాబు, సూర్యనారాయణ, రాజారావు,రామారావు, పాంగి రాజేష్, లకే రామ సత్యవతి, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నా భోజన పథకంలో బలవర్ధకమైన ఆహారం పంపిణీ

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

పాడేరు,సెప్టెంబర్3,ప్రభాతవార్త:



ప్రభుత్వ బడులలో మధ్యాహ్నం భోజన పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేసి పాఠశాల విద్యార్థులకు బలవర్ధకమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ పరిధిలో ఎం.ఇ.ఓలు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులులతో బౌతికంగాను, చింతూరు, రంపచోడవరం డివిజన పరిధిలోని అధికారులు ప్రధానోపాధ్యాయులు విద్యా కమిటీలతో పర్చువల్ గాను మెనూ రూప కల్పన, మధ్యాహ్నం భోజన పథకం అమలుపై మంగళవారం ఒకరోజు పర్కషాపు నిర్వహించారు. రంపచోడవరం ఐటిడి ఏ పి. ఓ కె. సింహాచలం, చింతూరు పి. ఓ అపూర్వ భరత్ పర్చువల్గా పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, ఎం. ఇ. ఓలు, పలువురు ప్రధానోపాధ్యాయులు, పాఠశాల విద్యాకమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పందాల జీవోలు, సర్కులర్ను వెంటనే విడుదల చేయాలి

పాడేరు,సెప్టెంబర్3,ప్రభాతవార్త:



ఆశ వర్కర్స్ వేతనాలు పెంచాలని, 2024 ఫిబ్రవరి 9న ప్రభుత్వం ఏపీ వర్కర్స్ (సిఐటియు), రాష్ట్ర ప్రతినిధులతో జరిపిన చర్చల్లో ఒప్పందాల జీవోలను, సర్కులర్ వెంటనే, విడుదల చేయాలని పీ హెచ్ సి వద్ద నిరసన,సమస్యలతో కూడిన వినతి పత్రం మినుములూరు పీ హెచ్ సి డాక్టర్కి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందర్ రావు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం పీహెచ్సీ డాక్టర్కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసారు. కార్యక్రమంలో దాసమ్మ,, పార్వతమ్మ, మోదకొండమ్మ, కొండమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నీటి వరదకు కారకులెవరు

మాధవధార, సెప్టెంబర్ 3 :

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు సృష్టిస్తున్న బీభత్సం ఊహకు అందనంతగా ఉంది అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు దిగుతాం

పాడేరు,సెప్టెంబర్3,ప్రభాతవార్త :




తమ సమస్యలు ఈ నెల 7వ తేదీ లోగా పరిష్కారం చేయకపోతే సమ్మెకు వెళ్తామని పాడేరు జి జి హెచ్ ఆసుపత్రి వివిధ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సమ్మె నోటీసును ఆసుపత్రి సూపరిండెంట్కి ఇచ్చి నేటికీ 10 రోజు కావస్తున్న జీతాలు సమస్య పరిస్కారం కాలేదని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటీయూసీ నాయకులు ఎల్. సుందర రావు, జల్లి రాజబాబు, అమర్ మాట్లాడారు. కార్యక్రమములో యూనియన్ నాయకులు అనంత్,ఎలీషా, సరోజిని, అన్నపూర్ణ, స్వామి, రాంబాబు,భవాని, రాజు,చంటి,శ్రీను,రాజు,సూరిబాబు తదితర అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:



సేంద్రీయ వ్యవసాయం పై గిరిజన రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సేంద్రీయ వ్యవసాయం ద్వారానే మంచి దిగుబడితోపాటు పౌష్టిక విలువలతో కూడిన కల్తీ లేని ఆహార ఉత్పత్తులను పండించవ చ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం. శ్రీనివాసబాబు రైతులకు సూచించారు. జోలాపుట్టు పంచాయితీ మోంజాగూడలో మంగళవారం సేంద్రీయ వ్యవసాయంపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం. శ్రీనివాస బాబు తోపాటు ప్రకృతి వ్యవసాయ శాఖ మండల కోఆర్డినేటర్ కె. ఆనంద్, జోలాపుట్టు వి.హెచ్.ఎ సిబ్బంది కె. మోహన్, గ్రామ రైతులు, ప్రకృతి వ్యవసాయం రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ బృందం విజయవాడకు పయనం

### – జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్

(విశాఖపట్నం – ప్రభాత వార్త):



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరద సహాయక చర్యలలో పాల్గొనేందుకు జీవీఎంసీ బృందం విజయవాడకు తనతోపాటూ ప్రయాణించడం జరిగినదని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వరద సహాయక చర్యలలో పాల్గొనేందుకు జీవీఎంసీ కమిషనర్ తో పాటు అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ పయనం అయ్యామని ఆయన తెలిపారు. అలాగే సహాయక చర్యలలో పాల్గొనేందుకు జీవీఎంసీ నుండి పర్యవేక్షక ఇంజినీరు, ముగ్గురు కార్యనిర్వాహక ఇంజినీర్లు, ముగ్గురు ఉపకార్య నిర్వహక ఇంజినీర్లు, 8 మంది సహాయక ఇంజినీర్లు తో కూడిన బృందం, 07 తాగునీటి ట్యాంకర్ లారీలు, నీటి పంపింగ్ మిషనరీ తో పాటు వెళ్లడం జరిగినదని, అలాగే ఇద్దరు సహాయక వైద్యాధికారులు, 16 మంది శానిటరీ ఇన్స్పెక్టర్లు, విధులకు కావాల్సిన పరికరాలు, రెయిన్ కోట్లు, పనిముట్లతో 1400 మంది పారిశుధ్య కార్మికులు, 29 బస్సుల్లో విజయవాడకు ప్రయాణించడం జరిగినదని కమీషనరు తెలిపారు.

## సిహెచ్‌సికి రోగుల తాకిడి

ఏడుగురు వైద్యులు ఉండాల్సిన ఆసుపత్రిలో.. ముగ్గురు మాత్రమే సేవలు

ఇదీ ముంచంగిపుట్టు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ దుస్థితి



ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు రోజురోజుకు రోగుల తాకిడి పెరిగిపోతుంది. గడచిన కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు, వాతావరణంలో మార్పులు కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలి పలు గ్రామాల ప్రజలు తీవ్ర జ్వరాలు ఇతర వ్యాధులతో బాధపడుతూ వైద్య సేవల కోసం మండల కేంద్రంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వస్తున్నారు. వాతావరణం లో మార్పులు చోటు చేసుకోవడంతో జ్వరం, దగ్గు, జలుబు వంటి వ్యాధుల బారిన పడటంతో రోజు సామాజిక ఆరోగ్య కేంద్రం రోగులతో కిటకిటలాడుతూ ఉంది. ప్రధానంగా అధికంగా టైఫాయిడ్ జ్వర బాధితుల కేసులు అధికంగా నమోదవుతున్నాయి. మండలంలో గల 23 పంచాయితీలనుండి. అధిక సంఖ్యలో రోగులు రావడంతో వైద్యుల కొరత కారణంగా కేవలం ముగ్గురు వైద్యులు మాత్రమే ఉండడంతో వైద్య సేవల కోసం రోగులు క్యూ లైన్‌లో గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సోమవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో 258, మంగళవారం మధ్యాహ్నం నాటికి 300వరకూ ఓపీ నమోదయింది. గత వారం రోజులుగా సుమారుగా రెండు వేల మందికి పైగా రోగులు సిహెచ్ సీ లో వైద్య సేవలు పొందారు. నిత్యం సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు గీతాంజలి, సంతోష్, ధరణిలో నిరంతరంగా వైద్య సేవలు అందిస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణమంతా రోగులతో నిండిపోవడంతో పాటు రక్త పరీక్షల గది ఎదుట రోగులు బారులు తీరారు. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏడుగురు వైద్యులు ఉండాల్సి ఉండగా కేవలం ముగ్గురు వైద్యులు మాత్రమే ఉండడంతో వైద్యసేవలు అందించడం కష్టతరమవు తుంది. దీంతో వైద్యులు వైద్య సిబ్బందితో పాటు రోగులు సైతం అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గ్రామాల్లో రోగుల సంఖ్య పెరుగుతుండడంతో కిలగాడ, లబ్బూరు, రోడకోట పీహెచ్ సీలు పరిధిలో వైద్య సిబ్బంది గ్రామాల్లో వైద్య శిబిరాలు నిరంతరం నిర్వహిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై గిరిజన గ్రామాల్లో వైద్యులు వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి వైద్యులను వైద్య సిబ్బందిని నియమించి మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జడ్డంగిలో నేత్రదానం పై ర్యాలీ



రాజవొమ్మంగి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త

నేత్రదానం చేయండి..మరో ఇద్దరికి కంటి చూపు కల్పించండంటూ జడ్డంగి పి.హెచ్.సి డా.యామిని ప్రియ ఆధ్వర్యంలో ప్రభుత్వ కంటి వైద్యులు డా.కె.అరవింద్ అధ్యక్షత న వైద్య సిబ్బంది మంగళవారం ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా అరవింద్ మాట్లాడుతూ మరణాంతర మన కళ్ళు మనతోనే నశించిపోకూడని అన్నారు. నేత్రదానం వల్ల ఒకరి కళ్ళు ఇద్దరికి చూపు ఏర్పాటు జరుగుతుందని అన్నారు. ప్రతీ కంటి ఆసుపత్రి వద్ద నేత్రదానానికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నేత్రదాతలు మరణించిన ఆరు గంటల లోపు సమాచారం ఇస్తే సంబంధిత ఆసుపత్రి వారు వచ్చి కళ్ళను తీసి భద్రపర్చి మరో ఇద్దరికి ఏర్పాటు చేస్తారన్నారు. కార్యక్రమంలో డా.యామిని ప్రియ, డా.అరవింద్, హెచ్.విలు రమణ, చిన్నయ్యమ్మ, యం. పి.హెచ్.వి.ఓ లక్ష్మణరావు ఏ. ఎన్. యం.లు నూకాలమ్మ, కుమారి, సింహాద్రి, రాజులమ్మ, లీలావతి, మల్లీశ్వరి, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామూల్, కోన్ల రాజబాబు, స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి, అటెండర్ రమణమ్మ, ఎఫ్.ఎన్ ఓ పాప, యం.ఎల్.హెచ్.పి.లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్స్ ఒప్పందాల జీవో విడుదల చేయాలి

సిఐటియు డిమాండ్



అరకులోయ, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త : ఆశ వర్కర్స్ వేతనాలు పెంచాలని, సిహెచ్డబ్ల్యులను ఆశాలుగా మార్పు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అరకులోయ మండలం లోని మాడగాడ పీ హెచ్ సి ముందు ఆశా కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా కార్యకర్తలు ఉద్యమం ఫలితంగా కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు, యూనియన్ ప్రతినిధి వర్గంతో చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పని భారంతో ఇబ్బంది పడుతున్న ఆశా కార్యకర్తలకు సమస్యలు పరిష్కారం చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు పని చేయడం లేదని చెప్పారు. రిఫరల్ కేసులకు టి ఏ డి ఏ లు వర్తించాలని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాధిక, నాగలక్ష్మి, జన్ని కాసులమ్మ, వసంత, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

అరకులోయ, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త :



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక ఆర్ ఐ టి ఐ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ( ఏ పి ఎస్ ఎస్ డి సి ) జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీ డా ప్ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా జరిగింది. ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 4.30 గం.ల వరకు జరిగిన జాబ్ మేళాలో అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రన్స్పోర్ట్,ముతూట్ ఫైనాన్స్, మోడరన్ వీర్ సెక్యురిటి సర్వీసెస్, మదర్ %ఽ% ఫాదర్, అమెజాన్ కేఎల్ గ్రూప్ మరియు, అమర్ రాజా బ్యాటరీస్ ఇతర ప్రముఖ కంపనీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా అరకు సీఐ ఎల్ హిమగిరి మాట్లా డుతూ అల్లూరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జాబ్‌మేళాని నిర్వహించడం జరిగిందన్నారు. గిరిజన యువతి యువకులు ఈ జాబ్ మేళా ను వినియోగించుకోవాలని, ఎంత దూరమైనా ఉద్యోగానికి వెళ్లాలన్నారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రశాంత్ మాట్లాడుతూ నిరుద్యోగులందరూ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్‌కు బాట వేసుకోవాలని కోరారు. కాగా 250 మంది గిరిజన యువతి యువకులు హాజరు కాగా, అందులో 150 మంది రిజిస్ట్రేషన్‌కు అర్హులయ్యారు. వీరిలో 52 మంది జాబ్ మేళాకు ఉత్తీర్ణత పొందారు. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సంగీత, సి డా ప్ నుండి భారతి, ఎస్ఐ ఆర్ సంతోష్, ఆర్ ఐ టి ఐ వైస్ ప్రిన్సిపల్ బొంజుబాబు, ఏ పీ ఎస్ ఎస్ డి సి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జీవీఎంసీ స్థాయి సంఘ సమావేశం రద్దు

– జీవీఎంసీ కార్యదర్శి ఎం.వి.డి. ఫణిరామ్

(విశాఖపట్నం – ప్రభాత వార్త) : జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సెప్టెంబర్ 4 వ తేదీన అనగా బుధవారం జరగవలసిన జీవీఎంసీ స్థాయి సంఘ సమావేశం రద్దు చేయడమైనదని జీవీఎంసీ కార్యదర్శి ఎం. వి. డి . పణి రామ్ పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు.వరద ముంపు సహాయక చర్యలో పాల్గొనేందుకు జీవీఎంసీ అధికారులు విజయవాడకు మంగళవారం పయనమైనందున సెప్టెంబర్ 4 వ తేది అనగా బుధవారం జీవీఎంసీ స్థాయి సంఘ సమావేశం మందిరంలో జరగవలసిన స్థాయి సంఘ సమావేశం కార్యక్రమాన్ని రద్దు చేయడమైనదని జీవీఎంసీ కార్యదర్శి తెలిపారు.

## ఆనందపురం ఫ్లై ఓవర్ పై రెండు లారీలు ఢీ

ముగ్గురు మృతి...ఒకరి పరిస్థితి విషమం

ఆనందపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :



ఆనందపురం ఫ్లై ఓవర్ పై మంగళవారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు లారీ సిబ్బంది మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడి కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. ఆ ప్రమాదంలో లారీలు తుక్కు తుక్కు కాగా సంఘటన స్థలంలో భీతావహ వాతావరణం నెలకొంది. ఆనందపురం సిఐ టీవీ తిరుపతిరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాయగడ నుంచి అట్టల లోడుతో బయలు దేరిన లారీ ఖమ్మం వెళ్తోంది. అలాగే ఆకివీడు నుంచి చేపల లోడుతో బయలు దేరిన కంటైనర్ లారీ భువనేశ్వర్ వెళ్తోంది. ఆ రెండు వాహనాలు మంగళవారం తెల్లవారు జాముకు ఆనందపురం ఫ్లై ఓవర్ పైకి చేరుకున్నాయి. చేపల లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొని అవల వైపు రోడ్డులో అట్టల లోడుతో వెళ్తున్న లారీ ని బలంగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో చేపల లోడు లారీ డ్రైవర్ భాస్కర్, అట్టల లోడు లారీ డ్రైవర్ వన్నల శంకర్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. చేపల లోడు లారీ క్లీనర్ ఒడిశా బోణాపూర్ కు చెందిన ప్రధాన్, అట్టల లోడు లారీ క్లీనర్ రాయగడకు చెందిన దిల్లేశ్వర రావు లు తీవ్రంగా గాయపడగా చికిత్స కోసం కేజీహెచ్ కు తరలించగా అందులో ప్రధాన్ మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని సీఐ టీవీ తిరుపతిరావు, ఎస్ఐ గంట్యాడ సంతోష్ లు పరిశీలించారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్ ను క్రమ బద్ధీ కరించారు. కేసును ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కసింకోటలో జాతీయ నేత్రదాన వారోత్సవాల ర్యాలీ



కసింకోట, సెప్టెంబరు3, ప్రభాతవార్త: కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు మీద ర్యాలీ ,అవగా హనా సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ తిరుపతిరావు మాట్లాడుతూ నేత్ర దానం గురించి ప్రతి హెచ్ డబ్ల్యు సి నందు ఏఎన్ఎం మరియు ఆశ ఫీల్డ్ లో తిరిగినప్పుడు ప్రజలకు నేత్రధాన ఆవశ్యకతను వివరించాలని ఆదేశించారు, మనిషి తాను మరణించిన తర్వాత తన నేత్రాలను దానం చేయడం ద్వారా మరొకరికి చూపు ప్రసాదించిన వాడు దాత అవుతాడు కాబట్టి అన్ని దానాలు కంటే నేత్రదానం చాలా గొప్పది అని అని డాక్టర్ తిరుపతి రావు చెప్పారు. జిల్లా ఆప్తాలిక అధికారి ప్రసాద్ సూపర్వైజర్ రామ్మూర్తి, సత్యవతి విజయలక్ష్మి, ఫార్మసీస్టు ఫణి పారామెడికల్ సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

## అధికారులపై ఆరోపణలు అభివృద్ధికి ఆటంకం

టిడిపి మండల సహాయ కార్యదర్శి బంటు లక్ష్మణ్



కొయ్యూరు, సెప్టెంబర్3, ప్రభాతవార్త : అధికారులపై అనవసర ఆరోపణలు చేయడం, అసత్య ప్రసారాలకు దిగడం అభివృద్ధికి ఆటంకమని టిడిపి మండల సహాయ కార్యదర్శి బంటు లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు. చేసిన పనులకు సంబంధించి బిల్లులు ఇవ్వకుండా మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ ఉద్దేశపూర్వకంగా తనను ఇబ్బంది పెడుతున్నారంటూ కాంట్రాక్టర్ కనిగిరి రాజబాబు ఆరోపించడంపై బంటు లక్ష్మణ్ ఇలా స్పందించారు. చేసిన పని ఉంటే అధికారులకు చూపిస్తే బిల్లులు తప్పకుండా అవుతాయని, ఒకవేళ అధికారులు ఇబ్బంది పెడితే మండల నాయకుల దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, అంతే తప్ప అసత్య ప్రచారాలు చేయడం వల్ల ప్రయోజనం లేదని బంటు లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు. అధికారులపై నాయకులు, కాంట్రాక్టర్లు ఆరోపణలకు దిగితే అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన అన్నారు.

## వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

భారత నాస్తిక సమాజం విజ్ఞప్తి

(విశాఖపట్నం– ప్రభాతవార్త ): వరద ప్రభావిత ప్రాంతాలను ప్రత్యేకించి కృష్ణా, గుంటూరు, ఏలూరు, ఖమ్మం వరంగల్ జిల్లాలలో సంభవించిన వరదల నేపథ్యంలో జాతీయ విపత్తుగా ప్రకటించాలని భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యులు టి శ్రీరామ్మూర్తి, జే రవి విజ్ఞప్తి చేశారు. గత ఐదు రోజులుగా తెలుగు రాష్ట్రాలలోని వివిధ జిల్లాలలో కురుస్తున్న భారీ వర్షాలకు, వరదలకు రాష్ట్రంలోని అనేక జిల్లాలు ముంపు ప్రభావాన్ని ఎదుర్కొంటున్నాయని, ఒక్క కృష్ణా జిల్లాలో సుమారు మూడు లక్షల 50 వేల మంది నిరాశ్రయులయ్యారని, ఇంకా అనేక వేలమంది సహాయ శిబిరాలకు వెళ్ళలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. లక్షలాది ఎకరాల్లో వరి, ఉద్యానవన పంటలు వరద పాలయ్యాయని, సుమారు 30 మంది మరణించారని పేర్కొన్నారు. అలాగే వందలాది రైళ్లను క్యాన్సిల్ చేయడం జరిగిందని, సుమారు 2000 కిలోమీటర్ల మేర రోడ్లు ధ్వంసం, కోట్లాది రూపాయల ఆస్తి నష్టం జరిగిందని, దీని తీవ్రత దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి వెంటనే కేంద్ర బృందాలు ప్రభావిత రెండు రాష్ట్రాలలో ఆయా ప్రాంతాలను పర్యటించి నష్ట నివారణ చర్యలు తీసుకొని, ప్రత్యేక సహాయం అందించవలసిందిగా మంగళవారం ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వేలాదిమంది తినడానికి తిండి దొరక్క, తాగడానికి మంచినీళ్లు దొరక్క ఆకలితో, కట్టు బట్టలతో అలమటిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి, సహాయక చర్యలను పర్యవేక్షించడం, తక్షణ చర్యల కై ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలతో కలిసి పనిచేయడం అభినందనీయమని కొనియాడారు.

## విజయవాడ ముంపు బాధితులకు

## అక్షయ పాత్ర సంస్థ ఆహారం సరఫరా

ఆనందపురం సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

విజయవాడ ముంపు ప్రాంత వాసులకు అక్షయ పాత్ర ఫౌండేషన్ సంస్థ మంగళవారం ఆహార పదార్థాలను అందజేసింది.అక్షయ పాత్ర ఫౌండేషన్ సంస్థ కంచరపాలెం వంటశాలనుంచి 20 వేల పులిహోర పొట్లములు, గంభీరం వంటశాల నుంచి 10 వేల పులిహోర పొట్లములు వరద బాధితులకు అందజేశారు. కార్యక్రమములో నిష్కించిన భక్త దాస, యదు రాజా దాస, వైజాగ్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అత్తను కర్రతో కొట్టి చంపిన కేసులో ..

## కోడలు అరెస్ట్

రాజవొమ్మంగి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త

కొండపల్లి గ్రామానికి చెందిన ఈకా లక్ష్మిఅత్తను కర్రతో కోడలు జ్యోతి ఆదివారం సాయంత్రం కొట్టి చంపిన కేసులో కోడలును మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు రాజవొమ్మంగిలో అరెస్ట్ చేసినట్లు రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సన్యాసినాయుడు నాయుడు తెలిపారు. కొండపల్లి గ్రామానికి చెందిన ఈకా లక్ష్మి(55) సం. ను ఆమె కోడలు జ్యోతిని తరుచుగా అక్రమ సంబందంతో అనుమానించడం, పించను సొమ్ములు ఇవ్వకపోవడంతో కర్రతో ఆదివారం కొట్టి చంపడంపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. జ్యోతిని కోర్టు లో హాజరు పర్చుతామని సి.ఐ అన్నారు. సి.ఐ. సన్యాసినాయుడు, ఎస్.ఐ వెంకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో అల్లూరి జిల్లా ప్రథమ స్థానం

అధికారులను అభినందించిన కలెక్టర్



పాడేరు,సెప్టెంబర్3, ప్రభాతవార్త: పింఛన్ల పంపిణీలో జిల్లా ప్రథమ స్థానం సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను అభినందించారు. జిల్లాలో 1,25,262 మంది లబ్ధిదారులకు పించన్లు విడుదల కాగా 1,24,681 మందికి పంపిణీ చేసి 99.54 శాతం పంపిణీతో అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. మొదటి రోజైన ఆగష్టు 31 వ తేదీనాడే రాత్రి 11.00 గంటల సమయానికి జిల్లా వ్యాప్తంగా 93 శాతమ మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన సచివాలయ సిబ్బంది ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా పించన్ల పంపిణీని నిరంతరం పర్యవేక్షించిన డిఆర్డిఎ పిడి వి. మురళిని కలెక్టర్ అభినందించారు. అదేవిధంగా వర్షం పడుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన ఎంపిడిఓలను, క్షేత్ర స్థాయిలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి సకాలంలో లబ్దిదారులకు పించన్లు పంపిణీ చేసిన సచివాలయ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్పూర్తిని ప్రతి నెలా కొనసాగించి జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలని సంబంధిత సిబ్బందిని, అధికారులను కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.కాగా జిల్లాలో మారేడుమిల్లి మండలం 99.75 శాతం పంపిణీ చేసి మొదటి స్థానం సాధించగా, అరకు వేలీ మండలం 99.71 శాతం పంపిణీ తో రెండవ స్థానం, దుంబ్రిగుడ మండలం 99.66 శాతంతో మూడవ స్థానంలో నిలిచాయి. జి.మాడుగుల మండలంలో 99.25 శాతం పించన్లు పంపిణీ చేసి ఆఖరి 22వ స్థానంలో నిలిచింది. మారేడుమిల్లి మండలంలో 1992 మంది లబ్దిదారులకు పించన్లు విడుదల కాగా 1987 మంది లబ్దిదారులకు పంపిణీ జరిగింది. అదేవిధంగా అరకు వేలీ మండలంలో 6537 మంది లబ్దిదారులకు పించన్ విడుదల కాగా 6518 మందికి పంపిణీ జరిగింది. దుంబ్రిగుడ మండలంలో 6449 మంది లబ్దిదారులకు పించన్ విడుదల కాగా 6427 మందికి పంపిణీ జరిగింది. జిల్లా వ్యాప్తంగా 1,25,262 మంది లబ్దిదారులకు పించన్లు విడుదల కాగా 1,24,681 మందికి పంపిణీ చేయడం జరిగింది. ఇందులో కేవలం 577 మందికి మాత్రమె వివిధ కారణాల వల్ల పంపిణీ జరగలేదు. ప్రస్తుతం మరొక్కసారి గ్రామ స్థాయిలో పంపిణీకి సచివాలయ సిబ్బంది కసరత్తు చేస్తున్నారు. తదుపరి ఆయా కారణాలను విశ్లేషించి నివేదికలు సమర్పిస్తే తదుపరి నెలలో వాటిపై తగు చర్యలు తీసుకుంటారు.

## అన్న కోసం ప్రాణాలైనా ఇస్తా "బోడపాటి"



(నక్కపల్లి , ప్రభాతవార్త): పవనన్న కోసం రక్తదానమే కాదు ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నానని, ఆ నాయకుడే మా స్పూర్తిని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం లోని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జన సైనికులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో తను పాల్గొని రక్తదానం చేశారు. ఆయనతో పాటు జిల్లా కార్యదర్శి గోవిందరావు ఉన్నారు.

## వేతనాలు పెంచాలని ఆశ వర్కర్ల వినతి



రాజవొమ్మంగి, సెప్టెంబర్ 3 అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి పి.హెచ్.సి పరిధిలో ఉన్న ఆశా వర్కర్ల వేతనాలు పెంచాలని, వారి సమస్యలపై పి.హెచ్.సి వైద్యాధికారి డా.సుష్మాకు వారి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఒప్పంద జీవోలు వెంటనే ఇవ్వాలి, 60 సంవత్సరాల నిండిన ఆశాల రిటైర్మెంట్ జీవోలు విడుదల అయ్యేవరకు ఆపాలి. ఏజెన్సీ ప్రాంతం ఆశాలకు రికార్డులు ఐటిడీఏ నుండి ఇవ్వాలి, 66 రోజులు దీక్షలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి, మొదటి మంగళవారం మాత్రమే ఆశాడే జరపాలి. సబ్ సెంటర్ మీటింగ్స్ నెలలో ఒకసారి మాత్రమే జరిపించాలి రిఫరల్ కేసులకు టి ఏ, డి ఏ లు వర్తింప చేయాలి, ఆశా వర్కర్లపై రాజకీయ అధికార వేధింపులు ఆపాలి. మొదలైన 10 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డాక్టర్ సుష్మాకు అందజేశారు. అదేవిధంగా జడ్డంగి పి.హెచ్.సి పరిధిలోని ఆశాలు కూడా జడ్డంగి డా. యామిని ప్రియ కు వినతి పత్రంను అందజేశారు.

## ప్రభుత్వ మద్యం దుకాణ సిబ్బంది నిరసన

నర్సీపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:



తమకు ఉద్యోగ భద్రత కల్పించాంటూ నర్సీపట్నంలో ప్రభుత్వం మద్యం దుకాణాల్లో పని చేసే సిబ్బంది మంగళవారం నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం దుకాణాలు ప్రైవేటీకరణ చేయడం వల్ల తాము ఉపాధి కోల్పోతామన్నారు. నర్సీపట్నం ఎక్సైజ్ పరిధిలో 32 మద్యం దుకాణాలు ఉండగా, అందులో 130 మంది సిబ్బంది పని చేస్తున్నారన్నారు. ఈ ప్రైవేటీకరణ వల్ల సిబ్బంది వీధిన పడతారని, కావున ప్రభుత్వం స్పందించి సిబ్బంది ఉపాధి భద్రత కల్పించాలన్నారు.

## గణేష్ ఉత్సవాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు

కసింకోట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: మండలంలోని ప్రజలు గణేష్ ఉత్సవాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు మండల ప్రజలకు తెలిపారు. ఉత్సవ నిర్వాహకులు 79950 95800 నెంబర్కు హాయ్ అని సందేశం పంపితే వారి వాట్సాప్‌లోకి అనుమతి పత్రం లభిస్తుందని తెలిపారు. అనంతరం వారి వాట్సాప్‌లోకి అనుకరించవలసిన నియమాలు వాట్సాప్‌లోకి వస్తాయని తెలిపారు. తర్వాత ప్రజలు" గణేష్ ఉత్సవ్ డాట్ ఏపీ పోలీస్ డాట్ గౌ డాట్ ఇన్" వెబ్సైట్లోకి వెళ్లి విగ్రహాలు ఎక్కడ పెడతారు, మండపాలు ఎంత సైజులో ఏర్పాటు చేస్తారు, విగ్రహాలు ఎప్పుడు పెడతారు, ఎప్పుడు, ఎక్కడ నిమజ్జనం చేస్తారు, ఏ వాహనంలో విగ్రహాల వివరాలు ఆన్లైన్ దరఖాస్తులు పూరించాలన్నారు. పూరించినా దరఖాస్తు స్టేషన్ ఎస్హెచ్ఓకు చేరుతుందని తెలిపారు. ఎస్హెచ్ఓ ఆధ్వర్యంలో పురపాలక, అగ్నిమాపక, విద్యుత్ శాఖ అధికారుల బృందం ఏర్పడి గణేష్ ఉత్సవ మండపాలను పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం క్యూఆర్ కోడ్ ద్వారా ఉత్సవ నిర్వాహకులకు అనుమతి పత్రం జారీ చేస్తారని సి ఐ స్వామి నాయుడు మండల ప్రజలకు తెలియజేశారు.

## బందవీధి ఆశ్రమ బాలికల..

## మిస్సింగ్ కేసులో ముగ్గురు అరెస్ట్

పాడేరు,సెప్టెంబర్3, ప్రభాతవార్త:

జి.మాడుగుల మండలం బందవీధి బాలికల ఆశ్రమ పాఠశాలలో ఇద్దరు బాలికలు మిస్సింగ్ కేసులో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా బాలికలు ఆశ్రమ పాఠశాల నుంచి బయటకు రావటానికి సహకరించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి మంగళవారం అరెస్ట్ చేసినట్టు పాడేరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ దేవరాపల్లి నవీన్ కుమార్ తెలిపారు. అరెస్ట్ చేసిన వారిలో జి.మాడుగుల ఎంపీడీఓ కార్యాలయం ఉద్యోగి శేషు,భారత్ గ్యాస్‌లో పని చేస్తున్న అర్జున్,గోపీనాథ్ ఉన్నారని పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ నవీన్ కుమార్ తెలిపారు.ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నట్టు అయన తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన విరేష్ చంద్రదేవ్



కురుపాం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌ని మర్యాద పూర్వకంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి విరేష్‌చంద్రదేవ్ మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. కురుపాం నియోజకవర్గంలో గల గుమ్మిడిగెడ్డ రిజర్వాయర్ పనులు, అలాగే సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. విరేష్‌దేవ్‌తో పాటు కొమరాడ టీడీపీ నాయకులు, సుధ, మధు, తదితర నాయకులు కూడా పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిషేదించండి



చీపురుపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : బాల్య వివాహాల నిషేధిత చట్టాన్ని సక్రమంగా అమలు జరిగే ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యత తీసుకోవాలని చీపురుపల్లి ఐసిడిఎస్ ఇన్‌చార్జి పివో జె.పైడి మంగమ్మ అన్నారు. సోమవారం చీపురుపల్లి కార్యదర్శులతో బాల్య వివాహాలు నిషేదిత చట్టం అవగాహన పైన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలపై వివరించారు. గ్రామాల వారీగా కమిటీలను ఏర్పాటు చేసి బాల్య వివాహాలు చేస్తే దానికి సంబందించిన చట్టాలపై వివరించాలన్నారు. ఆడపిల్లలకు పూర్తిగా 18 సంవత్సరాలు నిండిన తరువాత మగ పిల్లలకు 21 సంవత్సరంలో నిండిత తరువాత మారతమే పెళ్లిళ్ల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రం నుంచి వెంకటలక్ష్మి, ఎన్డీవో వైసిపి నుంచి వెంకటనారాయణనమ్మ సూపర్‌వైజర్ టి.కృష్ణవేణి, అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్‌ను అభివృద్ధి చేస్తాం



రామభద్రపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : జిల్లాలో అతిపెద్ద మార్కెట్ రామభద్రపురం కూర గాయల మార్కెట్‌ను అన్ని విధాల అభివద్ది చేస్తామని సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ అన్నారు. రామభద్రపురం మార్కెట్లో గని పౌడర్ వేసి చదును చేశారు. గచ్చులు నిర్మాణం, రోడ్లు, తాగునీటి వసతి వ్యాపారలకు పక్కా షెడ్లు పది లక్షలతో నిర్మిస్తామని తెలిపారు. మార్కెట్లో అభివృద్ధి పనులను డిపిఎంకె రెడ్డి, ఏఈ పార్వతి, ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ పరిశీలించారు. మార్కెట్లో పూర్తిస్థాయిలో అభివృద్ది పనులను చేపడతామని వారు తెలిపారు.

## మొక్కల పెంపకం సామాజిక బాధ్యత



గరివిడి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : మొక్కలు పెంపకం సామాజిక బాధ్యతగా బావించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మాజీ ఎంపిపి పైల బలరాం పిలుపునిచ్చారు. జనసేన అధినేత, ఏపి ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని కాపు శంబాం, ప్రదాన రహదారి నుంచి గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటిన బలరాం అనంతరం మాట్లాడుతూ మొక్కలు మనిషి జీవనాధారం అన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలే మూలమన్నారు. ఉద్యమంలా మొక్కలు నాటి బావితరాల ఉజ్వల భవిష్యత్‌కి పునాది వేయాలని ఆయన కోరారు. పవన్ కల్యాన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్‌చేసి ఆనందంగా పంచి పెట్టుకున్నారు. గ్రామ రహదారి గుండా నాటిన మొక్కలతో చిలకాకాకు పచ్చని తివాచీలా పచ్చదనం పరిడవిల్లుతోంది పచ్చని తోరణంలా రహదారి కనిపిస్తుండటంతో చూపరులు ముచ్చటపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ రామకృష్ణ, బాలు, దిండి రమేష్ తదితరులు దేశం, జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



బలిజిపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : మండలంలోని తుమరాడ గ్రామంలో సోమవారం డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు సంద ర్భంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని జనసేన కార్యకర్తలు పడాల జయరాం, మర్రాపు సురేష్ ఆధ్వ ర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. దీనికి ముఖ్య అతిథులుగా ఎంపిడివో విజయలక్ష్మి, మండల తహాశీల్దార్ జనార్ధనరావు, సి.హెచ్‌సి మెడికల్ ఆఫీసర్ కిరణ్మయి, బీసీ సెల్ అధ్యక్షుడు రామ్మోహన్‌నాయుడు, సాలూరు వెంకటనాయుడు, మరడ రాజుకుమార్ మాస్టార్ తదితరులు పాల్గొన్నారు.

## వెంగళరాయసాగర్ గేట్లు ఎత్తివేత : తహాశీల్దార్



మక్కువ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : మండలంలోని ఎగువన ఇటీవల కురుస్తున్న వర్షాలకు గోముఖినది నిండుకోవడంతో ఆరు గేట్లు ఎత్తి వేస్తున్నట్లు వెంగళరాయసాగర్ అధికారులు తహాశీల్దార్ ఇబ్రహీంకు తెలియజేశారు. తహాశీల్దార్ ప్రభావం అధికంగా ఉండటం వల్ల కదిరిపల్లి దగ్గర ఉనన కాజ్‌వే మీద నుంచి నీరు అధికంగా వెళ్ళే అవకాశం ఉన్నందున తహాశీల్దర్ సంబంది గ్రామాలలో దండోరా వేయించి హెచ్చరిక బోర్డులు ఇరువైపులా అమర్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్వాతి, విఆర్‌వో, సాగర్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి చేరుకోవాలి

### - టిడిపి సీనియర్ నాయకుడు రవిశేఖర్



నెల్లిమర్ల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త : జిల్లాకు చెందిన వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారులు మరింత సాధన చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించాలని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ అన్నారు. అనకాపల్లిలో గత మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు, మండలంలోని కొండవెలగాడ క్రీడాకారుల బృందం చాంపియన్ షిప్ సాధించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల కోచ్, టిడిపి నాయకుడు చల్లా రాము రాష్ట్ర స్థాయి పోటీల్లో సాధించిన పతకాలను, క్రీడాకారులను తీసుకుని రవిశేఖర్ ఇంటికి వెళ్లి ఆయన్ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులను, వారికి తర్ఫీదునిచ్చిన చల్లా రామును రవిశేఖర్ అభినందించారు. వెయిట్‌లిఫ్టింగ్ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని అన్నారు. వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారుల అభ్యున్నతికి తమ కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. కొండవెలగాడలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో సుమారు 70 లక్షల రూపాయిలతో వ్యాయామశాల నిర్మించారని, అలాగే అధునాతన వ్యాయామ పరికరాలను కూడా 2106 జనవరి 2న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసిన విషయాన్ని రవిశేఖర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని క్రీడాకారులను, కోచ్ చల్లా రామును ఆయన అభినందించారు.

## పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి



### ఐసిడిఎస్ పిఓ నాగమణి

గజపతినగరం, సెప్టెంబరు 3 ప్రభాతవార్త : పోషక విలువలు ఉన్న ఆహార పదార్ధాలను గర్భిణిలు, బాలింతలు, కిశోర బాలికలు తీసు కోవాలని ఐసిడిఎస్ పిఓ నాగమణి అన్నారు. మండలంలోని పాతబగ్గాం 2 అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషకాహార వారోత్స వాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ నాగమణి మాట్లాడుతూ ఐరన్, కాల్షియం ఎక్కువగా ఉండే పోషక పదార్ధాలను తీసుకోవాలని సూచించారు. పోషకపదార్థాలు ఉండే కూరగాయలు, ఆకుకూరలు, బెల్లంతో తయారు చేసిన చక్కీలు గురించి ఆమె వివరించారు. అన్ని రకాల చిరుధాన్యాల్లో ఐరన్, కాల్షియం ఉంటాయని అన్నారు. సూపర్‌వైజర్ శకుంతల మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే ఫోర్టిఫైడ్ బియ్యంను అందరూ వినియోగించాలని అన్నారు. అందులో ఐరన్, కాల్షియం బి 12 అధికంగా ఉంటాయని, దీని ద్వారా బిడ్డ మెదడు అభివృద్ధి చెందేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ లంక పద్మావతి, ఎంపీటీసీ పప్పల అప్పయ్యమ్మ అంగన్‌వాడీ కార్యకర్త కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని తుమ్మికాపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్త సుభాషిణి ఆద్వర్యంలో పోషకాహార వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా పోషకాహార పదార్థాల ప్రాముఖ్యతను ఆమె వివరించారు ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి శ్యామల, సిబ్బంది జయలక్ష్మి, రాధ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు జీడి మొక్కలు పంపిణీ



మక్కువ, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : మండలంలోని 15 గ్రామ పంచాయతీలో 6650 జీడి మొక్కలు 91 మంది రైతులకు మండల అభివృద్ధి అధికారి సి.హెచ్ సూర్యనారాయణ ఏపివో, ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది వెంకటలక్ష్మి టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, తాడ్డి ఈశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ 15వ వర్ధంతి వేడుకలు



భోగాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : వెస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా మండలం లోని పోలీస్టేషన్ వద్ద భోగాపురం పంచాయతీ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ మండల ఎంపిపి ప్రతినిధి ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి హాజరై విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పడాల శ్రీను, జడ్పీటీసీ పడాల భానుప్రకాష్, సుందర హరీష్, భోగాపురం మండల ప్రెసిడెంట్, ఎంపిటిసిలు పలువురు నేతలు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి





శృంగవరపుకోట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని కొట్టాం సిహెచ్‌సి వద్ద మంగళవారం సిఐటిఉ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు దర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటిఉ కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని అలాగే తదితర సమస్యలు పరిష్కరించాలని 2024 ఫిబ్రవరి 9వ తేదీన ఏపి ఆశా వర్కర్ల యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చలో కుదిరిన ఒప్పందాలు మేరకు జివోలు సర్క్యులర్ వెంటనే విడుదల చేయాలని కోరారు. ఆశా వర్కర్లు ఎన్నో ఏళ్ళుగా అనేక సమస్యలు ఎదుర్కొంటునార్ని వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మిమ్స్ ఆసుపత్రిలో అరుదైన వెన్నెముక శస్త్రచికిత్స



నెల్లిమర్ల, సెప్టెంబరు 3 ప్రభాతవార్త : ఇక్కడి మిమ్స్ జనరల్ ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహిం చారు. కె.వరాలమ్మ అనే 70 ఏళ్ల వృద్దురాలు ఇంటి వద్ద పడిపోయిన సంఘటనలో మెడ వెన్నెముక గాయమై మెడ నొప్పితో పాటు రెండు కాళ్లు,చేతులు చచ్చుపడి పోయి తీవ్ర ఇబ్బందులకు గురయింది. ఈ పరిస్థితిల్లో వైద్యం కోసం మిమ్స్ ఆసుపత్రి లో చేరింది.వృద్దురాలి పరిస్థితిని సమగ్రంగా పరీక్షించిన మిమ్స్ న్యూరో సర్జరీ, ఆర్థోపెడిక్ వైద్యులు, ఎనస్థీషియా వైద్యులు క్లిష్టమైన శస్త్ర చికిత్స చేసి వెన్నెముకను సరిచేశారు.ఫలితంగా బాధితు రాలు వాకర్ సహాయంతో నడవగలుగుతున్నది ఈ శస్త్ర చికిత్సను మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, అనస్తీషియా వైద్యుల బృందం డాక్టర్ ప్రవంత్ కొట్టా, డాక్టర్ ఈశ్వరరావు, డాక్టర్ టి.యశ్వంత్ విజయవంతంగా నిర్వహించారు. ఈ తరహా క్లిష్టమైన శస్త్ర చికిత్సను మిమ్స్ ఆసుపత్రిలో నిర్వహించడం ఇదే తొలిసారి అని వైద్యులు తెలిపారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు



పాచిపెంట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : డిప్యూటీ సీఎం కె.పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం జనసేన సైనికులు మండలంలో కర్రి వలస గ్రామం నుంచి జనసేన మండల అధ్యక్షుడు జి.జగదీశ్వ రరావు ఆధ్వర్యంలో జనసైనికులు ర్యాలీలు నిర్వహించి రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటిన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా మండల కేంద్రమైన పాచిపెంటలో మీ సేవ కేంద్రం ఎదురుగల కమ్యూటీ భవనంలో జనసేన నాయకులు జడ్డు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు జనసైనికులు బారీ మోటారు సైకిల్ ర్యాలీ చేసి అనంతరం రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన సైనికులు స్వచ్చందంగా రక్తదానం చేశారు. ముందుగా శివాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాచిపెంటలో 900 మందిపి భోజనాలు ఏర్పాటు, సాలూరు సిహెచ్‌సిలో వంద మందికి ఆహారం పంపిణీ చేశారు. ఈ ఆకర్యక్రమంలో జనసేన మండల యువ నాయకులు, కార్యకర్తలు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలవలసలో గడిగెడ్డ పూడికతీత పనులు



గుర్ల, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : మండలంలో పాలవలస గ్రామంలో గడిగెడ్డ కాలువ పూడిక పేరుకుపోవడంతో సర్పంచ్ పొట్నూరు కనకమ్మ పూడిత తీత పనులు మంగళవారం చేపడుతున్నారు. ఈ మేరకు గ్రామానికి గడిగెడ్డ నుంచి పాలవలసకు సాగునీరు సక్రమంగా రావడం లేదు. దీంతో గ్రామ రైతులు నానా పాట్లు పడుతున్నారు. దీంతో సర్పంచ్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. శివారు ఆయకట్టు ప్రాంతానికి నీరు సక్రమంగా రావడం లేదు. ఈ మద్యనే గడిగెడ్డ నుంచి నీరు విడుదల చేశారు. అయినా నీరు గ్రామాల్లో ఉన్న చెరువులను సక్రమంగా రావడంలేదు. కాలువలో పూడికలు పేరుకుపోవడంతో సాగునీరు చెరువలకు సక్రమంగా చేరడం లేదు. దీంతో గ్రామ రైతులు కోరిక మేరకు పూడికతీత పనులు జెసిబి సహాయంతో తొలగిస్తున్నారు. ఈ మద్య కాలంలో వర్షాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. వర్షాలు సకాలంలో పడక రైతులు మదపులు పెట్టి ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. పూర్తిస్థాయిలో పూడిక తీత పనులు జరిగితే గ్రామంలో పంటలు పెంచడానికి ఆస్కారం ఉంటుందని రైతులు తెలుపుతున్నారు.

## ఘనంగా ఎల్ఐసి వ్యవస్థాపక దినోత్సవం



పార్వతీపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : ఎల్ఐసి వ్యవస్థాపక దినోత్సవాన్ని స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో వి.శ్రీనివాసరావు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం 36 సంవత్సరాలుగా పార్వతీపురంలో పని చేస్తున్న సీనియర్ బిజెనెస్ అసోసియేషట్ ఎంబిజెపి ప్రదీప్, శివశంకర్ ఎడిఎంలను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎల్ఐసిను స్థాపించి నేటికి 68 వసంతాలు పూర్తి చేసుకుని 69 వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎల్ఐసి సంస్థ నేటికి దిన దిన అభివృద్ధి చెందుతూ ప్రజల నమ్మకాన్ని చోరగంటూ ముందుకు సాగుతుందన్నారు. నేటికీ ఏన్నో కొత్త పాలసీలను నేటి ప్రజా జీవనానికి అనుగుణంగా ఉండే పాలీలను తెస్తూ ప్రజల అభిమానాన్ని మన్ననలని పొందుతూ ముందుకు సాగుతునానదన్నారు. అలాగే కష్టమర్ల దేవుళ్ల కోసం కస్టమర్ సర్వీస్ అంటూ ప్రత్యేక కౌంటర్‌ను ఎల్ఐసి మెయిన్ ఆఫీస్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## నేత్ర దానంపై అవగాహన సదస్సు



కురుపాం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : సరేంద్రియానం నయనం ప్రదానం ఈ సృష్టిలో మానవునికి అన్నిటికంటే అపురూపమైనది, ప్రాధాన్యత కలది దృష్టి కంటే వెలుగు లేకపోవడం అనేది ఒక శాపం అని జిల్లా నేత్ర వైద్యాధికారి జి.నగేష్‌ఎడ్డి అన్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిలా అంధత్వ నివారణ సంస్థ అవగాహన సదస్సులు, అవగాహన ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజలలో నేత్ర దానంపై అవగాహన ప్రాముఖ్యత కల్పిస్తూ ఈ కార్యక్రమంలో భాగంగా కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో నేత్ర దానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలందరూ మరణాంతర నేత్ర దానం చేసేందుకు ముందుకు వచ్చి ఇద్దరు అంధులకు చూపును ఇచ్చే విధంగా ముందుకు రావాలని జిల్లా అంధత్వ నివరాణ సంస్థ నేత్ర వైద్య అధికారి పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని ముఖ్యంగా కార్నియా అంధత్వం ప్రాముఖ్యతను గుర్తించి నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని ఉద్దేశ్యంతో ప్రతి ఏడాది ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు ఈ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేత్రదానంపై అవగాహన సదసుసలు, అవగాహన ర్లాఈలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 39వ నేత్రదాన పక్షోత్సవాలు ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు జరుగనున్నట్లు తెలిపారు. ఈ కారక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ మోహనరావు, నేత్ర వైద సహాయకురాలు మౌళిక, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## గర్భిణీలకు సామూహిక సీమంతాలు



గరుగుబిల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని విధిగా తీసుకోవాలని అదేవిధంగా సంపూర్ణ పోషణ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని పార్వతీ పురం మన్యం జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.ఎస్.రాణి వెల్లడించారు. సంపూర్ణ పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం (2)లో గర్భిణీలకు సామూహిక సీమంతాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు నిర్వహించిన సామూహిక సీమంతాలు కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు జాకెట్ ముక్కలు, పండ్లు, స్వీట్లు, ప్రాజెక్టు డైరెక్టర ఎం.ఎస్.రాణి, కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి తదితరులు అంద జేశారు. అనంతరం జరిగిన సమావేవంలో ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ ఈ నెల ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు పౌష్టికాహార నిర్వహణపై మహిళా, శిశు సంక్షేమశాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కె.రాజేశ్వరి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రౌతు లక్ష్మి, పి.అరుణ, అంగన్వాడీ వర్కర్లు పి.కృష్ణవేణి, ఆర్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బి.వి.పురంలో మొక్కలు నాటే కార్యక్రమం



గరుగుబిల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామంలో సోమవారం బారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల తెలుగుయువత అధ్యక్షుడు బొత్స జగదీష్ జనసైనికులతో కలిసి గ్రామంలోని మంచినీటి చెరువు గట్టుపై మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ జనసేనాని ఆశయ సాధనకు కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా జనసైనికులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి పర్యావరణ పరిరక్షణకు పాటుపడటం అభినందనీయమని పేర్కొన్నారు. పలువురు జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ పుట్టినరోజు సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొత్స శంకరరావు, సుమన్, పాల్,రాజు, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే పవన్ కళ్యాణ్ లక్ష్యం : లోకం మాధవి



నెల్లిమర్ల, సెప్టెంబరు 3 ప్రభాతవార్త : ప్రజల సంక్షేమమే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ లక్ష్యమని ఎంఎల్ఎ లోకం నాగమాధవి అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో సోమవారం రాత్రి జనసేన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పార్టీ నాయకుడు ఎం.ఎం.నాయుడు తన స్వంత సొమ్ముతో సమకూర్చిన దుప్పట్లును ఎంఎల్ఎ నాగమాధవి చేతుల మీదుగా 150 మంది పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం ఆదర్శనీయమని అన్నారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించేందుకే పవన్ కళ్యాణ్ రాజకీయ రంగంలో అడుగుపెట్టారని, ఆయన నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాష్టంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తున్నదని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జనసేన నాయకుడు రవ్వా నాని, జరజాపుపేట నాయకులు ఎం.ఎం.నాయుడు, ఎం.అప్పన్న, నల్లి బంగారు చంద్రశేఖర్, తుమ్ము వెంకటరమణ, డొంక కృష్ణ, సుంకర ముత్యాలనాయుడు, బోని వెంకటరమణ, టిడిపి నాయకులు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, కాళ్ల రాజశేఖర్, కాళ్ల సత్యవతి, మద్దిల శ్రీను, పోలుబోతు సత్యనారాయణ పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి : ఎస్ఐ



రామభద్రపురం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు మండప నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసులు అనుమతులు తీసుకోవాలని రామభద్రపురం ఎస్.ఐ వెలమ ప్రసాద్ తెలిపారు. జిల్లా ఎస్పీ సూచనల మేరకు ఉత్స వాలకు ముందుస్తుగా ఆన్‌లైన్‌లో అనుమతులు పొందాలని సూచించారు. డిజె సౌండ్స్, మందుగుండు సామాగ్రి వాడకానికి కూడా అనుమతులు ఉండాలన్నారు. అలాగే నిమజ్జన సమయంలో కమిటీ బాధ్యతగా వ్యవహరించి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.

## డాక్టర్ అచ్చయ్యనాయుడుకు మదర్ థెరిసా సేవా పురస్కారం



గజపతినగరం, సెప్టెంబరు 3 ప్రభాతవార్త : స్థానిక పురిటిపెంట న్యాకాలనీకి చెందిన డాక్టర్ సామిరెడ్డి అచ్చయ్యనాయుడుకు మదర్ థెరిసా సేవా పురస్కారం లభించింది. అమెరికాకు చెందిన డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ ఈ అవార్డుకు తనను ఎంపిక చేసినట్లు మంగళవారం అచ్చయ్యనాయుడు విలేకర్లకు తెలిపారు విశాఖపట్నం జిల్లా గ్రంధాలయంలోజరిగిన ఓ కార్యక్రమంలో ఈ అవార్డు ప్రధానం చేసినట్లు తెలిపారు. గడిచిన పార్లమెంటు ఎన్నికల్లో అచ్చయ్యనాయుడు విజయనగరం పార్లమెంటుకు సమాజ్ వాదీ పార్టీ అభ్యర్ధిగ కూడా పోటీ చేశారు. ఈ అవార్డు దక్కడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## వైద్య పరికరాలు పంపిణీ



బలిజిపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : బలిజిపేట ప్రాథమిక కేంద్రానికి స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా సౌజన్యంతో కొనుగోలు చేసిన రూ.7,99, 676ల వైద్య పరికరాలు మంగళవారం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాంకు అధికారులకు ఆయన సభా ముఖంగా అభినందనలు తెలిపారు. ఆసుపత్రి రోగులకు అవసరమైన విశ్రాంతి కుర్చీలు, రెండు కంప్యూటర్లు, ఫ్రిడ్జ్, స్ట్రేచర్ల, టేబుళ్ళ, కుర్చీలు బ్యాంకు సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం వైద్య రంగానికి అత్యధిక శాతం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలు నమ్మక ముంచుకుని ప్రతి అవసరానికి ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించాలన్నారు. వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని కోరారు. ఈ కార్యకమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ ఓ.జగన్మోహనరావు, డిపిఎంవో రఘు, వైద్యాధికారులు క్రాంతి కిరణ్మయి, మాధురి, తహాశీల్దార్ జనార్ధన్, ఎం.పిడివో విజయలక్షిక్మ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో స్ఫూర్తిదాతలు కావాలి : జనసేన పిలుపు



చీపురుపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : రక్తదానం చేసి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి దాతలు కావాలని చీపురుపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షుడు విసిరిగి శ్రీనివాసరావు అన్నారు. చీపురుపల్లి మండల పత్తికాయపాలవలస గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాన్ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని మంగళవారం కూడా రక్తదానం నిర్వహించిన శిబిరంలో ఆయన పాల్గొని రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో మెగా ఫ్యామిలీ ఆశయాలకు ప్రతి ఒక్క యువత అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బైరెడ్డి మధు, జి.బాస్కరరావు, చీపురుపల్లి జనసైనికులు వీర మహిళలు ప్రతి గ్రామ గ్రామ ఇంటింటి సేవా కార్యక్రమాలు చేడం వారి సేవా దృక్పదానికి నిరదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మధ్యలో భారీ గుంత.. పూడ్చివేసిన అధికారులు

- వార్త ప్రభావం



ఆముదాలవలస, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : ఆముదాలవలస పట్టణానికి సమీపంలో పార్వతీశునిపేట జంక్షన్ వద్ద అలికాం-బత్తిలి ఏబీ రోడ్డుపై ఏర్పడిన భారీ గొయ్యిను ఆర్ అండ్‌బి అధికారులు మంగళవారం పూడ్చివేశారు. రోడ్డు మధ్యలో భారీ గుంత అనే కథనం వార్త దినపత్రికలో గత నెల 19న ప్రచురితం కావడంతో స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ స్పందించారు. రోడ్డు మధ్యలో గొయ్యిను కప్పాలని ఆర్అండ్‌బి అధికారులకు ఆదేశించారు. ప్రధాన జంక్షన్ వద్ద భారీ గొయ్యిను అధికారులు కప్పి వేశారు. ఈ గొయ్యి కారణంగా వాహనదారులు పలు ప్రమాదాలకు గురయ్యేవారు. జిల్లా కేంద్రానికి ఎటువంటి ట్రాఫిక్ అంత రాయం లేకుండా తక్కువ సమయంలో చేరుకునేందుకు ఈ రహదారి మార్గాన చాలా వాహనాలు ప్రయాణాలు చేస్తుంటాయి. ఎంతో రద్దీగా ఉండే ఈ రహదారిపై భారీ గొయ్యి కారణంగా వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వాహనదారుల ఇబ్బందులను గుర్తించి ఈ సమస్యలను గోతుల మయం... ఆసుపత్రి పాలవుతున్న బాధితులు వార్తలో ప్రచురితం కావడంతో సంబంధిత శాఖ స్పందించింది. జంక్షన్‌లో ఏర్పడిన గోతిని యంత్రాల సహాయంతో తాత్కాలికంగా పూడ్చివేశారు. దీంతో వాహనదారులు, ప్రయాణీకుల కష్టాలకు వెసులుబాటు కలిగిందని ప్రభాతవార్తపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సంతబొమ్మాళిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : మండల కేంద్రం సంతబొమ్మాళిలో మంగళవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు జరిగాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి పి.వి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఈ కార్యక్రమం నిర్వహించింది. ముందుగా ప్రధాన రహదారి ఆనుకుని ఉన్న ముళ్ల పొదలను తొలగించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం కూడలి నుంచి పాలేశ్వర స్వామి ఆలయం వరకు పేరుకుపోయిన చెత్తకుప్పలను పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ట్రాక్టర్‌తో డంపింగ్‌యార్డుకు తరలించారు. రహదారి పక్కన చెత్త కుప్పలు వేయరాదని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంను పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు, పంచాయతీ విస్తరణాధికారి గోపాలరావు పంచాయతీ కార్యదర్శి రాధా రాణి దగ్గరుండి పర్యవేక్షణ చేశారు.

## సక్రమంగా పౌష్టికాహారం అందించాలి



వీరఘట్టం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, చంటి పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఎంపీడీఓ వై.వెంకట రమణ అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార వారోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో గర్భిణీలను గుర్తించి వారి పేర్లు రికార్డులో పొందుపర్చి పోషకాహారాన్ని అందించాలన్నారు. అలాగే ఎప్పటికప్పుడు వైద్యాధికారులు సలహాలు తీసుకోవాలని గర్భిణీలకు వివరించాలని కార్యకర్తలకు ఆదేశించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పి.ఉమామహేశ్వరి, ప్రదీప్‌కుమార్, సూపర్‌వైజర్లు జనార్ధన రావు, శాంతికుమారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎన్.రాజేశ్వరి, జె.జ్ఞానమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

### జీతాలు అందక మృత్యువాత పడుతున్న

## అంబేద్కర్ గురుకుల పాఠశాల పార్ట్‌టైం ఉపాధ్యాయులు





రాజాం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పార్ట్‌టైం ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న వారికి గత నాలుగు నెలల నుంచి వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులతో చిదిగిపోతున్నామని, అలాగే మృత్యువాత పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. చాలా చోట్ల పని చేస్తున్న సిబ్బందికి సరైన సమయానికి జీతాలు అందకపోవడంతో కుటుంబ బాధలతో సహా ఆరోగ్యపరంగా నానా అవస్థలు పడుతు న్నారు. మన్యం జిల్లా కృష్ణారావుపాలెం గురుకుల పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలుగా సేవలందిస్తున్న వి.వెంకటరమణ జ్వరం వచ్చి సరైన సమయంలో వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులతో సతమతమై ఆసుపత్రి ఖర్చులకు డబ్బులు లేకపోవడంతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. అలాగే అదే జిల్లాకు చెందిన జోగన్నపేట గురుకుల పాఠశాలలో మరో గణిత ఉపాధ్యాయుడు కొల్ల రవికి బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకోవడం కోసం వేతనాలు అందక ఆసుపత్రిలో బిల్లులు కట్టే స్తోమత లేకపోవడంతో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. అసలే మావి మధ్యతరగతి కుటుంబాలు. అందులో మా ఉద్యోగాలకు భద్రత లేదు. మేము పని చేస్తేనే వేతనం, అందులోనూ ప్రతినెల అందవల్సిన వేతనాలు అందడం లేదు. అనారోగ్యం పాలైతే మాకు ఆదుకునే నాథుడే ఉండడు. రాష్ట్రంలో పలు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పార్ట్‌టైం ఉపాధ్యాయులుగా పని చేస్తున్న మాకు రావల్సిన వేతనాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, అదే విధంగా రాష్ట్ర సాంఘిక శాఖమంత్రి డోల వీరంజనేయులు, సోషల్ వెల్ఫేర్ అధికారులు స్పందించి మాకు అందజేయవల్సిన బకాయి వేతనాలను వెంటనే ఇప్పించవల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్ఎస్‌టి సంస్థ ఆధ్వర్యంలో పలు ఆర్థిక అంశాలపై అవగాహన



కొత్తూరు/హిరమండలం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : మండలంలోని కిట్టాలపాడు గ్రామ పంచాయతీకి చెందిన మారుమూల గిరిజన గ్రామం పూనుపేటలో మంగళవారం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (ఎస్ఎస్‌టి) స్వచ్ఛంద సేవా సంస్థ, కర్నూలుకు చెందిన కౌన్సిలర్లు వెంకటేశ్వరరావు, గోపి, హేమలతలు మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివశిస్తున్న గిరిజన మహిళలకు, రైతులకు బ్యాంకింగ్ విధానాలు, ఏటీఎం వినియోగం వలన కలిగే ప్రయోజనాలపై మహిళలకు, రైతులకు అవగాహన కల్పించారు. వీటితో పాటు ఇన్సురెన్స్ క్లెయిమ్ చేసుకునే విధానాలపై అవగాహన కల్పించారు. అలాగే బ్యాంకు ఖాతాలు కలిగిన ప్రతి ఒక్కరూ నామినీ పేరును విధిగా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఎస్ఎస్‌టి సంస్థ కౌన్సిలర్లు అవగాహన కార్యక్రమానికి హాజరైన సభ్యులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం, హిరమండలం సిబ్బంది, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ కౌన్సిలర్లు పి.వెంకటేశ్వరరావు, డి.గోపాలరావు (గోపి) పుట్రేపు హేమలతలతో సహా కిట్టాలపాడు పంచాయతీ వార్డు సభ్యులు సింగుపురం గౌరమ్మ, వెలుగు గ్రామైక్య సంఘం సహాయకులు (విఓఏ) పొందూరు జోగారావులతో సహా పలువురు స్వయం సహాయక సంఘ సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సరస్వతి గ్రంథాలయానికి గ్రంథాలు సమర్పణ



పాతపట్నం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : పాతపట్నం మండలం రౌతు లక్ష్మీపురం గ్రామంలో గల జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీకాకుళం వారి సరస్వతి పుస్తక నిక్షిప్త కేంద్రానికి రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కామక త్రినాధరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు విలువైన గ్రంథాలు, విద్యార్థులకు, పాఠకులకు అవసరమైన కుర్చీలు, క్యారం బోర్డు సమర్పించారు. ముఖ్యఅతిథులుగా స్థానిక సర్పంచ్ ప్రతినిధి అంపోలు మధుబాబు, స్థానిక ఎంపీటీసీ ప్రతినిధి రెడ్డి వెంకటరావు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, కంప్యూటర్, పాఠకులకు అవసరమైన అన్ని మతాలకు సంబంధించిన మత గ్రంథాలు ఉన్నాయి. వీటిని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉమా బర్రి, మాజీ ఎంపీటీసీ గోర్ల సంజీవరావు, యారుబాటి సన్యాసి, అంపోలు మన్మధరావు, సురవరపు లోకేశ్వరరావు, బిడిసి నిర్వాహకులు కోయిభర్త కోటేశ్వరరావు, బొంగు శ్రీరాములు, బొంగు రామారావు, పారశెల్లి కోటేశ్వరరావు, ఏనుగుతల సురేష్, పాఠకులు పాల్గొన్నారు.

## కొండ చిలువ హతం



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : మండలంలో గల కొండపేట గ్రామంలో కొండ పక్కన ఓ వీధిలో గల పశువుల శాలలోకి సుమారు 10 అడుగుల పొడవు ఉన్న కొండ చిలువ మంగళవారం సంచరించింది. దీంతో పక్షులు, లేగదూడలు, కోళ్లు బెదురుతుండగా గ్రామంలో యువకులు చూసి దానిని పెద్ద కర్రతో కొట్టి హతమార్చారు. గత 15 రోజులుగా మూడుసార్లు వివిధ రకాల పాములు వంశధార కాలువ నుంచి వస్తున్నాయని, నిత్యం పాముల వల్ల ఎప్పుడు ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## చదువులతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- సీనియర్ న్యాయవాది అప్పలనాయుడు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : బాలికలు చదువులతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తద్వారా నేరాలను, అన్యాయాలను ఎదుర్కోవడం సులభతరమవుతుందని సీనియర్ న్యాయవాది వెలమల అప్పల నాయుడు అన్నారు. స్థానిక ఎస్‌జిబి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థినిలతో నిర్వహించిన చట్టాలపై అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగపరంగా బాలల రక్షణకు పలు చట్టాలు ఉన్నాయని వాటిని తెలుసుకుని విద్యార్థినులను చైతన్యవంతులు చేయవల్సిన ఆవశ్యకత ఉందని ఆయన పేర్కొన్నారు. లైంగిక వేధింపులకు సంబంధిచి ఫోక్సో చట్టం చాలా శక్తివంతంగా పని చేస్తోందని వాటికి సంబంధించిన శిక్షలు పలు అంశాలను ప్రస్తావించారు. నేరం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా ఫిర్యాదు చేస్తే సత్వర న్యాయం జరిగే అవకాశం ఉంటుందని తెలియజేశారు. అలాగే బాల కార్మిక చట్టం గూర్చి వివరించారు. త్వరలో ఇక్కడ విద్యార్థినిలకు చట్టాలపై చైతన్యవంతం చేసే దిశగా తమ న్యాయవాదుల బృందంతో న్యాయ విజ్ఞాన సదస్సును ఈ పాఠశాలలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. సభాధ్యక్షులురాలు ప్రధానోపాధ్యాయిని సిహెచ్.రమాదేవి తన ప్రసంగంలో రోడ్డు భద్రత మరియు బాల్య వివాహాలకు సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయవాది అప్పలనాయుడును పాఠశాల సిబ్బంది దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై మహిళలు శ్రద్ధ చూపాలి

ఏపీఎం పైడి కూర్మారావు



ఆముదాలవలస, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : మహిళా సంఘాలు కేవలం ఆర్థిక అంశాలకే పరిమితం కాకుండా, సామాజిక అంశాలపై శ్రద్ధ చూపాలని వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఏపీఎం పైడి కూర్మారావు మహిళలకు సూచించారు. మంగళవారం రామచంద్రాపురం పంచాయతీలో గల పొన్నాంపేటలో గాలాల హేమలత అధ్యక్షతన జరిగిన గ్రామసంఘం నెలవారీ షెడ్యూల్ ప్రకారం జరుగుతున్న పాలకవర్గ సమావేశంనకు హాజరై మాట్లాడారు. మహిళా సంఘాలు సమావేశాల నిర్వహణ, పొదుపులు చేయడం, అవసరం మేరకు అప్పు తీసుకుని ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం, పారదర్శకంగా పుస్తక నిర్వహణతో పాటు సామాజిక అంశాలపై ఎక్కువగా శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీరు, మురుగునీటి కాలువల నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల ఉపయోగం, వన సంరక్షణలో భాగంగా మొక్కలు నాటి సంరక్షించడం, ప్రకృతి వ్యవసాయం, పెరటి తోటల అభివృద్ధి, ఔషధ మొక్కల పెంపకం, ఆరోగ్యం, ఆడపిల్లల విద్య, పౌష్టికాహారం, జండర్ తదితర అందరికీ ఉపయోగపడే అన్ని అంశాల మీద సంపూర్ణ అవగాహన కలిగి ఉండి ఆచరించాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం లీడర్లు కె.మీన, జి.భవానితో పాటు వీఓఏ గాయత్రి, క్లస్టర్ కోఆర్డినేటర్ రామప్పుడు, మహిళా రైతు సంఘాల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం బాధితుడికి వైఎస్ఆర్‌సీపీ ఆర్థిక సాయం

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌ఫార్మా కంపెనీలో ఇటీవల జరిగిన ప్రమాదంలో మండలం చెట్లతాండ్ర గ్రామానికి చెందిన పంగ శ్రీనివాసరావు గాయపడడంతో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ తరపున మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ చేతుల మీదుగా బాధితుడికి ఒక లక్ష రూపాయల చెక్కును పార్టీ తరపున ఇవ్వడం జరిగింది. గాయాల నుంచి త్వరగా కోలుకోవాలని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశిస్తున్నారని నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ బాధితుడికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ ఎం.శ్రీరామ్మూర్తి, కోటబొమ్మాళి జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, కోటబొమ్మాళి ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పంగ రామయ్య, పంగ అప్పన్న, మార్పు నాగభూషణరావు, పి.రామకృష్ణ, కొన్న శ్రీరాములు, కళింగపట్నం నాగరాజు, జి.చంద్రరావు, సుబ్బారావు, అన్నెపు రామారావు, చిన్ని జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చట్టాలపై అవగాహన సదస్సు



జలుమూరు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల జలుమూరులో ప్రభుత్వ చట్టాలపై అవగాహన సదస్సును హెచ్ఎం ఇప్పిలి వేణుగోపాల రావు అధ్యక్షతన మంగళవారం జరిపారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎన్.వాసంతి మాట్లాడుతూ నిత్య జీవితంలో చట్టాలు, ఆవశ్యకత ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలవేణి, రాధిక, సుశీల, ఉజ్వల, ప్రభావతి, శ్రీదేవి, లక్ష్మీ పాల్గొన్నారు.

## ఇంజక్షన్ వికటించి వ్యక్తి మృతి



ఆముదాలవలస, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : ఆరోగ్యం బాగోలేదంటూ ఓ ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ వద్దకు పట్టణానికి చెందిన తెలుకల గణేష్ (32) వ్యక్తి వైద్య సేవలకు వెళ్లగా వైద్యుడు ఇచ్చిన ఇంజక్షన్ వికటించి వ్యక్తి మృతికి దారి తీసింది. మృతుని తల్లి ద్రౌపది ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టి.గణేష్ మృతికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మందసకు చెందిన గణేష్ కొన్నాళ్లుగా రాత్రి సమయాల్లో బంగారం షాపుల కాపలా మైత్రీ పోలీసుగా కొనసాగుతు న్నారు. సోమవారం సాయంత్రం ఒంట్లో బాగోలేదని పోలీస్ స్టేషన్ సమీపంలో ప్రైవేటు మెడికల్ ప్రాక్టీస్ చేస్తున్న వైద్యుడు వద్దకు వైద్య సేవ కోసం వెళ్లాడు. మృతునికి ఐ.వి.(నరం) ఇంజక్షన్ డోస్ ఎక్కువ అవ్వడంతో స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే పట్టణంలో గల ప్రైవేటు హాస్పిటల్‌కి తరలించి చూపించగా తమ వల్ల కాదని శ్రీకాకుళం తీసుకుపోవాలని అక్కడ వైద్యులు సూచించడంతో శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఇంజక్షన్ పవర్‌ఎక్కువ కావడంతో గణేష్ మృతి చెందాడని తల్లి ద్రౌపది ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాబూరావుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గణేష్ మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం మంగళవారం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

**వివరాలు సేకరించిన పోలీసులు :** మైత్రి పోలీసు గణేష్ ఇంజక్షన్ వికటించి మృతి చెందిన నేపథ్యంలో క్లూస్‌టీం పోలీసులు మంగళవారం ఉదయం ప్రైవేటు ప్రాక్టీషనర్ బగాన బాబూరావు క్లీనిక్‌ను పరిశీలించి ఆయన వినియోగించిన ఇంజక్షన్ దాని సామర్థ్యం ఇతర వివరాలను సేకరించారు. రాత్రి గణేష్ మృతి చెందడంతో పోలీసులు క్లీనిక్‌కు తాళాలు వేసి పోలీసులు పట్టుకుని వెళ్లినట్లు సమాచారం. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## విద్యార్థులకు పవన్ కళ్యాణ్ జన్మదిన కానుకలు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకుని మంగళవారం మండలంలో గల దంత గ్రామానికి చెందిన ప్రాథమికోన్నత పాఠశాలలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు పాగోటి అనిల్‌కుమార్, జిల్లా కార్యదర్శి పల్లి కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, కాంపాస్ పెట్టెలు, వ్రాత అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. అలాగే పాఠశాల ఆవరనలో జనసైనికులు, విద్యార్థులు, ఉపాధ్యా యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గొండు నారాయణరావు మాట్లాడుతూ పాఠశాల పట్ల అభిమానంతో గడచిన రెండు సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్న పవన్‌కళ్యాణ్ అభిమానులను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకుడు లండ పవన్, కార్యవర్గ సభ్యులు సోమేష్, అప్పలరాజు, రారామావు, టీడీపీ నాయకుడు శిమ్మ వెంకటరావు, గ్రామపెద్దలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల ఏర్పాటుపై సమీక్ష



బూర్జ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త బూర్జ : తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ టి.ఈశ్వరమ్మ మంగళవారం పోలీస్, అగ్నిమాపక, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈనెల 7వ తేదీన నిర్వహించనున్న గణేష్ ఉత్సవాలకు సంబంధించి మండపాల ఏర్పాటు చేస్తున్న కమిటీ సభ్యులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో పరిశీలించి సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు జారీ చేయడం కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండపాల వద్ద డీజె ఏర్పాటు చేయటం, బాణా సంచా కాల్పులు జరపటం వంటి కార్యక్రమాలను నిషేధించెందుకు నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ ఉత్సవాల్లో ఇటువంటి అఘాయిత్యాలు జరగకుండా ప్రశాంతంగా చర్చించారు. ఎస్ఐ ఎం.ప్రవళిక, ఫైర్ ఎస్సై సర్వేశ్వర రావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఏఈ అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



### ఫార్మా కంపెనీలో మృతి చెందిన కుటుంబాలకు

## రూ.5 లక్షలు ఆర్థిక సాయం : మాజీ స్పీకర్ తమ్మినేని

### మృతుని కుటుంబానికి చెక్కును అందజేత.. పార్టీ అండగా ఉంటుందని హామీ



ఆముదాలవలస/పొందూరు, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : విశాఖపట్నం అచ్యుతాపురం ఎన్‌సీఏ ఫార్మా కంపెనీలో గత నెలలో జరిగిన ప్రమాదంలో సుమారు 17 మంది ప్రాణాలు పోయిన విషయం విధితమే. ఆ కుటుంబాలను వైఎస్సార్ పార్టీ మానవతా ధృక్పదంతో ఆదుకుంటుందని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పొందూరుకు సంబంధించి హంస ప్రశాంత్ అనే వ్యక్తి సెజ్ ప్రమాదంలో చనిపోయారు. ఆ కుటుంబానికి పార్టీ తరపున 5లక్షల చెక్కును సోమవారం మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అందజేశారు. పార్టీ అండగా ఉంటుందని ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు తమ్మినేని చిరంజీవినాగ్, ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్, కోట గోవిందరావు, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, వైస్ ఎంపీపీ వందాన వెంకటరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాడాన సునీల్, జిల్లా మహిళా కన్వీనర్ కూన రవణమ్మ తదితర వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : ప్రైవేటు పాఠశాలలకు మించి ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశా లలో విద్యార్థులకు అన్ని మౌళిక సదుపాయాలతో పాటు అర్హత కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని మండలంలో గల చలమయ్యపేట ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యర్నాగుల వాసుదేవరావు అన్నారు. మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్న విద్యను గ్రామస్తులు చూసి అభినందనలు తెలిపారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలు కంటే ప్రభుత్వ పాఠశాలలో శుభ్రమైన మరుగుదొడ్లు, చక్కనైన తరగతి గదులు, విద్యార్థులు కూర్చోవడానికి ఆధునీకరణమైన బెంచీలు, పాఠశాలకు విద్యుత్, ఫ్యాన్లు, ఆహ్లాదకరమైన వాతావరణంలో తమ గ్రామ పాఠశాల ఉందని గ్రామస్తులు ఆనందరం వ్యక్తం చేస్తున్నారు. నాడు-నేడు ఫేజ్2 నిధులతో పాఠశాల ఇంత అభివృద్ధి చేయడానికి కారణమైన హెచ్ఎం వాసుదేవరావుకు గేదెల వీరన్నస్వామితో పాటు పలువురు అభినందనలు తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆరోపించడం సరైనది కాదు



పాతపట్నం, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త : పాతపట్నం మండలం ప్రహరాజుపాలెం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబరు ఆరులో ఒకటి తనకు ఎకరా 51 సెంట్లు స్థలం ఉన్నట్లు పాతపట్నం చెందిన నారంశెట్టి మహేశ్వరరావు అన్నారు. సోమవారం పలు ప్రచార మాధ్యమాల్లో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆరోపించడం సరైనది కాదని ఆయన అన్నారు. వంశపారంపర్యంగా తనకు ఈ స్థలం వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే తెలిపిన విధంగా సర్వేనెంబర్ 7కు సంబంధం లేదని ఆయన అన్నారు. గతంలో అటవీ శాఖ అధికారులు హద్దులు తప్పుగా వేయడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి అనంతరం సర్వే చేయించడం జరిగిందన్నారు. ఇటీవల సర్వే అధికారులు సర్వే చేసి తన భూమికి సంబంధించిన హద్దులను వేసినట్లు ఆయన పేర్కొన్నారు. అధికారులు ఇచ్చిన సర్వే హద్దులు ప్రకారం నా భూమిని స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గారు ఇతర పార్టీల నాయకులు ఆక్రమణకు పాల్పడినట్లు చెప్పడం సరికాదని ఆయన అన్నారు. నా యొక్క భూమికి ఉండవలసిన అన్ని రకాల దస్త్రాలను ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే అనుమతులు లేకుండా గ్రావెల్ తరలించారని మాజీ ఎమ్మెల్యే ఆరోపిస్తూ రాజకీయాలు చేయడం తగదని అన్నారు.

## జిల్లాలో కురిసిన వర్షాల నష్టంపై నివేదికలివ్వండి

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




శ్రీకాకుళం, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త : తుఫాను కారణంగా జిల్లాలో కురిసిన భారీ వర్షాలతో ఎక్కడైనా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు నష్టం వాటిల్లినా, పంట నష్టం జరిగినా వెంటనే నివేదించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి మంగళవారం సాయంత్రం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడారు. మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకూ 306 హెక్టార్లలో పంట నష్టం, నీటి పారుదల శాఖ పరిధిలో రూ.30 లక్షలు అస్థి నష్టం జరిగిందని, కరెంట్ పోల్ పడిపోయిన కారణంగా ఏపీఈపిడిసిఎల్ కు రూ.2 లక్షలు అస్థి నష్టం సంభవించాయన్నారు. నాలుగు ఇళ్లు, రెండు చోట్ల కల్వర్టు దెబ్బ తిన్నట్లు గుర్తించామన్నారు. కంటెంప్ట్ కేసులు కోర్టులో నమోదైన వెంటనే చొరవ తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఆయా శాఖలకు సంబంధించిన కోర్టు కేసులను ప్రతిరోజు పరిశీలించాలన్నారు. అలసత్వం వహిస్తే ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని ప్రతీ శాఖ వారి పరిధిలోని కోర్టు కేసుల జాబితాను తయారు చేసుకోవాలని, ప్రతి కోర్టు కేసుకు సంబంధించి ఈ ఆఫీస్ ఫైలు ఉండాలని, పేరా వైజ్ రిమార్క్స్ అప్లోడ్ అవ్వాలని, అలాగే సంబంధిత జీపికి మెయిల్ ద్వారా కూడా పంపాలని స్పష్టం చేశారు. కోర్టు కేసుల గురించి ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించాలని నిర్ణయించారు. తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలని, బీ.ఎల్.ఓలు ఇంటింటికి వెళ్లి విచారణ చేయాలన్నారు. ఈ పంట నమోదుకు సెప్టెంబర్ 15 వరకు మాత్రమే సమయం ఉందని, ఈ లోగా పంట వివరాలు నమోదు చేయాలని, ఎరువుల కొరత అనే మాట వినిపించరాదన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లాలో అక్టోబర్ 2 నాటికి అన్నీ పూర్తి కావాలని అధికారులకు స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ పై మాట్లాడుతూ జ్వరాలు అదుపులోకి రావకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. డెంగీ కేసులు నమోదు కారాదని, రోగ నిర్ధారణకు అవసరమైన కిట్లు కొనుగోలు చేయాలని ముఖ్యంగా పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి అప్పారావు, జిల్లా పరిషత్ సీఈవో ఎం.వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ పీడీ బి.శాంతి శ్రీ, జిల్లా వ్యవసాయ శాఖాధికారి కే.శ్రీధర్, ఉద్యానవన శాఖాధికారి ప్రసాద్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు జయరాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బి.మీనాక్షి అన్ని మండల తహశీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే నైతిక విలువలు పెంపొందించుకోవాలి

చీపురుపల్లి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : విద్యార్థి దశలోనే విద్యార్థులు నైతిక విలువలను పెంపొందించుకుని మంచి విజ్ఞానాన్ని అర్జించాలని విశాఖపట్నం సర్వేజనా పౌండేషన్ వ్యవస్థాపకుడు ఎ.సన్యాసిరావు అన్నారు. మంగళవారం స్థానిక సత్యారావు డిగ్రీ కాలేజ్, మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఆశయ యూత్ అసోసియేషన్, సర్వేజన పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించే విధంగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం సర్వేజన పౌండేషన్ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు కింతలి సన్యాసిరావు ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు వ్యక్తిత్వం వికాసం, నైతిక విలువలపై క్షుణ్ణంగా విరించారు. అనంతరం రెండో తరగతి విద్యార్థులు పద్యం చదువు సైకిల్ తొక్కు అనే నినాదంతో పాఠశాలకు ఉచితంగా సైకిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యారామ డిగ్రీ కాలేజ్, ఎస్.ఎస్.ఎస్. పి.వో ముకుందరావు, ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

4-9pg10.qxd:4-9pg10.qxd 1/1/02 6:11 AM Page 1





### లీగ్ ఆఫ్ లెజెండ్స్‌లో..

## వేలంలో అత్యంత ఖరీదైన ప్లేయర్స్

**ఢిల్లీ:** లెజెండ్స్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మూడో సీజన్ ఈ నెల 20 నుండి ప్రారంభం కాబోతోంది. అక్టోబరు 16వ తేదీ వరకూ జరిగే ఈ టోర్నీలో మొత్తం 6 జట్లు తపడనున్నాయి. ఈ ఆరు జట్ల మధ్య మొత్తం 25 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లకు జమ్మూ, శ్రీనగర్, జోధ్‌పూర్, సూరత్‌లోని స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ టోర్నమెంట్ కోసం తాజాగా వేలం నిర్వహించారు. ఆరు ఫ్రాంచైజీల మధ్య జరిగిన ఈ వేలం పోటీలో 5గురు ఆటగాళ్లు 50 లక్షల రూపాయలకు పైగా పలికారు. ఈ లెంజ్స్ లీగ్ వేలంలో శ్రీలంక లెఫ్టార్మ్ పేసర్ ఇసురు ఉదానా అత్యధిక మొత్తాన్ని పొందాడు. 61.97 లక్షల రూపాయలు అర్బన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ దక్కించుకుంది. 2020 ఐపీఎల్‌లో ఆడిన ఉదానా రాయల్ ఛాలెంజర్స్ బెంగెళూరు నుండి కేవలం 50 లక్షలు రూపాయలు మాత్రమే అందుకున్నాడు. ఇక వెస్టిండీస్ ఓపెనర్ చాడ్విక్ వాల్టన్ ఈ సారి అర్బన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ 60.30 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ డేనియల్ క్రిస్టియన్ ప్రపంచంలోని అనేక లీగ్‌లలో ఆడిన అనుభవం ఉంది. ఇప్పుడు లెజెండ్స్ లీగ్‌ను ఆశ్రయించిన డేనియల్‌ను మణిపాల్ టైగర్స్ 55.95 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ రాస్ టేలర్‌ను కొనుగోలు చేసేందుకు పలు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపాయి. చివరకు కోణార్క్ సూర్యస్ ఒడిశా జట్టు 50.34 లక్షల రూపాయలకు దక్కించుకుంది. టీమిండియా పేసరన35 ఏళ్ల ధవల్ కులకర్ణిని 50 లక్షల రూపాయలకు ఇండియా క్యాఇటల్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది.

### ఐపిఎల్‌లో పాక్ ప్లేయర్స్

## ఒకే మ్యాచ్‌తో ముగ్గురు ఫినిష్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అద్భుతంగా రాణించే ఆటగాళ్లకు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో (ఐపీఎల్) ఎక్కువ డిమాండ్ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే అటువంటి వారు ఎక్కువ కాలం ఐపీఎల్ లో కొనసాగుతారు. ఇదే సమయంలో ఐపీఎల్ చాలా మంది క్రికెటర్లకు గుర్తింపు తీసుకొచ్చిన వేదికగా కూడా మారింది. 2008లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభమైనప్పటి నుండి చాలా మంది క్రికెటర్లు దీని ద్వారా పరిచయం అయ్యారు. వారిలో కొందరు ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో స్టార్ ప్లేయర్‌లుగా కొనసాగుతున్నారు. అలాగే ఐపీఎల్‌లో చాలాఅవకాశాలు వచ్చినప్పటికీ దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయిన ఆటగాళ్లూ ఉన్నారు. అయితే ఈ రెండు కేటగిరీలు కాకుండా ఐపీఎల్‌లో కేవలం ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన క్రికెటర్లు కూడా ఉన్నారు. ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగినప్పటికీ, ఐపీఎల్‌లో మళ్లీ కనిపించ లేదు. అటువంటి వారిలో దాయాది దేశం పాకిస్థాన్‌తో పాటు, దక్షిణాఫ్రికాకు చెందిన స్టార్ ఆటగాళ్లు మాత్రం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఎక్కువ కాలం మ్యాచ్‌ల్లో ఆడలేకపోయారు. ఒకే ఒక్క మ్యాచ్‌తో ఐపీఎల్‌కు దూరమయ్యారు. అటువంటి వారిలో పాకిస్థాన్ క్రికెటర్ ఒకరు. క్రికెట్ ప్రపంచంలో షోయబ్ అక్తర్‌ని రావల్పిండి ఎక్స్‌ప్రెస్ అని పిలుస్తారు. ఈ ఫాస్ట్ బౌలర్ కోల్‌కత్తా నైట్ రైడర్స్ తరపున ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. మొదటి మ్యాచ్‌లోనే గుర్తుండిపోయే ప్రదర్శన ఇచ్చాడు. దిల్లీ డేర్ డెవిల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అక్తర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 11 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. వీరేంద్ర సెహ్వాగ్, ఏబీ డివిలియర్స్ వంటి స్టార్ ఆటగాళ్లను పెవిలియన్ చేర్చాడు. దీని తర్వాత అక్తర్ మరో ఐపీఎల్ మ్యాచ్‌లో ఆడలేకపోయాడు. 2008 ముంబయి పేలుళ్ల తర్వాత పాకిస్థాన్ ప్లేయర్లు ఐపీఎల్‌లో పాల్గొనకుండా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిషేధం విధించింది. మరో పాకిస్థాన్ సక్సెస్‌ఫుల్ టెస్ట్ కెప్టెన్‌గా యూనిస్ ఖాన్ గుర్తింపు పొందాడు. ఐపీఎల్ 2008 సీజన్‌లో యూనిస్‌ను వేలంలో రాజస్థాన్ రాయల్స్ కొనుగోలు చేసింది. యూనిస్ రాయల్స్ తరపున ఒకే ఒక మ్యాచ్ ఆడాడు. ఇక దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ ఆండ్రే నెల్ దూకుడైన బౌలింగ్, తీవ్రమైన స్లెడ్జింగ్‌కు ప్రసిద్ధిచెందాడు. ఈ స్టార్ ప్లేయర్‌ను ఐపీఎల్ తొలి సీజన్‌లో ముంబై ఇండియన్స్ సొంతం చేసుకుంది. అయితే యూనిస్ లాగానే నెల్ కూడా ఒకే ఒక్క మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో 3 ఓవర్లలో 31 పరుగులు ఇచ్చి కేవలం ఒకే వికెట్ పడగొట్టాడు.

# భారత్‌కు మరో కాంస్యం

### ఖాతాలో 15కి చేరిన పతకాలు

### బ్యాడ్మింటన్‌లో కాంస్యం సాధించిన నిత్య




**ఢిల్లీ:** పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్ల జోరు కొనసాగుతోంది. మంగళవారం భారత్ ఖాతాలో మరో కాంస్య పతకం జమ అయింది. బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ ఎస్‌హెచ్6 విభాగంలో ఇండోనేషియా మాజీ ప్రపంచ ఛాంపియన్ రినా లార్లీనాను 2-0తో ఓడించి భారత్ క్రీడాకారిణి సుమతి శివన్ నిత్యాస్రే తన తొలి పారాలింపిక్ కాంస్య పతకాన్ని గెలుచుకుంది. 2022లో టోక్యోలో జరిగిన మహిళల సింగిల్స్ ఎస్‌హెచ్6 విభాగంలో ప్రపంచ ఛాంపియన్‌లో స్వర్ణపతకం సాధించిన టాప్ సీడ్ లార్లీనాను ఈ పారాలింపిక్స్‌లో 21-14, 21-6 తేడాతో కేవలం 23 నిముషాల్లోనే 19 ఏళ్ల నిత్యా శ్రీ కాంత్య పతక పోరులో ఓడించింది.

అంతకు ముందు రోజు మిక్స్‌డ్ డబుల్స్ ఎస్‌హెచ్6 విభాగంలో జరిగిన మ్యాచ్‌లో ఇండోనేషియాతో ఓడిపోయిన నిత్యాశ్రీ తొలి గేమ్‌లో రీనాకు పెద్దగా అవకాశాలు ఇవ్వ లేదు. కాగా పారాలింపిక్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో భారత్‌కు ఇది 5వ పతకం కాగా, ఇప్పటి వరకూ వచ్చిన మొత్తం పతకాల సంఖ్య 15కు చేరింది. వీటిలో 3 స్వర్ణాలు, 5 రజతాలు, 7 కాంస్య పతకాలతో మొత్తం పతకాల పట్టికలో భారత్ ప్రస్తుతం 15వ స్థానంలో ఉంది. కాగా పారాలింపిక్స్‌లో తొలిసారిగా భారత్ షూటర్ అవని లేఖరా స్వర్ణ పతకంతో భారత్‌కు ఖాతా తెరిచింది. తదుపరి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మోనా అగర్వాల్, మనీశ్ నర్వాల్‌లు కాంస్యతంతోను, అనంతరం 100 మీటర్ల రేసులో ప్రీతి పాల్ కంచు మోగించింది. దీంతో పాటు, 200 మీటర్ల టీ 35 పరుగుల పోటీలోనూ ప్రీతి మరో కాంస్యాన్ని కొల్లగొట్టింది. ఇదే సమయంలో పరుషుల హైజంప్ టీ 47లో యంగ్ అథ్లెట్ నిషాద్ కుమార్ రజతం, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఎస్‌హెచ్-1 విభాగంలో రుబీనా ఫ్రాన్సిస్ రజతం సాధించారు. ఇక సోమవారం ఒక్క రోజునే భారత్ ఖాతాలో 7 పతకాలు చేరాయి. పురుషుల బ్యాడ్మింటన్ సింగిల్స్ పసిడి పోరులో ఎఫ్‌ఎల్-3 ఈవెంట్‌లో భారత్ ప్లేయర్ నితేశ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించాడు. అలాగే భారత్‌కు చెందిన డిస్కస్ త్రోయర్ యోగేశ్ కథునియా రజతంతో మెరిశాడు. ఫైనల్స్‌లో 22 ఏండ్ల ఈ అథ్లెట్ డిస్కస్‌ను తొలి ప్రయత్నంలోనే 42.22 మీటర్ల దూరం విసిరాడు. దీంతో ఎఫ్ 56 కేటగిరీలో యోగేశ్ ఈ పతకం సాధించాడు. ఇక తులసీమతి మురుగేశన్ మహిళల సింగిల్స్ బ్యాడ్మింటన్ ఈవెంట్‌లో రజతంతో సత్తా చాటింది. గోల్డ్ మెడల్ మ్యాచ్‌లో తులసి 17-21, 10-21 తో చైనాకు చెందిన యాంగ్ క్విక్సియా చేతిలో ఓడి సిల్వర్‌ను దక్కించుకుంది. మరోవైపు ఇదే ఈవెంట్ ఫైనల్ కంటే ముందు మనీశా రామ్‌దాస్ కాంస్యం ముద్దాడింది. ఇదే సమయంలో ఆర్చరీ మిక్స్‌డ్ టీమ్ కాంపౌండ్ ఓపెన్‌లో పారా ఆర్చర్ జోడీ శీతల్‌దేవి, రాకేశ్‌కుమార్ కాంస్య పతకాన్ని సాధించారు. తాజాగా నేడు నిత్యాశ్రీ బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో కాంస్య పతకం కైవసం చేసుకుంది.




## క్లీన్ స్వీప్‌తో బంగ్లా టెస్ట్ సిరీస్ కైవసం

### సొంత గడ్డపై పాక్ ఘోర పరాభవం

**ఢిల్లీ:** సొంత గడ్డపై పాకిస్థాన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. పసికూన బంగ్లాదేశ్ చేతిలో రెంటు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 0-2 తేడాతో కోల్పోయింది. మంగళవారం రావల్పిండిలో ముగిసిన రెండో టెస్ట్‌లో బంగ్లాదేశ్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. పాక్ క్రికెట్ చరిత్రలో బంగ్లాదేశ్ చేతిలో టెస్ట్ సిరీస్‌ను కోల్పోవడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ తొలి ఇన్నింగ్స్‌లో 274 పరుగులకు ఆలౌటైంది. సైమ్ అయూబ్ 58 పరుగులు, షాన్ మసూద్ 57 పరుగులు, అఘా సల్మాన్ 54 పరుగులు చేసి అర్ధ సెంచరీలతో రాణించారు. బంగ్లా బౌలర్లలో మెహిది హసన్ మిరజ్ 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 26 పరుగులకు 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడగా, లిటన్ దాస్ విరోచితంగా పోరాడి సెంచరీ చేశాడు. ఇదే సమయంలో దాస్‌కు మెహిది హసన్ మిరజ్ 78 పరుగులతో సహకారాన్ని అందించాడు. ఫలితంగా బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 262 పరుగులు చేసింది. పాక్ బౌలర్లలో ఖుర్రమ్ షెహజాద్ 6 వికెట్లు పడగొట్టాడు. తదనంతరం బంగ్లా పేసర్లు హసన్ మహమూద్ (5/43), నహిద్ రాణా (4/44), తస్కిన్ అహ్మద్ (1/40) ధాటికి పాకిస్థాన్ సెండ్ ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ ఇన్నింగ్స్‌లో సైమ్ అయూబ్ 20 పరుగులు, షాన్ మసూద్ 20 పరుగులు, బాబర్ అజామ్ 11 పరుగులు, మొహమ్మద్ రిజ్వాన్ 43 పరుగులు, అఘా సల్మాన్ 47 పరుగులతో రెండంకెల స్కోర్లు మాత్రమే చేశారు. పాక్ నిర్దేశించిన 185 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 4 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. బంగ్లా ఇన్నింగ్స్‌లో జకీర్ హసన్ 40 పరుగులు, షద్మన్ ఇస్లాం 24 పరుగులు, షాంటో 38 పరుగులు, మొమినుల్ హక్ 34 పరుగులు చేసి ఔట్ కాగా, ముష్ఫికర్ రహీం 22 పరుగులు, షకీబ్ అల్ హసన్ 21 పరుగులతో అజేయంగా నిలిచారు. పాక్ బౌలర్లలో మీర్ హమ్జా, ఖుర్రమ్ షెహజాద్, అబ్రార్ అహ్మద్, అఘా సల్మాన్ తలో వికెట్ పడగొట్టారు.



## భారత్ టెన్నిస్ టీమ్‌కు ఎదురు దెబ్బ

### డేవిస్ కప్ టోర్నీకి నంబర్ వన్ దూరం

**ఢిల్లీ:** స్వీడన్‌లో ఈ నెల 14, 15వ తేదీల్లో జరిగే డేవిస్ కప్ టీమ్‌కు భారత్ నెంబర్ వన్ దూరమయ్యాడు. డేవిస్ కప్ టెన్నిస్ మ్యాచ్‌లో భారత్ టీమ్‌లో కీలక పాత్ర కలిగిన సుమిత్ నగాల్ ఈ టోర్నీకి గైర్హాజరు కానున్నాడు. వెన్నుముక గాయంతో సతమతమవుతున్న అతను ఈ ఏడాది వరుసగా రెండోసారి డేవిస్ కప్ టోర్నీకి దూరంగా ఉండాలని తాజాగా నిర్ణయం తీసుకున్నాడు. పాకిస్థాన్‌లో ఫిబ్రవరిలో జరిగిన ఈవెంట్ లోనూ అతను బరిలోకి దిగలేదు. దీంతో రిజర్వ్‌ప్లేయర్‌గా ఉన్న ఆర్యన్‌షాను ప్రధానజట్టులోకి తీసుకున్నారు. అదే విధ:గా మానస్ దామ్మేను స్టాండ్‌బై ప్లేయర్‌గా ఎంపిక చేశారు.

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ తేదీ ఖరారు

**ఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సీజనుకు సంబంధించి ఫైనల్ మ్యాచ్ (టైటిల్) తేదీ, వేదిక ఖరారయ్యాయి. ఈ మేరకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వీటి వివరాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ఫైనల్ మ్యాచ్ 2025 జూన్ 11-15 మధ్యలో జరుగుతుందని ప్రకటించింది. ఫైనల్ మ్యాచ్ లండన్‌లోని లార్డ్స్ వేదికగా నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఇక ఈ మ్యాచ్‌కు డిజర్వ్ డేను జూన్ 16వ తేదీగా నిర్ణయించింది. లార్డ్స్‌లో మొట్టమొదటిసారిగా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరుగనుంది. తొలి ఎడిషన్ అయిన 2021లో సౌథాంప్టన్, రెండో ఎడిషన్ 2023లో ఓవర్ మైదానంలోనూ ఈ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లు నిర్వహించినట్లు తెలియచేసింది. ఇప్పటి వరకూ జరిగిన రెండు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఎడిషన్లలో టీమిండియా ఫైనల్స్‌కు చేరుకోగా, తొలి ఎడిషన్‌లో న్యూజిలాండ్ చేతిలోను, రెండో ఎడిషన్‌లో ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలైంది. ప్రస్తుతం భారత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉంది.

## జిడిపి వృద్ధిరేటు 7శాతం పెంపు

### వరల్డ్ బ్యాంకు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** ప్రపంచ బ్యాంకు భారత వృద్ధి రేటు అంచనాలను సవరించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి భారత జిడిపి వృద్ధి 7శాతంగా నమోదు కావచ్చని మంగళవారం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. గతంలో దీనిని 6.6శాతంగా అంచనా వేయగా, ఇటీవల ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లో ఆర్థిక రంగం పుంజుకోవం, తగ్గుతున్న ద్రవ్యోల్బణం, పట్టన నిరుద్యోగం క్రమంగా మెరుగుపడడం, వ్యవసాయ రంగం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఆశించిన స్థాయిలో సానుకూలంగా ఉండడంతో ప్రపంచ బ్యాంకు భారత జిడిపి వృద్ధి పట్ల తన అంచనాలను సవరించింది. మెరుగైన శ్రామిక మార్కెట్, పటిష్టమైన సేవా వాణిజ్యం నేపథ్యంలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మిగిలిపోయిందని ఎఫ్‌వై23, 24లో 8.2శాతంగా వృద్ధి చెందిందని ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది. పబ్లిక్ రంగ విభాగాల్లో పెట్టుబడులు పెరగడం, గృహ రియల్ ఎస్టేట్ పెట్టుబడుల వల్ల వృద్ధి పెరిగింది. సేవల పరంగా 9.9శాతం వృద్ధి చెందిన ఉత్పాదక రంగం జిడిపికి మద్దతునిచ్చింది. మరో సానుకూల అంశం ఏమిటంటే ఎక్కువ మంది మహిళలు ఉద్యోగాల్లో చేరడం, ఎఫ్‌వై25 ప్రారంభంలో మహిళా పట్టణ నిరుద్యోగం 8.5శాతానికి పడిపోయింది. మరోవైపు మొత్తం పట్టణ యువత నిరుద్యోగం 17శాతంగా ఉంది. రుణ జిడిపి నిష్పత్తి ఎఫ్‌వై24లో 83.9శాతం నుంచి ఎఫ్‌వై27 నాటికి 82 శాతానికి తగ్గుతుందని ప్రపంచ బ్యాంకు అంచనావేసింది. ముఖ్యంగా కరెంట్ ఖాతా లోటు జిడిపిలో దాదాపు 1.6శాతంగా ఉంటుందని అంచనా. కరోనా మహమ్మారికి ముందు ఉన్న స్థాయిలతో పోలిస్తే ప్రపంచ వృద్ధి తగ్గినప్పటికీ, బహుళ భౌగోళిక-రాజకీయ సవాళ్ల మధ్య భారత్ బలంగా నిలబడింది. ఇటీవల ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు అంచనాల కంటే తక్కువగా 6.7 శాతం నమోదవ్వగా, పూర్తి యేడాది కాలానికి భారత వృద్ధిరేటు అంచనాలను జెపి మోర్గాన్, గోల్డ్‌మన్ శాక్స్ వంటి సంస్థలు 6.5శాతంగా ఉండొచ్చని పేర్కొనగా, ప్రపంచబ్యాంకు మాత్రమే 7శాతం నమోదు కావొచ్చని అంచనా వేయడం విశేషం.




## జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఐపిఒకు బ్రేక్

**ముంబై, సెప్టెంబర్ 3:** మార్కెట్లోకి ప్రస్తుతం చిన్న చిన్న పిల్ల ఐపిఒలతో పాటు పెద్ద సంస్థల ఐపిఒలు సైతం వస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ తీసుకొస్తున్న రూ.4వేల కోట్ల మెగా ఐపిఒకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ బ్రేకులు వేయడం బెట్టింగ్ వేయాలనుకుంటున్న ఇన్వెస్టర్లను నిరాశకు గురిచేసింది. తాజాగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ దాని రాబోయే సిమెంట్ కంపెనీని ఐపిఒగా ప్లోట్




చేయాలని నిర్ణయించిన సంగతి విదితమే. అయితే తాజాగా సెబి దీనిని హోల్డ్ కేటగిరీలో చేర్చడం కంపెనీకి పెద్ద ఎదురుదెబ్బను కలిగించింది. ఈ మెగా ఐపిఒలో కంపెనీ రూ.2వేల కోట్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో అమ్మ కానికి ఉంచ గా మిగిలిన రూ.2వేల కోట్లు కొత్త ఈక్విటీ షేర్ల జాబితా ఉంది. ఏ పరిశీలనల జారీకి సంబంధించిన పత్రం నిలిపివేయ బడిందనే విషయాన్ని సెబి పేర్కొంది. సందర్భానుసారంగా 30 రోజులు, 45 రోజులు, 90 రోజులు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు పరిశీలనల జారీని నిలిపివేయడానికి సెబి బాధ్యత వహిస్తుంది. కంపెనీ ఆఫర్ ఫస్ సేల్ కింద ఐపిఒలో వాటాలు విక్రయిస్తున్న వారిని పరిశీ లిస్తే, ఎపిఏసియా ఆపర్చునిటీస్ హోల్డింగ్స్ రూ.937.5 కోట్లు, సినర్జీ మెటల్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ హోల్డింగ్ రూ.937.5 కోట్లు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.125 కోట్లు విలువైన పెట్టుబడులను ఆఫ్ లోడ్ చేస్తున్నాయి. అలాగే సెబి ఆఫర్‌ను క్లియర్‌చేసిన తర్వాత ప్రైస్ బ్యాండ్, ఐపిఒ కొత్త తేదీలు, యాంకర్ ఇన్వెస్ట్‌మెంట్ తేదీ వంటి వివరాలను కంపెనీ ప్రకటించనుంది. కంపెనీ తాజా ఇష్యూ ద్వారా వచ్చే ఆదాయాన్ని రాజస్థాన్‌లోని నాగౌర్ లో రూ.800 కోట్లతో కొత్త ఇంటిగ్రేటెడ్ సిమెంట్ యూనిట్‌ని స్థాపించడానికి కొంత భాగం ఫైనాన్సింగ్ కోసం వినియోగించాలని చూస్తోంది. ఇదే క్రమంలో రూ.720కోట్లను రుణ చెల్లింపులకు వినియోగించనుంది. మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వాడనున్నారు. మెయిన్ కేటగిరీలో వస్తున్న ఐపిఒ బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇలో తన షేర్లను జాబితా చేయనుంది.

## విప్రోకు ఇన్ఫోసిస్ షాక్..

**ముంబై, సెప్టెంబర్ 3:** ఉద్యోగార్థులతో ఐటి కంపెనీలు ఆడుకుంటున్నట్లు ఇటీవల పెద్దమొత్తంలో విమర్శలు వచ్చాయి. యేళ్ల కిందట ఆఫర్ లెటర్లు ఇచ్చి ఫ్రెషర్లను ఇప్పటికీ ఆన్‌బోర్డ్ చేయకుండా దాటవేస్తూ వస్తున్నాయి. విప్రో తన మాటమీద నిల బడకుండా వారికి గట్టి షాక్ ఇచ్చింది. దీంతో పెద్దఎత్తున ఆశావహులు నిరుత్సాహ పుతూ ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ రెండో అతిపెద్ద ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ ఫ్రెసర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. 2 సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఎట్టకేటకు వెయ్యి మంది ఇంజి నీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఆఫర్ లెటర్‌లను రిలీజ్ చేసింది. ఈ మేరకు నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనేట్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఫ్రెషర్‌లకు ఇచ్చిన మాటను కంపెనీ గౌరవిస్తుందని సంస్థ సిఇఒ సామిల్ పరేఖ్ వారం క్రితం హామీ ఇవ్వగా, ఇప్పుడు అందుకు తగిన విధంగా నిర్ణ యం తీసుకున్నట్లు తెలుస్తోంది. 2022లో రోల్ ఆఫర్ చేయబడిన సిస్టమ్ ఇంజినీర్‌ల కోసం ఐటిమేజర్ ఈ అప్‌డేట్ ఇచ్చింది. వీరు 2024 లో రెండు ప్రీ-ట్రైనింగ్ సెషన్‌లను తీసుకోవాలని కోరింది. ఎట్టకేలకు అక్టోబర్ 7న జాయినింగ్ డేట్ అంటూ ఇ-మెయిల్ ద్వారా ఆఫర్ లెటర్‌లను జారీచేసింది. మైసూర్ క్యాంపస్‌లో రిపోర్టు చేయాలని




పేర్కొంది. ప్రొబేషన్ పీరియడ్ పూర్తి కాకముందే కంపెనీని వీడాల్సి వస్తే నష్ట పరిహారం కింద లక్షల చెల్లించాలని స్పష్టం చేసింది. 2వేల మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్‌లను సిస్టమ్ ఇంజినీర్లు (ఎస్ఇ), డిజిటల్ ఎస్ఇ పాత్రల ఆన్‌బోర్డింగ్‌ను ఇన్ఫోసిస్ ఆలస్యం చేస్తుండడంపై ఎన్‌ఐటిఇఎస్ ఇటీవల ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై ఐటి, ఐటిఇఎస్ యూనియన్ ఇటీవల కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేసింది. కాగా వీరిప్పుడు 3.2 నుంచి 3.7 లక్షల వార్షిక ప్యాకేజ్ అందుకోనున్నారు.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ప్రపంచ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. ఇటీవల కాలంలో వరుస లాభాలతో దూసుకెళ్లిన సూచీలు ఇప్పటికే జీవనకాల గరిష్ఠాలకు చేరుకున్న సంగతి విదితమే. ఫెడ్ వడ్డీరేట్ల నిర్ణయంపై ప్రభావం చూపే అమెరికా తయారీ, జాబ్ డేటా త్వరలో వెలువడనున్నాయి. ఈ గణాంకాల ఆధారంగానే ఫెడ్ తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది. దీంతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. సెన్సెక్స్ 82,400.76 -82,675.06 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ, చివరికి 4.40 పాయింట్లు నష్టపోయి 82,555.44



పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 1.15 పాయింట్లు పెరిగి 25,279.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.96గా ఉంది. ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75.21 డాలర్లుగా ఉండగా, బంగారం ఔన్స్ 2530 డాలర్ల వద్ద ట్రేడయింది.

## వాణిజ్యం

## ఐపిఒకు బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** బజాజ్ గ్రూప్ నుంచి మరో ఐపిఒ వస్తోంది. ఆ గ్రూపునకు చెందిన బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒ సబ్‌స్రిప్షన్ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 11న ముగియనుంది. మొత్తం రూ.6.560 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.66.70గా కంపెనీ నిర్ణయించింది. యాంకర్ ఇన్వెస్టర్లకు సెప్టెంబర్ 6న బిడ్డింగ్ విండో ఓపెన్ కానుంది. ఐపిఒలో భాగంగా రూ.3,560 కోట్లు విలువైన తాజా షేర్లను కంపెనీ జారీ చేయనుంది. మరో రూ.3వేల కోట్లు విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా కంపెనీ మాతృ సంస్థ బజాజ్ ఫైనాన్స్ విక్రయిస్తోంది. ఐపిఒలో భాగంగా ఇన్వెస్టర్ల కనీసం 214 ఈక్విటీ షేర్లతో కూడిన లాట్‌కు బిడ్ వేయాల్సి ఉంటుంది. ఆపై ఎన్ని లాట్లయిన కొనుగోలు చేయొచ్చు. నేషనల్ హౌసింగ్ బ్యాంకు వద్ద 2015 సెప్టెంబర్ నుంచి నాన్ డిపాజిట్ టేకింగ్ హౌసింగ్‌ఫైనాన్స్ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ రిజిస్టరై ఉంది. కొత్తగా ఇల్లు కొనుగోలు చేసే వారితో పాటు గృహాలు, కమర్షియల్ ప్రాపర్టీల పునరుద్ధరణకు ఈ కంపెనీ రుణ సదుపాయం కల్పిస్తూ ఉంటుంది. ఈ కంపెనీని ఆర్‌బిఐ గతంలో అప్పర్ లేయర్ ఎన్‌బిఎఫ్‌సిగా గుర్తించింది. అప్పర్ లేయర్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు 2025 సెప్టెంబర్ నాటికి స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అవ్వాలన్న ఆర్‌బిఐ నిబంధనలు అనుసరించి ఈ ఐపిఒ వస్తోంది. కంపెనీ ఆర్థిక విషయానికి వస్తే 2023-24 పూర్తి సంవత్సరానికి బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ రూ.1731కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో రూ.1258 కోట్లతో పోలిస్తే 38శాతం వృద్ధిని నమోదు చేసింది. ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్, ఇండియా షెల్టర్‌ఫైనాన్స్ హౌసింగ్‌కంపెనీ స్టాక్ మార్కెట్లో ఇటీవల కాలంలో లిస్టయ్యాయి. బజాజ్ హౌసింగ్ మూడోది కానుంది.




## పెరుగుతున్న కుటుంబాల ఆర్థిక పొదుపు: ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** గత కొన్నేళ్లుగా పెరుగుతున్న ఆదా యంతో కుటుంబాలు తమ ఆర్థిక ఆస్తులను పెంచుకోవాలని భావిస్తు న్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు డిప్యూటీ గవర్నర్ మైఖేల్ దెబబ్రత పాత్ర మంగళవారం తెలిపారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఫైనాన్స్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన, దేశంలో నికర కుటుంబ పొదుపులు ఊపందుకున్నాయి. ఈ ధోరణి రెండేళ్లలో రికార్డుస్థాయిలో కనిష్ట స్థాయి నుంచి పునరుద్ధరణకు దారితీస్తోంది. 2011నుంచి 2017మధ్యకాలంలో కుటుంబ పొదుపులు సగటున 10.6శాతం నుంచి 2017-23లో మహమ్మారి సంవత్సరాలను మినహాయించి 11.5శాతానికి పెరిగాయని చెప్పారు. దేశీయ పొదుపులు ప్రధానంగా ఆర్థిక వ్యవస్థ పెట్టుబడి అవసరాలకు నిధులు సమకూరుస్తాయి. బాహ్య ఫైనాన్సింగ్ ద్వారా ఆర్థిక వ్యవస్థకు సహకరిస్తాయని డిప్యూటీ గవర్నర్ పేర్కొ న్నారు. ఆర్థిక వ్యవస్థఉత్పాదక సామర్థ్యం పెరగడం, విదేశీ మూలధనాన్ని గ్రహించే సామర్థ్యం పెరగడం వల్ల, బాహ్య ఫైనాన్సిం గ్ గణనీయమైన మార్పులకు లోనవుతుందన్నారు. కుటుంబాలు ముందుజాగ్రత్త చర్యగా తమ ఆర్థిక ఆస్తులను ఎక్కువగా హౌసింగ్ వంటి భౌతిక ఆస్తులకు మళ్లిస్తున్నారు. భౌతిక పొదుపులు 2010-11లో జిడిపిలో 16 శాతం గరిష్ట స్థాయికి చేరుకుందని పాత్రా పేర్కొన్నారు. అదే కరోనా మహమ్మారిఅనంతర సంవత్సరాల్లో భౌతిక పొదుపులు జిడిపిలో 12శాతానికిపైగా పెరిగాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.